# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

బుధవారము, ఫిబ్రవరి 23, 2005

12 వ శా. స. III స. వాల్యూం -- II నంబరు -- 1

శక సంవత్సరము - 1926, ఫాల్గుణం - 4

**WEDNESDAY, THE 23rd FEBRUARY, 2005**

**12 L.A. III S. VOL-- II No. - 1**

**4 - Phalgun , 1926 - S.E.**

#


శాసనసభ సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

# ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ సి. నర్సిరెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. జి. కుతూహలమ్మ<br>శ్రీ డి. శ్రీధర్ బాబు<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | ః | శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీ పి. వెంకటరామారావు |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ షాబాజ్‌ఖాన్<br>శ్రీ ఎస్. వెంకటేష్ |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ డి. నర్సింహులు |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

**( పన్నెండవ శాసనసభ)**

**( మూడవ సమావేశపు :  ఏడవ రోజు )**

**బుధవారము, ఫిబ్రవరి 23, 2005**

**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

**23-2-2005**

విషయ సూచిక

1. సభా కార్యక్రమము

   వాయిదా తీర్మానముల గురించి

2. ప్రకటన

   తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు శ్రీ డా. ఎన్. జనార్ధన రెడ్డి గారి సస్పెన్షన్ ఎత్తివేత గురించి

3. సభా కార్యక్రమము

4. సంతాప తీర్మానము

   ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ్యులు శ్రీ బి. కేశవరెడ్డి గారి మృతి పట్ల

5. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

   ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ్యులు శ్రీ పరిటాల రవీంద్ర గారి హత్య అనంతరం జరిగిన ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్థుల విధ్వంసం గురించి.

------------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER : Adjournment Motion given notice of by Sri G.Kishan Reddy Garu regarding suicide of five farmers in the State in the last 24 hours due to debts and severe drought conditions.

The other Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu Garu regarding enhancement of minimum wages to agricultural labour and beedi workers. The Adjournment Motions are disallowed. The Hon'ble Members who have given the Adjournment Motion are requested to use the other options. We will go into the question hour.

(INTERRUPTIONS FROM SRI G.KISHAN REDDY)

MR. SPEAKER : You come under a different rule. I will permit you. Now take your seat.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమయత్‌నగర్) : అధ్యక్షా, 24 గంటలలో ఐదుగురు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. నిన్న ఒక రైతు సెక్రటేరియట్ ముందు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నలుగురు రైతులు ఒక చోట, ఒక రైతు వేరొక చోట మొత్తం ఐదుగురు రైతులు గత ఇరవై నాలుగు గంటలలో ఆత్మహత్యకు పాల్పడ్డారు. సాగర్ ఎడమ కాలువకు నీళ్లు ఇవ్వాలని చెప్పి రైతులు ఆందోళన చేస్తూ, ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ముఖ్యమంత్రి గారు నిన్న ఇక్కడ సభలో సమాధానం చెప్పేటప్పుడు రాష్ట్రంలో మొత్తం ఐదుగురు రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు.

మిస్టర్ స్పీకర్ : మీరు 304 ఇస్తే నేను అడ్మిట్ చేస్తాను. దయచేసి కూర్చోండి. మీరు 304 ఇచ్చారని మీరే అంటున్నారు. నేను పర్మిట్ చేశాను. You yourself have said.

(INTERRUPTIONS)

304 ఇచ్చామని మీరు చెబుతున్నారు. I will admit it. 304ని అడ్మిట్ చేసి టేకప్ చేస్తానని చెబుతున్నాను.

If you have given under Rule 304, I will permit.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, రైతులు ఈ విధంగా ఎన్ని రోజులు చస్తూ పోవాలి. నిన్న ఒక్క రోజులోనే ఐదుగురు రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. అధ్యక్షా, ఇది చాలా తీవ్రమైన విషయం. ఈ ప్రభుత్వం వచ్చి సుమారు పది మాసాలు అవుతుంది. రైతు రాజ్యం అంటే ఇదేనా? రైతులు ఆత్మహత్యలు చేసుకోవడమేనా? ముఖ్యమంత్రి గారు రైతుల ప్యాకేజీ విషయంలో ఒక్క మాట కూడా చెప్పలేదు. చనిపోయిన, ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాల గురించి ఒక్క మాట కూడా చెప్పలేదు. There is a severe crisis.

మిస్టర్ స్పీకర్ : సివియర్ క్రైసిస్‌ను ఎవరు కాదని అంటున్నారు. అవునండీ, మీరు 304 ఇచ్చానని చెప్పారు. నేను అడ్మిట్ చేస్తానని చెప్పాను. It is not a good practice. ప్రతి ఒక్కరూ అడ్జర్న్‌మెంట్ మోషన్స్ మీద అల్లరి చేస్తామంటే ఎలా? మీరు లేవనెత్తిన అడ్జర్న్‌మెంట్ మోషన్‌కి నేను మార్గాన్ని చూపించాను. Whenever your party chance comes, I will take it up. Whenever your opportunity comes, I will take it up. I will admit it. We will take it up. You have made your point. I have read out your Adjournment Motion. I am not disputing that. Who is disputing that? There is a severe crisis. Everybody has agreed. Yesterday, in the Governor's Address also, it was mentioned. But if you want to come in a particular form, yes, under Rule 304, I will permit. Now, please take your seat.

(INTERRUPTIONS)

I am sorry. What more do you want? The House has to be run by certain rules and procedures. I am sorry. You cannot go on like this. It is not a good practice. Yes, I am permitting you under Rule 304. Now please sit down.

క్వొశ్చన్ నెంబరు ః 2000

ఉన్నత విద్యాశాఖా మంత్రి ( శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు ) ః అధ్యక్షా, ........

( అంతరాయం )

శ్రీ జి. కిషన్ రెడ్డి ః అధ్యక్షా, రైతులు చాలా సంతోషముగా వున్నారని చెప్పారు.

MR.SPEAKER: You are a responsible Member. You have spoken all the issues. I have given you ample time. What more do you want? This is unfair Kishan Reddy Garu.

SRI G.KISHAN REDDY: I am a responsible person. That is why I am raising the matter.

MR.SPEAKER: You behave like a responsible person. I have given you the option. You avail the option under Rule 304 which is being permitted. Now, Kishan Reddy Garu, you have made your point. Please take your seat. I do not have to repeat the procedures every time.

(INTERRUPTIONS)

You have given your 304. You cannot stall the House like this. Kindly take your seat Kishan Reddy Garu.

(At that stage, Sri G.Kishan Reddy resumed his seat.)

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ)ః అధ్యక్షా, మమ్ములను ఎందుకు సస్పెండ్ చేశారు. బయట ఎందుకు పెట్టారు. కనికరించండి సార్. మమ్ములను చూస్తేనే మీకు కోపం వస్తుంది సార్.

శ్రీ వై. రామకృష్ణుడు (తుని)ః అధ్యక్షా, తమరి పర్మిషన్‌తో ఎందుచేతనంటే నిన్న జరిగిన సంఘటన ఏదైతే వుందో యన్. జనార్థన రెడ్డి గారు సస్పెండ్ చేయబడ్డారు. బయట వున్నారు. ఈ సందర్భములో అసలు యన్. జనార్థన రెడ్డి గారిని ఎందుకు సస్పెండ్ చేశారు? అదే విధంగా దానికి కారణాలు ఏమిటి? I am coming to the point.

( తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుల నుండి అంతరాయం )

MR. SPEAKER : Then I have to read out the directions issued by you as the Speaker. You are well versed with this. Kindly.........

SRI Y. RAMAKRISHNUDU : Yes I know the directions issued by me. Knowing very well, I am talking on the Floor of the House. అందుచేత యన్. జనార్థన రెడ్డి గారు మాట్లాడింది ఇప్పటి వరకూ ఎవరికీ తెలియదు.

( అధికారపక్ష సభ్యుల నుండి అంతరాయం )

I cooperate with the Chair. I cooperate with the House. అధ్యక్షా, ఏ సభ్యుడు అయినప్పటికీ కూడా డీసెంట్‌గా మాట్లాడవలసిన అవసరం వుంది. పార్లమెంటరీ లాంగ్వేజీ మాట్లాడవలసిన అవసరం వుంది. కాని ఆ సభ్యుడిని ఏ విధంగా ప్రొవోక్ చేస్తున్నారు అనేది కూడా చూడవలసిన అవసరం వుంది. Yes, I am telling. This is a provocation. I am coming to the point.

MR. SPEAKER : Ramakrishnudu Garu, let us not get into it. Please express what you want to say. You can express regrets on that.

SRI Y. RAMAKRISHNUDU : I request the Chair to have some patience.

(INTERRUPTIONS)

MR. SPEAKER : One minute. Because we are trying to enter into a subject on which a Motion has already been moved and passed., you seek clarification on that.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, క్వొశ్చన్ అవర్ తీసుకున్నారు. క్వొశ్చన్‌కి ఆన్సర్ చేశారు. మధ్యలో క్వొశ్చన్ అవర్‌ని పక్కన బెట్టి ఇంకొక అంశాన్ని తీసుకోడానికి మన నిబంధనలు ఏమైనా అంగీకరిస్తున్నాయా? తమరు అలా రూలింగ్ ఇస్తే ,మాకు ఏమీ అభ్యంతరము లేదు. కాని క్వొశ్చన్‌కి ఆన్సర్ చేసి, క్వొశ్చన్ అవర్ అయిన తరువాత ఎవరు ఏదైనా తమరి అనుమతితో రెయిజ్ చేయవచ్చు. లేదా క్వొశ్చన్ అవర్ కమెన్స్ కాకుండానే మీరు అనుమతిస్తే వారు రెయిజ్ చేయడానికి మాకు ఏమీ అభ్యంతరము లేదు. కాని in between క్వొశ్చన్‌కి ఆన్సర్ చేసన తరువాత మధ్యలో ఎవరూ సప్లిమెంటరీ వేయడానికి అవకాశం కూడా లేకుండా వేరే అంశం టేకప్ చేయడం ఎలా సబబో తమరు ఆలోచించమని కోరుతున్నాను.

MR. SPEAKER : Before you get into the subject, I would like to make the issue very clear. Yesterday, a Member was named for certain behavior, for certain expressions used which were not in the healthy trends of Democracy. Basing on that, an opportunity was given to him to express regrets. Let me set the records straight. It would also facilitate you to conclude faster. Basing on that, after the Member has been named, a Motion was moved and the Member was asked to withdraw from the House and also I asked the Leader of the Opposition, once the Member is withdrawn from the House, the Leader of the Opposition can definitely on behalf of the Member or on his own can express. Subsequently, lot of events have taken place and the suspension has been revoked on other Members except against one Member. I have also made it very clear yesterday that the Member will be given an opportunity to express regrets here, on the Floor of the House or he can come and express regrets even in my office. But unfortunately, he could not use it. You are well versed with the rulings which have been earlier given. I would like to quote a small ruling for your convenience. The ruling given by the then Hon'ble Speaker is thus:

**"I rule that in future, no Member should venture to raise any matter whatsoever relating to the office of the Speaker on the Floor of the House or outside the House."**

So, this ruling has been very specific and very clear. It applies to the Government. It applies to the Opposition. It applies to the entire House. You all have to respect it. Here the question is that the Member has been named and the Motion has been moved and carried out. I only request you not to precipitate further. I request that on behalf of the Member, you can kindly express regrets or the Member can meet me in my Chamber and express regrets. Even for that, I am welcome.

ఉ.8.40

SRI Y. RAMAKRISHNUDU: I am not questioning the ruling of the Speaker. మీరు రూలింగ్ ఇచ్చారు, మేమంతా బయటకు వెళ్లిపోయాము. That we are not questioning. అదే విధంగా రోశయ్య గారు చెప్పారు. మీరు నాకు పర్మిషన్ ఇచ్చినప్పుడు మధ్యలో రోశయ్య గారు లేచి మిమ్మల్ని క్వశ్చన్ చేయడానికి ఏ రూల్స్ ఉన్నాయి. ఏ రూల్ క్రింద మాట్లాడుతున్నారో చెప్పమనండి!

MR. SPEAKER: He wanted a clarification. Ramakrishnudu Garu, let us get down with the business of the House.

SRI Y. RAMAKRISHNUDU: We are not questioning the authority of the Speaker or the authority of the Chair. మేము అనేదేమిటంటే, ఎన్. జనార్ధన రెడ్డి గారు నిన్న ఏమి మాట్లాడారో తెలుసుకోవలసిన అవసరం ఉంది. అది నేను చెప్పబోతున్నాను. ఈ ఇన్సిడెంట్ అయిన తరువాత మేము వెళ్లి, ఏమయ్యిందని మా మెంబర్‌ని అడిగాము.

(INTERRUPTIONS FROM THE TREASURY BENCHES)

SRI Y. RAMAKRISHNUDU: What is this? Is this not the provocation?

MR. SPEAKER: Kindly do not justify that. Everybody has heard it. Let us leave it here.

SRI Y. RAMAKRISHNUDU: We are not making it an issue. I am cooperating. We want to settle the issue. We are not making any dispute. వాళ్లను ప్రొవోక్ చెయ్యొద్దనండి.

MR. SPEAKER: Whoever uses unparliamentary words, such words will be expunged and if the Members go beyond a point, they should express their regrets. Let it be any Member. It applies to everybody.

శ్రీ వై. రామకృష్ణుడు: యస్, అందరికీ అప్లై అవుతుంది కదా!

MR. SPEAKER: It applies to everybody.

శ్రీ వై. రామకృష్ణుడు: వాళ్లు కూడా అన్ పార్లమెంటరీ మాట్లాడితే వాళ్లకు కూడా అప్లై అవుతుంది కదా!

MR. SPEAKER: I am making myself very clear. Ramakrishnudu Garu, please take your seat now.

SRI Y. RAMAKRISHNUDU: I will close within one minute. I will take only one minute. జనార్ధన రెడ్డి గారు అన్న మాటలకు కారణం, కొంత ప్రొవొకేషన్ ఉంది.

MR. SPEAKER: Let us not justify as to what he has said. I am sorry. Yes, he might be hurt. I am not denying that. He might be emotionally upset. But at the same time, that is not the reason for him to use such language. Please conclude now. Kindly express regrets. Let us close this issue. It is not a public issue to be taken up.

(అంతరాయం)

SRI Y. RAMAKRISHNUDU: Let me say.

MR. SPEAKER: Please conclude now. Kindly express regrets.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, ఈ హౌస్‌లో నిన్న జరిగినటువంటి కొన్ని సందర్భాలు చూద్దాము. ముఖ్యమంత్రి గారు రిప్లైలో మాట్లాడుతూ .......

(ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం)

MR. SPEAKER: Please take your seat now. I have made myself very clear. Rama Krishnudu Garu, it cannot go on like this. I cannot convert this into a Debate now. Whoever has said anything unparliamentary, yes, it will be expunged. Anything unparliamentary will be expunged. ..........

(అంతరాయం)

When the issue is brought to my notice, I gave an option to Dr.N.Janardhan Reddy to express regrets. Let him come to my Chambers and express regrets. I will allow him. Now, let us close the issue.

(అంతరాయం)

Ramakrishnudu Garu, you are deviating. The issue relates to Dr.N.Janardhan Reddy. If you feel some other Members have expressed similarly, yes definitely we will take it up. But here the issue relates to Dr.N.Janardhan Reddy. Kindly take your seat.

(అంతరాయం)

SRI Y. RAMAKRISHNUDU: We are ready to express regrets.

మిస్టర్ స్పీకర్: మీరు ఎక్స్‌ప్రెస్ చేస్తామని, డీవియేట్ అవుతున్నారు. It will not be permitted. I am sorry. I have made it very clear. ఏ సభ్యుడైనా అన్ పార్లమెంటరీ యూస్ చేసారని మీరు భావిస్తే you can come and meet me and give it in writing. I will get it examined and I will definitely take necessary action.

(అంతరాయం)

శ్రీ పి. కేశవ్: ఏమి చేస్తారు, రికార్డ్ నుండి తొలగిస్తారు!

శ్రీ వై. రామకృష్ణుడు: వన్ మినిట్!

MR. SPEAKER: You are a Senior Member. You know the rules. I have made it very clear. If a Member has hurt the feelings of other Member by using unparliamentary language, you can definitely come and inform me. Action will be taken. Kindly take your seat now. Let us close the issue. జనార్ధన రెడ్డి గారిని నా ఛేంబర్స్‌కి వచ్చి కలవమనండి. He can come to my Chambers. One word is enough. I will allow him.

SRI Y. RAMAKRISHNUDU: We will explain here only. He will come and explain.

MR. SPEAKER: We have to take up public issues which are very important. I am sorry.

శ్రీ పి. కేశవ్ : సార్ సెటిల్ చెయ్యండి.

MR. SPEAKER: You please speak with reference to Mr.Janardhana Reddy's incident. If you have any other issues, if you have any other incidents that have to be mentioned, you please inform me because I have to examine them and I will definitely take action. The Speaker is equal to everybody. Whether it is the Government, whether it is the Opposition or for every Member, my responsibility is the same. I stand by it. If you have to say anything relating to Dr.N.Janardhan Reddy, you please express. Let us not waste the time of the House.

శ్రీ వై. రామకృష్ణుడు: జనార్ధన రెడ్డి గారు అన్ పార్లమెంటరీ మాట్లాడారనే నిర్ణయానికి మీరు వచ్చారు. అదే విధంగా కొంత మంది మాట్లాడిన విషయాలు విన్నారు. అది కూడా అన్ పార్లమెంటరీ అని మేము అంటున్నాము.

MR. SPEAKER: What did I say?

శ్రీ వై. రామకృష్ణుడు: జనార్ధన రెడ్డి గారు రికార్డ్‌లోకి వెళ్లి, మిగతా వారి రికార్డ్స్ లోకి వెళ్లి కంపారిజన్ చెయ్యాలి. జనార్ధన రెడ్డి గారు, ముఖ్యమంత్రి గారు, రోశయ్య గారు, సత్యనారాయణ రెడ్డి గారు .. ఈ 4 ఐటమ్స్ చూసి ఏది పార్లమెంటరీ, ఏది అన్ పార్లమెంటరీ అనేది అసెస్ చెయ్యాలి. మీది అన్ పార్లమెంటరీ అని రూలింగ్ ఇచ్చారు. వాళ్ల అన్న దానికి రూలింగ్ ఇవ్వరా?

మిస్టర్ స్పీకర్: జనార్ధన రెడ్డి గారిది అన్ పార్లమెంటరీ ఉంది కాబట్టి వారికి అవకాశం ఇచ్చాను. మిగతా వాళ్లది అన్ పార్లమెంటరీ అయితే వాళ్లకు అవకాశం ఇస్తాను. అటువంటి టైమ్‌లో వాళ్లు ఎక్స్‌ప్రెస్ చెయ్యాలి. What is this? Everybody has to avail that. To err is human. They have to express their regrets. Comparison on such issues is very bad. Whoever has quoted in whatever form, anything unparliamentary will not be allowed. This is very clear. Please do not try to justify. They have to express their regrets.

ఉ. 8.50

Don't try to justify........

శ్రీ వై. రామకృష్ణుడుః అధ్యక్షా, జనార్ధన రెడ్డిగారు అన్న మాటలు ఇవి. మేము తెలుసుకున్నాము జనార్ధన రెడ్డిగారి నుంచి, మీరు రెజల్యూషన్ పాస్ చేసిన తరువాత. *★★అనే డైలాగ్ అన్నారు. అక్కడ నుంచి ప్రొవొకేషన్ వచ్చింది కనుక ★★ అని అన్నారు. ఇది పార్లమెంటరీనా, అన్‌పార్లమెంటరీనా అనేది నిర్ణయించకుండా, తమరు రూలింగ్ ఇచ్చారు. మేము ఒబే చేశాము. అదే విధంగా రిప్లయ్‌లో ముఖ్యమంత్రిగారు మాట్లాడేటప్పుడు .....

మిస్టర్ స్పీకర్ః మీరు వినాలి. Again you are misleading the House. You have to listen. I gave him the option. I gave him option. జనార్ధన రెడ్డిగారు ఆ మాటలు అన్నారు. To express Ihis regrets వారికి అవకాశం ఇచ్చాను. కానీ వారు తెలుపలేదు. తెలపకపోయినా yes, I named him. He got suspended. I am also allowing him. I will allow you.

శ్రీ వై. రామకృష్ణుడుః ఏదయితే జనార్ధన రెడ్డిగారు అన్నారో అన్‌పార్లమెంటరీ అని తమరు రూలింగ్ ఇచ్చారు. ఒబే చేస్తున్నాము. అన్‌పార్లమెంటరీ అయినప్పటికీ, కానప్పటికీఒబే చేస్తున్నాము. అందుచేత మా మెంబర్ తరఫున నేను రిగ్రెట్స్ ఎక్స్‌ప్రెస్ చేస్తున్నాను.

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

కానీ నిన్న మాట్లాడుతూ ముఖ్యమంత్రిగారు అన్న మాటలు గడ్డి కరవడానికి సిద్ధపడతారా అనే మాట అన్‌పార్లమెంటరీ కాదా? ముఖ్యమంత్రిగారు రిగ్రెట్స్ చెప్పవద్దా? అవసరం లేదా? తమరు రూలింగ్ ఇవ్వవలసిన అవసరం లేదా? Is it not correct?

మిస్టర్ స్పీకర్ః రామకృష్ణుడు గారూ వన్ మినిట్. You have raised some issue. I said that I will call for the record and definitely, if it is there, the Chief Minister will react to it. Yesterday he was present there. Definitely, it will be there. I made myself very clear. Rules apply to everybody. Parliamentary and unparliamentary - usage of word to word is different. You cannot link up one word with another word.

(ఇంటరప్షన్స్)

శ్రీ నోముల నర్సింహయ్య(నకిరేకల్)ః అధ్యక్షా, ....

మిస్టర్ స్పీకర్ః ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ ఈ మాట అన్నారు అని అంటున్నారు. కిషన్ రెడ్డిగారు సభలో ఉన్నారు. వారు ఈ రోజు ఉదయం నాకు రిప్రజంటేషన్ ఇచ్చారు. '' నిన్న హౌస్‌లో ఉన్నారు కదా, అప్పుడే ఎందుకు అబ్జెక్ట్ చెయ్యలేదు'' అంటే తాను వినలేదని, ''బయట మా వాళ్లు చెబుతున్నారు'' అని అన్నారు. ఈ విధంగా వచ్చిందని రిప్రజంటేషన్ ఇచ్చారు. తప్పకుండా రికార్డ్స్ చూస్తానని చెప్పాను. ఇవన్నీ ఉంటాయి. డెఫినిట్లీ కొన్ని సందర్భాలలో కొన్ని ఎక్స్‌ప్రెషన్స్ వస్తాయి. నాలిక జారుతూ ఉంటాము. అటువంటప్పుడు అవకాశం ఇస్తాను. Once everything is raised and said that this is parliamentary and this unparliamentary ఫస్ట్ రికార్డ్స్ చూడాలి. It applies to everybody. కిషన్ రెడ్డిగారు నాకు ఇప్పుడే ఇచ్చారు. పది నిమిషాల క్రితం హౌస్‌ప్రారంభం కావడానికి ముందు ఇచ్చారు. The Chief Minister is reacting. Please resume your seat.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః అధ్యక్షా,

---

* Expunged as order by the Chair.

శ్రీ జి. కిషన్ రెడ్డిః ఆయన అన్న విషయాలు వారితో మాట్లాడించారు కదా? నాకు అవకాశం ఇవ్వండి. సి.డి కూడా ఇస్తున్నాను. పేపర్‌లో వచ్చింది.

( ఈ సందర్భంగా సి.డిని చూపుతూ మాట్లాడారు.)

నేను రెయిజ్ చేశాను. అవకాశమివ్వండి. ఒకసారి మాట్లాడిన తరువాత ముఖ్యమంత్రిగారు చెబితే బాగుంటుంది. జనార్ధన రెడ్డిగారు జంతువు గురించి మాట్లాడారు, రాజశేఖర రెడ్డిగారు జంతువు గురించి మాట్లాడారు.

(ఇంటరప్షన్స్)

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః కిషన్ రెడ్డిగారూ ఒక్క నిమిషం. నిన్న రికార్డ్స్‌లో సంపూర్ణ మద్యపాన నిషేధం మ్యానిఫెస్టోలో పెట్టి, అధికారంలోకి వచ్చిన వారు దానికి గండి కొడితే ఆ రోజు అడగడానికి మీకు నోరు లేదా అప్పుడు మాట్లాడలేదు, మళ్లీ అటువంటి వారితో ఎట్లా కలిశారు, ★★అధికారం కోసం ఈ విధంగా సిద్ధ పడతారా అని అన్నాను. I never meant anything against anyone. No derogation is meant. But, however, దాని వల్ల ఏ ఒక్కరయినా వారి సభ్యులలో కానీ వారి పార్టీకి చెందిన వారు కానీ ఏ ఒక్కరయినా అఫెన్సివ్‌గా ఫీల్ అయితే I withdraw.

( ఇంటరప్షన్స్)

MR. SPEAKER: The matter is closed. These are all good parliamentary practices. The Leader of the House has expressed regrets. It applies to all. It is a good example. No further discussion on this.

శ్రీ నోముల నర్సింహయ్యః వారికిచ్చి, మాకు అవకాశం ఇవ్వకపోతే ఎట్లా?

MR. SPEAKER: Leader of the House expressed his regrets.

శ్రీ చాడా వెంకట రెడ్డి(ఇందుర్తి)ః ఇది చాలా అన్యాయం అధ్యక్షా, మా అభిప్రాయం చెప్పక్కర లేదా?

శ్రీ నోముల నర్సింహయ్యః ఇదేం ప్రొసీజర్ సర్? రెండు రోజులు వారి బొమ్మలు కనపడలేదని చేశారు. మమ్మల్ని చెప్పనివ్వకపోతే ఎట్లా? వెళ్లిపొమ్మంటే పోతాము.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః Sir, inspite of your repeated appeals since yesterday సభను హుందాగా, మర్యాదగా నడుపుకుందామని నిన్నటి నుంచీ మీరు అన్ని సార్లు రిపీటెడ్‌గా అప్పీల్ చేసినా, టైం అండ్ ఎగైన్ తమరు అప్పీల్ చేసినా, ఇప్పుడు పరిస్థితి చూస్తున్నాము. ఇంకొక రకంగా ఉంది. మాట్లాడిన మాటలను సమర్థించుకునే రీతిలో మళ్లీ మళ్లీ ఉదయం ఎటువంటి నోటీసు లేకుండా కనీసం వాయిదా తీర్మానం ఇచ్చిన వారు మట్టసంగా ఉన్నారు కానీ అటువంటిదేం లేకుండా నిన్న చేసిన తప్పిదాన్ని మళ్లీ సమర్థించుకునే రీతితో, ఎవరయితే ఎథిక్స్ కమిటీని ఏర్పాటు చేశారో, ఆ గౌరవ సభ్యులే ........

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి షేమ్, షేమ్ అనే కేకలు)

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్ః పాయింట్ చెప్పండి.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః పాయింట్‌కే వస్తున్నాను. వారు ఆ విధంగా మాట్లాడడం బాగా లేదు.

MR. SPEAKER: He has expressed his regrets.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః ఆ తేడాని స్పష్టంగా చూస్తున్నాము. గౌరవ ముఖ్యమంత్రిగారు అన్న మాట వ్యవహారికంగా మాట్లాడిన మాటను ఎవరికయినా బాధ ఉంటే విత్‌డ్రా చేసుకుంటాను అని విత్‌డ్రా చేసుకుని ఈ సభా గౌరవాన్ని ఉన్నత స్థానానికి తీసుకుపోతుంటే.....

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

అపోజిషన్ నుంచి వారు ఉచ్చరించడానికి కూడా వీలు లేని మాటను ఇంకా సమర్థించుకుంటూ ఉన్నారు. ప్రతిపక్షనాయకులకు నిన్న మీరు అవకాశమిచ్చారు. కనీసం విత్‌డ్రా చేసుకోమంటే కూడా గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే ప్రసంగాలలో ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ, ఈ సభలో వారు మాట్లాడిన మాటలను గుర్తు చేసుకోవాలి. దయచేసి రికార్డ్స్ చూడండి. వారి విజ్ఞతకే వదిలేస్తున్నాను. ఈ అసెంబ్లీ ★★ అన్నారు. రికార్డ్‌లో ఉంది. చూడండి. ఈ రోజు ★★ వారే తయారు చేస్తున్నారు. It is on record. Is it not the Opposition leader? Is it not the TDP?

మిస్టర్ స్పీకర్ః మంత్రిగారూ దయచేసి కూర్చోండి. Let us close the issue.

(తెలుగు దేశం పార్టీకి చెందిన పలువురు సభ్యులు వారి స్థానాలలో నిలబడి అభ్యంతరాలు తెలుపసాగారు)

లీడర్ ఆఫ్ ది హౌస్ విత్‌డ్రా చేసుకున్నారు. జనార్ధన రెడ్డిగారి తరఫున రిగ్రెట్స్ ఎక్స్‌ప్రెస్ చేశారు. Issue is closed.

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

Let us close the issue. Minister garu, please take your seat. A healthy practice has been established. The Leader of the House has withdrawn whatever you felt objectionable. If the Hon'ble Member felt that if it was objectionable the Chief Minister has withdrawn that. You, on behalf of Janardhan Reddy, have expressed regrets. The issue is closed. We will get on to the subject. We are going to the Question-Hour.

శ్రీ మందాడి సత్యనారాయణ రెడ్డి(హన్మకొండ)ః అధ్యక్షా, నాకు అవకాశమివ్వండి....

శ్రీ టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల)ః అధ్యక్షా,.......

MR. SPEAKER: We are going to the question hour జీవన్ రెడ్డిగారూ ........

(ఇంటరప్షన్స్)

You have already expressed. Let us close it.

ఉ.9.00

శ్రీ వై.రామకృష్ణుడు : అధ్యక్షా, రఘువీరారెడ్డి దగ్గర నుండి మేము ఎథిక్స్ నేర్చుకోవలసిన అవసరం మాకు లేదు ఒకటి. రెండవది, మేము మెంబర్ తరఫున రిగ్రెట్స్ చెప్పాము. కాబట్టి ఆ మెంబర్‌ను సభలోకి పిలిపించాలి కదా ! మెంబర్‌కు కూడా చెప్పుకోవడానికి అవకాశం ఇవ్వాలి కదా ! మీరు చెప్పిన ప్రకారం మేము రిగ్రెట్స్ చెప్పాము. కాబట్టి మెంబర్‌ను పిలిపించండి. పిలిపించడానికి there is a procedure.

MR. SPEAKER: When once you have expressed your regrets the motion has to be moved for revocation of the suspension. I will call for the motion to be moved by the Hon'ble Finance Minister.

(ఈ దశలో శ్రీ మందాడి సత్యనారాయణ రెడ్డి మాట్లాడేందుకు తనకు అవకాశం ఇవ్వవలసిందిగా కోరారు)

శ్రీ కె. రోశయ్య :అధ్యక్షా, తమ ఆదేశాన్ని పాలకపక్షం శిరసావహిస్తుంది. దీంట్లో రెండవ అభిప్రాయం లేదు. కాని ఒక విజ్ఞాపన ఏమిటంటే, నేను అర్థం చేసుకున్నంత వరకు రామకృష్ణుడుగారు జనార్దనరెడ్డిగారి తరఫున రిగ్రెట్స్ ఎక్స్‌ప్రెస్ చేశారు. తమరు ఏమి చెప్పారంటే, మెంబర్ వచ్చి ఛాంబర్స్‌లో మీతో మాట్లాడమని మీరు ఆదేశాలిచ్చారు. అది పూర్తి అయిన తరువాత, క్వశ్చన్ అవర్ కావడంతోనే, మీ ఆదేశాల మేరకు నేను రిజల్యూషన్ మూవ్ చేయడానికి నాకేమి అభ్యంతరం లేదు. కాని క్వశ్చన్ అవర్ మధ్యలో మూవ్ చేయడం సరికాదు. అయితే మీ ఛాంబర్స్‌లోకి మెంబర్ రానవ్వసరం లేదని మీరు భావిస్తే, ఇప్పుడే మూవ్ చేయడానికి నాకేమి అభ్యంతరం లేదు.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

SRI Y. RAMAKRISHNUDU: The Minister for Legislative Affairs is misleading.

MR. SPEAKER: The matter is before the Chair. Leave it to the Chair. The Hon'ble Minister also has left it to the Chair whether the option of calling the Member to my Chambers or straight away to revoke the suspension. He has left it to the Chair to take a decision. Please resume your seat. He has left it to the Chair. On behalf of the Member you can express regrets or the Member can come and meet me in my Chambers. He can express his regrets. The Hon'ble Minister has pointed out that you have expressed regrets. Since I asked the suspended Member to meet me in my Chambers I will have to allow him to meet me in my Chambers or do I revoke the suspension right away - he has left the option to the Chair. The issue is before the Chair. Where is the controversy? Give me some time. Left and right I have been saying. Since it is before the Chair you please wait as to what the Chair decides.

(Interruptions)

You cannot compel or pressurize. I also have to advise the House on an issue. Please take your seat. With regard to usage of words from day one I have been cautioning the Members during debates to maintain restraint. Exercise of restraint will ensure smooth functioning of the House. The Members are definitely free to express their grievances. The Members are free to make allegations under given rules giving proper notice. These are all good parliamentary practices, which we, all, have to follow. Ultimately, the House can ensure that the business listed for the day is completed and the Speaker's job, as you rightly said earlier also, is to see that the agenda of the day is completed smoothly. Whoever is the Speaker the Speaker is the servant of the House. The job of the Speaker is to ensure that the day's agenda is completed. The agenda of the day can be completed only if I get co-operation and support from the entire House. I request you to kindly ensure this. During the course of the debate while making any allegations and if tempers run high I request the Members to be little more restraint. This would ensure proper functioning of the House and I also advise the Floor Leaders that as and when a Member gets irritated or when a Member uses unparliamentary language you immediately intervene so that the record is set straight and the time of the House is not lost. Once again I appeal to all of you to kindly maintain restrain in this matter and I request the Minister for Legislative Affairs to move motion for revoking the suspension.

శ్రీ నోముల నర్సింహయ్య : ఏమిటి సార్, అటు ఇటు వినడమేనా? మా ఒపీనియన్ ఇవ్వడానికి వీల్లేదా? మా ఒపీనియన్ తీసుకోకపోతే ఎట్లా? అటు సైడ్ (తెలుగుదేశం వైపు చూపిస్తూ) అర్ధగంట మేసాశారు. మేము ఇక్కడ ఎందుకు కూర్చొన్నాము? మా అభిప్రాయం కూడా బయటకు పోవాలి కదా !

(అంతరాయం )

MR. SPEAKER: We will get into agenda

## ప్రకటన

## తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు శ్రీ డా. ఎన్. జనార్థన రెడ్డి గారి సస్పెన్షన్ ఎత్తివేత గురించి

SRI K. ROSAIAH: Sir, I beg to move:

"That under Sub-Rule (2) of Rule 300 of the Rules of Procedure & Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly this House resolves to terminate the suspension of Dr. N. Janardhan Reddy."

MR. SPEAKER: Motion moved. The question is:

"That under Sub-Rule (2) of Rule 300 of the Rules of Procedure & Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly this House resolves to terminate the suspension of Dr. N. Janardhan Reddy."

(Pause)

The motion was adopted and the suspension was revoked.

## సభా కార్యక్రమము

MR. SPEAKER: Now, N. Manohar.

SRI N. RAGHUVEERA REDDY: Sir, one thing.

MR. SPEAKER: We have closed the issue. I called N. Manohar.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, మీ దృష్టికి తీసుకుని రావలసిన బాధ్యత నా మీద ఉంది. నిర్ణయం మీకే వదిలిపెడుతున్నాను. సంబంధిత మెంబర్లకే వదిలిపెడుతున్నాను. నిన్న గౌరవ ప్రతిపక్షనాయకులు మాట్లాడేందుకు అవకాశం వచ్చినపుడు, రిగ్రెట్స్ చెప్పి ఉంటే, ఇప్పుడు ఇది ఇంతవరకు వచ్చేది కాదు. అది ఒకటి. రెండవది, నిన్న ప్రతిపక్ష నాయకులు ఊగిపోతూ, అసెంబ్లీని ఫిష్ మార్కెట్‌తో పోల్చారు. ప్రభుత్వాన్ని అంటే పరవాలేదు, స్పీకర్‌గారిని అంటే We will face it politically. We have guts to face it. We will not shirk. వీ కాంట్ అండర్‌స్టాండ్ ..... స్పీకర్‌గారిని ఉద్దేశించి, మీరు తప్పుడు నిర్ణయం తీసుకున్నారని ఊగిపోతూ అన్నారు. కాబట్టి దానిని వారు విత్‌డ్రా చేసుకుంటారో, సమాధానం చెప్పుకుంటారో లేకపోతే ఆవేశంలో ఏదో తప్పు మాట్లాడానని అని చెప్పుకొంటారో, అది చెప్పుకోవలసిన అవసరం ఉంది. ఈ సభా గౌరవాన్ని

పెంచవలసిన అవసరం ప్రతిపక్ష నాయకులకు ఉందా లేదా అడుగుతున్నాను. గౌరవ ప్రతిపక్ష నాయకులు.... Time and again they are trying to dictate terms to the House. ఇది కరెక్టు కాదు. దయచేసి వారు ఆ మాటను విత్‌డ్రా చేసుకుని ఈ సభా గౌరవాన్ని కాపాడాలి. దయచేసి దాని మీద నిర్ణయం తీసుకోవాలి.

MR. SPEAKER: Of course, I will leave it to the concerned Member.

SRI Y. RAMAKRISHNUDU: I want to clarify. ......రఘువీరారెడ్డిగారు మా నాయకుడు ఊగిపోతూ మాట్లాడారని చెప్పారు. అప్పుడే మాకు ఉన్న బాధ అది. రెండవది, మా లీడర్ మాట్లాడిన దానిని వారు వక్రీకరించి మాట్లాడుతున్నారు. మా లీడర్ అసెంబ్లీని ఫిష్ మార్కెట్ అని లేదు. సెక్రటేరియట్‌ని అన్నారు. అసెంబ్లీలో అనేకసార్లు మీరు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అన్‌పార్లమెంటరీ మాటలు మాట్లాడిన మాటలు మీ లీడర్‌కూ తెలుసు, మాకు తెలుసు. We will not go into that discussion.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు ఓహో ....అన్నారు)

అసెంబ్లీని ఉద్దేశించి మా లీడర్ ఆ విధంగా చెప్పలేదు. .

MR. SPEAKER: The issue is relating to the Chair.

ఉ.9.10

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : ఈ రోజు ప్రజలు మొత్తం గమనిస్తున్నారు. ఎవరి ప్రవర్తన ఏ విధంగా ఉందో అందరూ చూస్తూనే ఉన్నారు. వారు స్పీకర్‌గా ఉండి, ఎథిక్స్ కమిటీని కూడా కానిస్టిట్యూట్ చేసిన వారు ఈ రోజున వారు చేసిన దానిని సమర్థించుకునే స్థితిలో ఉన్నారంటే ఇక వారు చెప్పేది ఏమి వినాలి? మీరు రికార్డులు చూడండి అధ్యక్షా. నిన్న స్పీకర్‌గారిని ఉద్దేశించి మీరు తప్పు చేశారు, మీరు తప్పు చేశారని టైమ్ అండ్ అగేన్ ప్రతిపక్షనాయకులు మాట్లాడారా లేదా? అది సబబేనా? అది కరక్టేనా? సభలో ఆ విధంగా మాట్లాడటం సబబేనా? సభను అగౌరవపరిస్తే, సభ నడుస్తుందా? Is it a way? సార్ ఎంతో జాగ్రత్తగా మాట్లాడవలసిన వారు ఈ రోజు దానిని విత్‌డ్రా చేసుకోవలసిన అవసరం ఉంది. పైగా జరిగిన దానిని సమర్థిస్తూ మాట్లాడుతున్నారు అంటే , వారు స్పీకర్‌గా ఉన్నప్పుడు, ఎన్టీఆర్‌ను గద్దె దించిన సమయంలో మీరు వ్యవహరించిన తీరును మరోసారి గుర్తుంచుకోవలసిన అవసరం ఉంది.....

( ఈ దశలో డా.ఎన్. జనార్దనరెడ్డి తిరిగి సభలోకి ప్రవేశించారు. కాంగ్రెస్ పార్టీ సభ్యులు షేమ్ షేమ్ అన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

తప్పకుండా ప్రతిపక్షనాయకులు తమ మాటల్ని విత్‌డ్రా చేసుకోవాలి.

MR.SPEAKER: Raghuveera Reddy garu, you have made your point clear. If they want to offer any comments on the issue regarding Chair, it is left to them.

(అంతరాయం )

I will leave to them.

శ్రీ ఇ.దయాకరరావు (వర్ధన్నపేట): మేము వాయిదా తీర్మానం ఇచ్చాము. క్వశ్చన్ అవర్ పోస్ట్‌పోన్ చేసి, దానిని చర్చకు పెట్టండి.

మిస్టర్ స్పీకర్ : నిన్న ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని ఈ రోజు చర్చకు పెట్టమంటారా? ఎస్....నాదెండ్ల మనోహర్ ..

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

ఇప్పుడు మీరు చెప్పారు, రఘువీరారెడ్డిగారు చెప్పారు. I have given the option to them. The issue is over. అయిపోయింది. ఎస్...నాదెండ్ల మనోహర్ ...

(అంతరాయం)

We leave the issue there. I gave the option.

శ్రీ పి. జనార్దన రెడ్డి (ఖైరతాబాద్): ఒక్క నిమిషం సార్ ...

మిస్టర్ స్పీకర్ : దయచేసి కూర్చోండి....

శ్రీ పి. జనార్దన రెడ్డి : సార్, జనార్దనరెడ్డిగారు సభలోకి వచ్చారు. మరి వారిలో ఏమైనా మార్పు వచ్చిందా లేదా తెలుసుకోవాలి కదా! ఒక్క నిమిషం ఇవ్వండి....ఆయన గురించి ఇంత డిస్కషన్ వచ్చింది. మరి మార్పు వచ్చిందా లేదా తెలుసుకోవాలి కదా !

మిస్టర్ స్పీకర్ : దయచేసి కూర్చోండి. జనార్దనరెడ్డిగారికి సంబంధించినంత వరకు వారి తరఫున రిగ్రెట్స్ చెప్పారు. కాబట్టి ఆ ఇష్యూ క్లోజ్ అయిపోయింది. రఘువీరారెడ్డిగారు రేయిజ్ చేసిన విషయానికి సంబంధించి I have given the option. I leave it to the member. Let us close the issue. దయచేసి ఇంతటితో వదిలివేయండి. The issue relating to the Chair has also come up. I leave it to the member. ఎస్ ....మనోహర్‌గారూ .....

శ్రీ నోముల నర్సింహయ్య : మేము వాకౌట్ చేయడానికి అయినా టైమ్ ఇవ్వండి సార్. మా ఒపినీయన్ కూడా తీసుకోకపోతే ఎట్లా?

శ్రీ చాడా వెంకట రెడ్డి : మా ఒపీనియన్ అవసరం లేదా అధ్యక్షా ? ఎంత సేపూ అటు, ఇటే తప్ప, మాకు అవకాశం ఇవ్వరా?

SRI T.DEVENDER GOUD(Medchal): Sir, we want to tell our opinion.

MR.SPEAKER: Raghuveera Reddy Garu, that issue is closed. I gave the option to the member. Comments have not come. I cannot force the member to talk about that. Kindly leave it.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : బిజినెస్ ఆఫ్ ది హౌజ్ ఏమిటో తెలియాలి కదా సార్ .

MR.SPEAKER: Now the Question Hour has to continue.

(కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు తమకు క్వశ్చన్ అవర్ కావాలంటూ ప్రశ్నోత్తరాల కాగితాలను ప్రదర్శించారు)

MR.SPEAKER: Devender Goud Garu, we are in Question Hour. I am sorry, I cannot allow. The matter relates to the Chair. If the Leader of the Opposition wants to say, I will allow him. Otherwise the issue is closed. I am sorry, I cannot permit anyone else.

SRI T.DEVENDER GOUD: Sir, kindly allow me to say.

MR.SPEAKER: Devender Goud Garu, Raghuveera Reddy Garu raised an issue. Yesterday the Leader of the Opposition, while speaking, passed certain aspersions against the Chair. I leave it to the Leader of the Opposition to express his regrets if he wants to do so. I am not forcing. It is up to him. Otherwise I will leave it. You cannot speak on that. It is a matter directly related to me. If the Leader of Opposition wants to express, yes, he is free to express. Otherwise I am going on to the Question Hour. I cannot compel anyone like this.

(అంతరాయం )

Yesterday during the course of the discussion any unparliamentary words or any aspersions on the Chair occurred, they are all expunged from the record. I gave an ample opportunity to the members whoever want to express, to express their regrets. But they did'nt. So, I close the matter.

(Interruptions)

Question is now going on. After Question Hour...

SRI N. MANOHAR(Tenali): Sir, this is a matter pertaining to the entire State of Andhra Pradesh. It does not pertain to a single individual or a single Constituency. I request the members to cooperate. This is a very important question.

(Interruptions)

MR.SPEAKER: Without any notice and without any proper mode you just try to come and raise an issue. Is it parliamentary? Is it permissible? Once Question Hour is closed during tea break I will call you.

(Interruptions)

I cannot deviate the House for too long. The issue is over. As far as agenda is concerned, we are on the agenda. If you want, you can come to my chamber and you are welcome to do so. Please take your seats.

ఉ.9.20

Please take your seats. బిఎసిలో చెప్పాము. నిన్న కూడా చెప్పాను, నోటీస్ యివ్వకుండా యిస్యూ రెయిజ్ చేస్తున్నారు. క్వశ్చన్ అవర్ తరువాత టీ బ్రేక్‌లో నా ఛాంబర్స్‌కు రమ్మని చెప్పాను. దయచేసి మీ సీట్లలో కూర్చోండి.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

( క్వశ్చన్ అవర్ టేకప్ చేయాలి అని కాంగ్రెస్ పార్టీ సభ్యులు డిమాండ్ చేయసాగారు.)

SRI N.MANOHAR: Sir, I request the Hon'ble Minister to pay attention the problem of usage of camera cell phones by students. It should not affect our society. Especially school going children are being affected by this. The entire country today is...

(Interruptions)

MR.SPEAKER: Do'nt you want to continue the Question Hour? What is this behaviour? I assure once again that after Question Hour there will be tea break. Then I will call you to my chamber. If you have anything, you can talk to me. What more do you want? మీకు కూడా సాంప్రదాయాలు తెలుసు. You have not given any notice. Yesterday I made myself clear.

డా. యన్. జనార్దనరెడ్డి(నాగర్ కర్నూలు): నిన్న బయటకు పంపించారు. నిన్న మీరు చెప్పిన దానికి కట్టుబడి వుండండి.

MR.SPEAKER: After Question Hour I will call you to my chamber. What more do you want? Please take your seat.

SRI N.MANOHAR: Sir, I request all the Hon'ble Members to pay their attention. This is a serious issue facing the country. Thousands of children and parents are being affected. This relates to the problem of use of mobile phones in schools. This is a problem being faced by our society and country. It is not just one single Constituency that is affected. Everybody is affected.

(Interruptions)

డా.యన్. జనార్దనరెడ్డి: నిన్న మీరు చెప్పినట్లు పరిటాల యిస్యూ టేకప్ చేయాలి కదా.

MR.SPEAKER: Question Hour is the property of the House. Everybody is entitled to seek supplementaries. I made the issue very clear. Can we run the ouse in such a condition? This is a very bad parliamentary practice. House in such a condition? It is not proper. This is a very bad parliamentary practice. I have made my point very clear. After the Question Hour I will call you to my chamber to discuss what is to be the agenda to be taken and which 304s to be taken. We will definitely discuss in the tea break and come back here. Whenever there is an ambiguity and no clarity is there, normally we go back to the chamber of Speaker and clarify things and come back to the House. The House does not clarify on minute to minute basis. I need not repeat it all the way. Please don't waste the valuable time of the House. Let me compete the Question Hour. I request the Leader of the Opposition to kindly advise his members.

SRI N.MANOHAR: Sir, this is not an issue that pertains to just one Constituency or one individual. It relates to the entire State and the entire country....

(Interruptions)

MR.SPAKER: I have made myself clear. After Question Hour I will call all of you. This is not a god practice.

డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ప్రతిపక్షానికి హౌస్ జరగాలనే వుద్దేశం వున్నట్లు లేదు. ప్రజోపయోగమైన యిస్యూస్ మాట్లాడాలనే ఆలోచన వారికి లేదు. హౌస్ అడ్జర్న్ చేయండి, మాకు అభ్యంతరం లేదు. రోజుకు ఐదు, పది నిముషాలు హౌస్ పెట్టి అడ్జర్న్ చేయండి, ఇళ్లకు పోదాము. మాకు అభ్యంతరం లేదు. హౌస్‌లో యిస్యూస్ గురించి డిస్కస్ చేయాలనే వుద్దేశం వారికి వుంటే హౌస్‌ను ఆర్డర్‌లో పెట్టండి, యిస్యూస్ డిస్కస్ చేద్దాము. If they do not want to discuss the issue, we have no objection. మాకు అభ్యంతరం లేదు. ఐదు నిముషాలు హౌస్ డిజార్డర్‌లో వుంటే , మమ్మల్ని యిక్కడ అనవసరంగా కూర్చోబెట్టడం తప్పు అవుతుంది. మా టైమ్ ఎందుకు వేస్ట్ చేస్తున్నారు సర్? ప్రజులకు సంబంధించిన యిస్యూస్ హౌస్ డిస్కస్ చేయగలూగుతుంది అంటే మమ్మల్ని యిక్కడ కూర్చోబెట్టండి. After all we know that we are responsible. We are

in Government. We are answerable to the people. ప్రజలకు సంబంధించిన యిస్యూస్ గురించి మాట్లాడడానికి అందరు సభ్యులకు అవకాశం వుంది. ప్రతిరోజు క్వశ్చన్ అవర్‌లో యిస్యూస్ గురించి ఏమీ లేకుండా కావాలని హౌస్ నడవనివ్వడం లేదు. They are trying to take the House to ransom. It is absolutely not correct. I request you to adjourn the House for the day.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం )

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ అవర్ తరువాత టేకప్ చేయాలని నిర్ణయం తీసుకున్నాము.

( సిపిఐ, సిపియం పార్టీ సభ్యులు తమ అభిప్రాయం చెప్పడానికి వీలుగా అవకాశం యివ్వవలసిందిగా కోరుతూ నిలబడ్డారు )

MR.SPEAKER: I have been saying from the beginning. Let me complete. I will call the Floor Leaders to a meeting. We will settle the issue.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం )

MR.SPEAKER: All the Floor Leaders will be called. Let me complete the Question Hour now. After Question Hour I will call he Floor Leaders to my chamber and settle the issue.

(' వుయ్ వాంట్ లా అండ్ ఆర్డర్ 'అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి నినాదాలు)

( ' వుయ్ వాంట్ క్వశ్చన్ అవర్' అంటూ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి నినాదాలు )

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, మా అభిప్రాయాలు కూడా పరిగణనలోనికి తీసుకోండి.

MR.SPEAKER: There is no more to add to this. Please take your seats. I have made myself very clear. Narsimhaiah Garu and Venkat Reddy Garu, my sympathies are with you. The House has to function. Question Hour is very important. Question Hour is the property of the House. It cannot go on like this.

I am adjourning the House. I am calling the Floor Leaders to my chamber.

(The House then adjourned at 9.28 a.m.)

***(AFTER THE TEA BREAK, THE HOUSE RE-ASSEMBLED AT 10-37 A.M. WITH THE HON'BLE SPEAKER IN THE CHAIR)***

SRI E.PRATAP REDDY: Speaker Sir, every day we are losing the question hour.

MR.SPEAKER: We cannot afford to lose the questions. All the questions are postponed to a later date. Now, I am on a Condolence Motion.

## సంతాప తీర్మానము

### ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ్యులు శ్రీ బి. కేశవరెడ్డి గారి మృతి పట్ల

This House places on record its deep sense of sorrow at the demise of Sri B.Keshava Reddy, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family.

Sri B.Keshava Reddy was a Member of Andhra Pradesh Legislative Assembly during 1957 to 1962. He represented Station Ghanpur Assembly Constituency, Warangal District. He participated in Vendematharam movement and Telangana armed struggle.

He died on 20th February, 2005. He was 90 years old.

We shall observe two minutes silence as a mark of respect to the departed soul.

*(Then the House observed two minutes silence nem con.)*

Now, we are going to take up the issue posted under Rule 304. Some of the Members who could not give their names, I have agreed to include their names for the discussion today.

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము
## ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ్యులు శ్రీ పరిటాల రవీంద్ర గారి హత్య అనంతరం జరిగిన ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్థుల విధ్వంసం గురించి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : స్పీకర్ సార్, ఈ రోజు మా యొక్క శాసన సభ్యుడు పరిటాల రవీంద్ర గారి యొక్క హత్యానంతరం శాసన సభలో మా యొక్క ఆవేదనను, మా యొక్క బాధను, జరిగిన అన్యాయాన్ని ప్రస్తావన చేయడానికి మాకు అవకాశం ఇచ్చారు. చాలా ఆలస్యం అయింది. ఈ అంశం ఇక్కడ ప్రస్తావించడానికి చాలా విధాలుగా ప్రయత్నాలు చేశాం. ఉ10 .40

చివరకు మీరు ఈ రోజు మాకు అవకాశం ఇచ్చారు .

అధ్యక్షా, ఈ రోజు మీరు అతి కీలకమైన అంశం అంటే ఒక సిట్టింగ్ ఎంఎల్ఏ పట్టపగలు హత్యచేయబడ్డారు . కనుక అంశం ప్రస్తావన చేస్తున్న సందర్భంలో నేను మిమ్ములను రిక్వెస్ట్ చేస్తున్నాను . గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా హౌస్‌లో ఉండాలి . వారికి సంబంధించి చాలా ఉంది కనుక వారు ఉండాలని రిక్వెస్ట్ చేస్తున్నాను so that we can expect proper answer from him. కనుక, ఆ విధంగా .......

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి ః అధ్యక్షా, సభ ఎడ్జర్న్ అయిన తరువాత ముఖ్యమంత్రిగారు చాలా ముఖ్యమైన మీటింగ్‌లో వున్నారు . ముఖ్యమంత్రిగారు ఇక్కడే వుంటారు . ముఖ్యమంత్రిగారు ఈ సభలో వున్నంతసేపు ఈ రాష్ట్ర చరిత్రలో ఏ ముఖ్యమంత్రి లేరు . వారు తప్పకుండా వస్తారు . Do not worry.

MR.SPEAKER: Now, let us get on to the subject.

శ్రీటి దేవేందర్ గౌడ్ ః అధ్యక్షా, ఈ శాసనసభలో రాజకీయ హత్యల గురించి మాట్లాడడం మాకు కొంత బాధాకరంగా ఉంది . ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మనం సమావేశమైన ప్రతి సందర్భంలోనూ కూడా , ప్రతి శాసనసభ సమావేశంలో కూడా ఈ రాజకీయ హత్యలు ప్రస్తావనకు వస్తున్నాయి . ఇది మొదటిసారిగా మేము ప్రస్తావించడంలేదు . ప్రతి సమావేశంలో, ప్రతి సందర్భంలోనూ కూడా ఒక ప్రధాన ప్రతిపక్షమయిన మేము ఈ అంశాన్ని ఇక్కడ ప్రస్తావనకు తేవడం చాలా విచారకరం . దానిపైన సరైన విధంగా సరిదిద్దుకునే ప్రయత్నం ప్రభుత్వం చేయలేదనే విషయం నేను నిస్సందేహంగా చెప్పదలచుకున్నాను . ఎన్నికలు జరుగుతుంటాయి . ప్రజాస్వామ్యంలో ఎన్నికలు నిరంతరాయంగా జరిగే ప్రక్రియ . ప్రజలు తమకు అనుకూలంగా ఉండే విధంగా ఎవరు అధికారంలో ఉంటే ప్రభుత్వం చేయగలుగుతారు అనే విధంగా వారు నిర్ణయిస్తారు . ఆ విధంగా ప్రభుత్వాలు మారుతూ ఉంటాయి . ప్రజాస్వామ్యంలో అనేక మార్పులు చోటు చేసుకుంటూ ఉంటాయి . రోజు ఎన్నికలు జరిగిన తరువాత , దురదృష్టకరం, ఈ దేశంలో ప్రజాస్వామ్యం ముసుగులో అనేక రకాలైన అవకతవకలు జరుగుతున్నాయి . పరిధి దాటి అనేక రకాలైన సంఘటనలు అనేక సందర్భాలలో జరుగుతూ ఉంటాయి .

కనుక మేము అర్థం చేసుకుంటాము, చేసుకోగలుగుతాము . ఎన్నికల తరువాత ఏదో ఒకటి రెండు సంఘటనలు గ్రామాలలో గానీ , ఇతర ప్రాంతాలలో గానీ కోపోద్రిక్తతత ఉన్న వ్యక్తులలో గానీ సంఘర్షణలు జరుగుతూ ఉంటాయి . ఆ విధంగా ఒకటి రెండు సంఘటనలు జరుగుతూ ఉంటాయి అంటే అర్థం చేసుకోగలుగుతాము . మీరు ఆలోచన చేయండి . ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఏ విధంగా ఒక పద్ధతి ప్రకారంగా మా యొక్క కార్యకర్తలను చంపుతూ వస్తున్నారు . ప్రతి శాసనసభ సమావేశంలోనూ మేము ఈ విషయాన్ని ప్రస్తావించుతూ వచ్చాము . చివరకు మొన్న జరిగిన శాసనసభలో మూడు రోజులు ఇదే అంశంపైన చర్చ జరిగింది . చాలాసార్లు సభ ఎడ్జర్న్ అయింది . మీరు ఇబ్బంది పడ్డారు, మేము ఇబ్బంది పడ్డాము . మా ఉద్దేశ్యం ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి ఈయొక్క దౌర్జన్యకాండను ఆపించాలనే ప్రయత్నం మేము చేశాము . కానీ ఏమి జరిగిందో ఒకసారి ఆలోచన చేయండి . మరి ఈ నాడు సభలో ప్రస్తావన చేస్తున్నపుడు ప్రభుత్వాన్ని కోరాము . రాజకీయ హత్యలు ఆపాలి . దానిమూలంగా ఒక రాజకీయపార్టీని పూర్తిగా తుడిచిపెట్టే విధంగా మనుషులను చంపితే పార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకు పోతుంది అనేది మీ భ్రమ, ఇది మంచి పద్ధతి కాదని మేము హెజిటేట్ చేశాము . ఏ విధంగా మా కార్యకర్తలు చంపుతూ వచ్చారో ఒకసారి ఆలోచన చేయండి . మేము మొదటినుండి చెబుతు ఉన్నాకూడా ఈ ప్రభుత్వం స్పందించకుండా చివరగా ఒక శాసనసభ్యుడిని హత్య చేసేంతవరకు కూడా ఏ విధంగా పరిణామాలు దారితీశాయో ఒకసారి మీరు ఆలోచన చేయాలని కోరుతున్నాను . అనంతపూర్‌లో ఈ ప్రభుత్వం వచ్చి వారంరోజులు తిరగకుండానే హత్యలు మొదలయ్యాయి . ఎంత దారుణంగా హత్యలు చేయడం మొదలుపెట్టారో ఆలోచన చేయండి . మా కార్యకర్తలు ఎక్కడవున్నా, అక్కడ వున్న కార్యకర్తలంతా వారు అనేక రకాలుగా ఆందోళన చెందుతున్నారు . మాపార్టీలో చర్చ జరుగుతున్నపుడు ఎంత బాధాకరమైన విషయాలు చెబుతున్నారో, ఎన్ని విషయాలు మా దృష్టికి వచ్చాయో, రాష్ట్రంలో 46 మంది కార్యకర్తలు పొట్టనబెట్టుకున్నారు అంటే, ఎంత దౌర్భాగ్యకరమైన పరిస్థితో, ఏ విధమైన పరిస్థితిలో ఈనాడు ప్రభుత్వం ఉందో, శాంతిభద్రతలు ఏవిధంగా పరిరక్షించబడుతున్నాయనేదానికి ఇది నిదర్శనంగా చెబుతున్నాను . కార్యకర్తలు ఏమిచేశారు ? నేను అడగదలచుకున్నాను, అవతల కాంగ్రెస్‌పార్టీ మిత్రులు ఉన్నారు, వారిని నేను అడగదలచుకున్నాను . ఒక రాజకీయ కార్యకర్త అనే వ్యక్తి ఎన్నికల్లో ఏదో ఒకపార్టీలో వారి కార్యక్రమాలు నిర్వహిస్తారు . అదేవిధంగా మా కార్యకర్తలు కూడా మాపార్టీ తరఫున నిలబడ్డారు . ఏదన్నా ఉంటే వాళ్లు ఎదుర్కున్నారు, ఆనాడు ప్రచారం చేశారు .

( అంతరాయం )

స్పీకర్ సర్, I want to remind you one thing. మీరు అక్కడ ఏమిచెప్పారంటే సాధ్యమయినంత త్వరగా క్లోజ్ చేస్తామని అన్నారు . I am prepared to give answers. నేను మాట్లాడేప్పుడు ఎన్నిసార్లు కూర్చోమంటే అన్నిసార్లు కూర్చుంటాను . ఎంతమంది మాట్లాడినా నేను జవాబు చెబుతాను . అదంతా మీరు నాకు ఇచ్చిన టైంలో కౌంట్ చేయవద్దు . I am prepared to answer to each and every question raised by the Members. గంట కాదు, రెండు గంటలు కాదు, the whole day if they want to stretch our strength, 12 గంటలు మాట్లాడుతాను . కాకపోతే ఆ టైం కౌంట్ చేయవద్దు . కైండ్లీ you have to excuse me. అప్పుడు మాత్రం మీరు అనవద్దు . ఎన్నిసార్లు ఇ స్తే అన్నిసార్లు ఇవ్వండి . You give them mike.

( అంతరాయం )

SRI N.KIRAN KUMAR REDDY(Vayalpad): Speaker Sir, I am on a Point of Clarification.

మిస్టర్ స్పీకర్ ః కిరణ్‌కుమార్ రెడ్డిగారూ, చెప్పండి, మీ పాయింటాఫ్ క్లారిఫికేషన్ ఏమిటి ?

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి ః ఇచ్చిన నోటీసు పరిటాల రవి మరణం, తరువాత జరిగిన వాటి గురించి is he speaking on a general law and order problem or about a specific case. Let him clarify on that. The Home Minister is here. He will answer. మేము అవకాశం ఇచ్చాము . వాళ్లు సెపరేట్ నోటీస్ ఇచ్చారు . ఇది

జనరల్ ఆర్డరా లేకపోతే స్పెసిఫిక్ కేసుకు సంబంధించి చెబుతున్నారా ? స్పెసిఫిక్‌గా మర్డర్ తీసుకున్నారా లేకపోతే జనరల్ లా అండ్ ఆర్డర్ తీసుకున్నారా ? అది క్లారిఫై చేయండి .

శ్రీ టి దేవేందర్ గౌడ్ ః స్పీకర్ సర్, మేము వాయిదా తీర్మానం ఇచ్చాము . దీంట్లో చాలా స్పెసిఫిక్‌గా మెన్షన్ చేశాము . ప్రభుత్వ హత్యలు అన్నాము . దానిపై మేము డిబేట్ చేస్తున్నాము . జరుగుతున్న హత్యలలో, దానిపైన నేను డిబేట్ చేస్తున్నాను . దానిపై చెబుతున్నాను . I am totally clear in my mind. వాళ్లకు క్లారిటీ లేకపోతే నేనేమీ చేయజాలను .

MR.SPEAKER: Let me set the records straight. Today, 304 has been admitted. ఇందులో సిగ్నేటరీస్ లేకపోయినా ఎలౌ చేశాను . Now, 304 is being taken up for discussion. And the subject is very clear. 304 స్పెసిఫిక్‌గా పరిటాల రవీంద్రగారి హత్య ఆ తరువాత జరిగిన హింస గురించి చర్చిస్తున్నాము . Any issue related to that or connected to that, we will limit to that. సబ్జక్టు జనరలైజ్ చేస్తే జవాబు చెప్పడంలో తరువాత ఇబ్బంది అవుతుంది . If you want to discuss on general law and order also, on a subsequent date, we can take it up.
ఉ.10.50

శ్రీ టి.దేవేందర్ గౌడ్ ః అధ్యక్షా,

SRI D. SRINIVAS: Sir, a small suggestion. గౌరవ శాసన సభ్యులు దేవేందర్ గౌడ్ గారు మాట్లాడుతూ అటు వైపు నుంచి ఎవరైనా ఏదైనా అడిగితే, ఎంతమందికైనా ఇవ్వండి, నాకేమీ అభ్యంతరం లేదు, గంట కాని, రెండు గంటలు కాని, నేను జవాబు చెబుతానని అన్నారు. Because he is talking on a very sensitive issue -- తప్పిజారి వారు ఇంకా హోమ్ మినిస్టర్‌నని అనుకుంటున్నారేమో జవాబు చెప్పడానికి. దయచేసి అపోజిషన్ సభ్యుడిగా ఆయన ఏమి చెబుదామని అనుకుంటున్నారో, అదే చెప్పమనండి. I just wanted to remind him so that ఆ టోన్ అండ్ టెనర్‌లో మాట్లాడకుండా వుండడానికి చెబుతున్నాను.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ ః థాంక్ యు సర్, మీ సజెషన్‌కు చాలా థాంక్స్. ప్రజలు తీర్పు ఇచ్చిన నాడే మేము డిసైడ్ చేసుకున్నాము, మాకు ఆ భ్రమలు లేవు. మీరు అటువంటి భ్రమలలో వున్నారు. గవర్నరు గారి ప్రసంగంపై జరిగిన చర్చను చూడండి. మీరు మాట్లాడిన విషయాలను చూడండి. మీరు అధికారంలోకి వచ్చామని భావిస్తున్నట్లుగా లేవు ఆ మాటలు. ఇంకా అపోజిషన్‌లో వున్నట్లుగానే మాట్లాడుతున్నారు. ముఖ్యమంత్రిగారి జవాబు చూడండి. ప్రతి చోటా, ప్రతి విషయంలో మీరు ఇంకా అపోజిషన్‌లో వున్నట్లుగానే అనుకుంటున్నారు తప్ప, అధికారంలోకి వచ్చామన్న ఆలోచనే కనపడడం లేదు. You must realise that one first. We are now in opposition and we know our duty. మా సమస్య ఏమిటి, మేము ఏ విధంగా వుండాలి అనేది తెలుసు కాబట్టి మేము ఆ విధంగానే మా రోల్‌ను మేము ప్లే చేస్తాము, చేస్తున్నాము.

శ్రీ డి.శ్రీనివాస్ ః అధ్యక్షా, నేను ఏమి చెబుతున్నానో వినమనండి. వారు మాట్లాడుతూ ఇంటరప్షన్స్ వస్తే, ఆ సమయాన్ని నాకిచ్చిన సమయంలో లెక్క గట్టవద్దని అన్నారు, బాగానే వుంది. We have no objection to it. But he said that he is prepared to answer. I would like to know in what capacity he is going to answer the Members. మీకున్న

బాధలను చెప్పండి, ఆవేదనను చెప్పండి. అంతే కాని నేను జవాబులు చెబుతానంటే దారి తప్పి హోమ్ మినిస్టర్‌గా మాత్రం మిమ్మల్ని మీరు అనువకోవద్దని మాత్రం చెబుతున్నాను.

MR. SPEAKER: There is no confusion because all the seats are earmarked. ఎవరు ఎక్కడ కూర్చోవాలో అక్కడ కూర్చోండి.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, నేను ఆ విధంగా అనడానికి కారణమేమిటంటే, వారికేమైనా డౌట్స్ వస్తే, అవి రెయిజ్ చేయదలచుకుంటే దానికి సమాధానం చెబుతానని అన్నాను. That is how the debates take place. డిబేట్స్ ఆ విధంగా జరుగుతాయి కాబట్టి ఆ విధంగా నేను చెప్పాల్సి వచ్చింది. అంతే కాని నా దగ్గర గవర్నమెంట్ అఫీషియల్స్ లేరు, నేను ఎక్కువ ఇన్‌ఫర్మేషన్ కోట్ చేయడానికి. నా ప్రసంగానికి సంబంధించిన క్లారిఫికేషన్స్ మాత్రం ఇస్తాననే చెప్పాను.

అధ్యక్షా, ఎందుకు ఈ విధంగా మేము యాజిటేటెడ్‌గా వున్నామనే సంగతిని తెలియచెప్పడానికి ప్రయత్నం చేస్తున్నాను. ఎంత దారుణంగా, ఎంత కిరాతకంగా మా కార్యకర్తలను చంపుతూ వచ్చారు, ఏ విధంగా పరిస్థితులు వచ్చాయి, చివరకు ఇక్కడ వుండే ఒక శాసన సభ్యుడు ఇంటా బయటా ఏ విధంగా తన ప్రాణాల గురించి తాపత్రయపడ్డాడో ఆ విషయాలను మేము చెప్పుకోవాలి కదా. అందుకని ఆ విషయాలను సభ దృష్టికి తీసుకొచ్చేందుకే నేను ప్రయత్నం చేస్తున్నాను.

అనంతపురంలో, ఈ ప్రభుత్వం వచ్చీ రాగానే హత్యలు ప్రారంభమయ్యాయి. ఎంత ఘోరంగా హత్యలు జరిగాయో ఆలోచించుకోండి. గొట్కూరు గ్రామంలో శ్రీనివాసులు అనే కార్యకర్త వుండేవాడు. అతను ఏమి పాపం చేసాడు ? అతని ఇంటికి తరుముకుంటూ వెళ్లి, ఇంట్లోని వారందరూ చూస్తూ వుండగా, ఇంటికి తాళం పెట్టి, పైనుంచి కిరసనాయిలు పోసి మనిషిని రాక్షసంగా హత్య చేస్తే మేము ఇమ్మీడియట్‌గా మా పార్టీ తరపున డెలిగేషన్‌ను పంపించాము. These are all normal practices. నార్మల్‌గా ఏ పొలిటికల్ పార్టీ అయినా చేస్తూ వుంటుంది. ఒక ఇన్‌సిడెంట్ జరిగినపుడు, వాస్తవాలను బయటకు తీసుకు రావడానికి ఒక నిజ నిర్ధారణ కమిటీని వేస్తూ వుంటుంది. Because that would bring some kind of pressure on the Government and would stop this kind of murders.

అధికారం వారి చేతిలో వుంది, మా చేతిలో అధికారం లేదు. మేము చెబితే ఎవరూ వినరు. వారి చేతిలో యంత్రాంగం వుంది. ఈ రాష్ట్రంలో ఎక్కడైనా కాని శాంతి భద్రతలను పరిరక్షించవలసిన బాధ్యత ' గవర్నమెంట్ ఆఫ్ ది డే ' కు వుంటుంది కనుక ఇమ్మీడియట్‌గా చర్య తీసుకోవాలని చెప్పాము. హత్యలు వరుసగా జరిగాయి. నేను కేవలం రెండు మూడు మాత్రమే కోట్ చేస్తాను, మొత్తం 46 ఇన్‌సిడెంట్స్ కోట్ చేయడం లేదు. 46కు 46 చాలా దౌర్భాగ్యమైన ఇన్‌సిడెంట్స్. చాలా దుర్మార్గమైన సంఘటనలు.

అక్కడ ఒక మండల ప్రెసిడెంట్ మళ్లీ మా పార్టీలో చేరారు. ఎలక్షన్స్‌కు ముందూ, తరువాత కూడా చాలా నార్మల్‌గా ఎంతో మంది అటూ, ఇటూ చేరుతూ వుంటారు. అంత మాత్రం చేతనే వారిపై కక్ష కట్టకూడదు. వసుంధరా దేవి, బద్రీనాథ్ అనే వారు మా పార్టీలో చేరారు, మా పార్టీకి సపోర్ట్ చేస్తున్నారని చెప్పి గౌరవ మంత్రి దివాకర రెడ్డిగారు ఒక రోజు ముందుగానే అక్కడకు వెళ్లి, ఆ ప్రాంతంలో మీరు ఏదో ఒకటి చేయాలని చెప్పినట్లుగా వార్తలు వచ్చాయి. తెల్లవారి వారి ఇంటి మీద పడి, వారి ఆస్తులను ధ్వంసం చేసి, వారి సినిమా హాలును ధ్వంసం చేసి ఎన్ని ఇబ్బందులు పెట్టారో ఒకసారి ఆలోచన చేయండి. వారు చేసిన పొరపాటు ఏమిటంటే, ఒక పొలిటికల్ పార్టీని సపోర్ట్ చేయడమేనా ? మీకు తప్ప ఈ రాష్ట్రంలో ఇంకెవరికీ సపోర్ట్ ఇవ్వకూడదంటే, ప్రజాస్వామ్యం అంటే ఇదేనా అని అడుగుతున్నాను.

శ్రీనాధ గౌడ్ గారి తోటలను నరికి పడేసారు. వెనుకబడ్డ కులాలకు చెందిన వారిని 99 శాతం మందిని చంపేసారు. మొత్తం 47 హత్యలలో 46 హత్యలు వెనుబడిన కులాలకు చెందిన వారివే. అతనికి రెండు పూటలా గడవడమే కష్టం. ఒక తోట పెట్టుకుని కుటుంబాన్ని పోషించుకుంటూ వుంటే, ఆ తోటను నరకేసారు. వారు ఏడుస్తూ మా పార్టీ ఆఫీసుకు వచ్చారు. అతను మా పార్టీ ఆఫీసులోనే పడి వుంటాడు. నాకు తినడానికి తిండి లేకుండా చేసారని అంటే ఏదో కొంత అతనిని ఓదార్చి పంపిస్తే, దారి కాచి అతనిని పట్టుకుని చంపేసారు. వారు చేసే పనులు ఏమిటని అడుగుతున్నాను.

వీరాంజనేయులని మా యాదవ్ మిత్రుడు ఒకతను కడప జిల్లాలో ఇప్పుడిప్పుడే పైకి వస్తున్న కార్యకర్త. ఎన్నికలపుడు చాలా దౌర్జన్యంగా రిగ్గింగ్ చేసి ఓట్లు వేయిస్తున్నారు, అట్లా చేయవద్దు మీరు ఇటువంటి కార్యక్రమాలను మానుకోవాలని అడిగితే అతనిని దారి కాచి చంపివేయడం జరిగింది. ఈ విధమైన కార్యక్రమాలు చేస్తూ, వారు లా అండ్ ఆర్డర్ గురించి మాట్లాడుతున్నారు. ఆ చంపబడ్డవారు ఏమి పాపం చేసారు ? ఆ జిల్లాలో ఎవరూ ఏ మీ మాట్లాడ కూడదా ? మీకు ఎదురు తిరిగి నిలబడితే, మాట్లాడితే వారిని నరికేస్తారు. ఇవేనా మీరు చేసే పనులు ? ఈ విధంగా దౌర్జన్యంగా, కిరాతకంగా చంపేస్తూ వుంటే మేము ప్రజాస్వామ్య వ్యవస్థలో వున్న మార్గాలను అన్నీ అన్వేషించాము.

మేము మా డెలిగేషన్‌ను పంపించాము. ఒక వైపున మా నిజనిర్ధారణ కమిటీ సభ్యులు తిరుగుతున్నారు, ఇంకొక వైపున వారు చావగొడుతూనే వున్నారు. ఒక్కొక్క రోజున ముగ్గురేసి మందిని చంపివేసారు. ఏమిటండీ వారు చేసే పనులు ? మాకున్న పరిస్థితులలో ఇదే శాసన సభలో మా గొంతును విప్పాము. అనేక రకాలుగా ఇబ్బంది పెట్టాము. మీ అటెన్షన్‌ను తీసుకురావడానికి ప్రయత్నం చేసాము. ఆ తరువాత మేము గవర్నరు గారిని కలసి రిప్రజెంటేషన్ ఇచ్చాము. రాష్ట్రపతి గారికి వినతి పత్రాన్ని ఇచ్చాము. ప్రధాన మంత్రి గారినీ, హోమ్ మంత్రి గారినీ కలసి చెప్పాము. అయినా అపారా ? ఎక్కడ ఆగాయి ? మీ దృష్టికి కూడా తీసుకువచ్చాము. ఒక వైపున రాష్ట్రపతి గారిని కలసి వారికి పిటిషన్ ఇస్తూంటే, అనంతపురంలో ముగ్గురుని చంపేసారు. ఈ విధంగా కార్యక్రమాలు చేస్తున్న సందర్భాలలో మేము అడగ కూడదా ? మేము చేసిన పాపం ఏమిటి ? వారు ఒక రాజకీయ పార్టీలో నిలబడితే వారిని నిలువునా గొంతులు కోస్తూ వుంటే మేము ఏమి చేయాలి ? మాకున్న పరిష్కార మార్గమేమిటి ? మేము చూస్తూ ఊరుకోవాలా ? ఏ విధంగా ఈ సమస్యను పరిష్కారం చేయాలో ఆ విధంగా చేయవలసిన బాధ్యత ప్రభుత్వానికి లేదా అని అడుగుతున్నాము.

( ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం )

అధ్యక్షా, వారి దగ్గర సమాచారం వుంటే వారిని చెప్పమనండి. ఎందుకు అట్లా అరుస్తారు వారు ? 9 నెలల్లో మొత్తం 46 మెంబర్స్‌ను చంపివేసిన సందర్భంలో, మా శాసన సభ్యుడు పరిటార రవిగారు, మేమూ వెళ్లి అనంతపురంలో ఒక పబ్లిక్ మీటింగ్ పెట్టాము. అక్కడ వున్న ఎస్.పి. గారిని కలిసి విన్నవించుకున్నాము. ఈ హత్యలు ఆపండని చెప్పాము. అదే సందర్భంలో మేము చాలా స్పష్టంగా చెప్పాము.

ఉ.11.00

మాయొక్క కార్యకర్తలతోబాటు , మా నాయకులకు ప్రాణ భయం ఉంది. వీరికి సరైన విధంగా రక్షణ కల్పించే బాధ్యత ప్రభుత్వం మీద ఉందని మేము పదే పదే చెప్పాము. అయినా కూడా ఏ సంఘటన జరిగిందో ఒక్కసారి మీరు పరిశీలించండి. పరిటాల రవి గురించి మేము చెబుతూ వచ్చాము. వారికి ప్రాణ భయం ఉంది, చంపడానికి అన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయి. చాలా ఘోరంగా చంపడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. కాబట్టి శాసనసభ్యుడిగా రక్షణ కల్పించాలని అడిగాము. వీరు చేసింది ఏమిటి? ఉన్న గన్‌మెన్‌లు అందరూ ముసలివారు. ఏమాత్రం ఏమైనా జరిగినా వారు ఏమీ చేయజాలని గన్‌మెన్‌లను పెట్టారు. ఆ తరువాత అతని ఇంటి మీద దాడి చేశారు. ఇల్లు అంతా సోదా చేసి చేయించారు. అంటే క్లియర్ మెసేజ్, అవతలి

వ్యక్తికి మెసెజ్ తెలియాలని, ఇంటి దగ్గర ఏమీ లేదు, మీరు ఎప్పుడైనా దాడి చేసుకోవచ్చనే విధంగా Preempt చేసుకునే విధంగా, పద్ధతి ప్రకారంగా చేసిన కార్యక్రమం. ఆ రోజు అతని ఇంటిలో పిస్టోల్ దొరికితే, దాని మీద రక్తపు మరకలని, మనుషులను చంపి అక్కడ పెట్టారని, దానిని ఫొరెన్ సిక్ ల్యాబరేటరీకి పంపితే, వారు స్పష్టంగా అవి తుప్పు మరకలని చెప్పారు. అందుకు ఆ రోజు ఎంత సీన్ క్రియేట్ చేశారో. ఆ విధంగా అతన్ని preempt చేయడానికి ఎట్టి పరిస్థితుల్లోనూ, ఏదో రకంగా చంపడానికి చేసే ప్రయత్నంలో భాగంగానే ఆ రోజు సోదా చేయించారు. తరువాత క్లియర్‌కట్‌గా నా ప్రాణాలకు ముప్పు ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డితో ఉందని చాలా స్పష్టంగా ప్రెస్ కాన్ఫరెన్స్‌లో చెప్పారు. వారితో, వారి కొడుకు పేరు కూడా ఆ రోజు తీసుకోవడం జరిగింది. ఆ విధంగా టి.వి.9లో ఇంటర్వ్యూలు కూడా వచ్చాయి. ప్రెస్ కాన్ఫరెన్స్‌లో చెప్పారు. ఇంటర్వ్యూస్ సమయంలో చాలా స్పష్టంగా వారు, వారి కుమారుడి పేరు కూడా, పరిటాల రవి చెప్పడం జరిగింది. నాకు జగన్‌మోహన్‌రెడ్డి, రాజశేఖరరెడ్డిలతో ప్రాణ భయం ఉంది వీరు చంపడానికి కుట్ర చేస్తున్నారని చెబితే, వారు పరువు నష్టం దావా వేశారు. పులివెందులలో పరువు నష్టం దావా మీద కోర్ట్‌కి వస్తే, కోర్ట్‌కి రప్పించేటప్పుడే అతనిని చంపడానికి ఎన్నో ప్రయత్నాలు చేశారు. చంపడానికి చేసిన కుట్రలు ఏమి? టోటల్‌గా అతనిని అడుగడుగునా చెక్ చేసి ఎవరూ అతని వెంట రావడానికి లేకుండా చేసి ఆనాడే ప్రయత్నం చేశారు. ఆనాటి ప్రయత్నం ఏదో విధంగా సరిగ్గా జరగలేదు కాబట్టి ఆయన బ్రతికిపోయారుతప్ప మరొకటి కాదు. ఆ విధంగా ప్రయత్నం చేసి పులివెందులకి పిలిపించి మర్డర్ చేయడానికి చేసిన ప్రయత్నమని స్పష్టంగా మీ ముందు పెట్టదలచాను. దానికి తగు విధంగా జవాబు చెప్పాలి. ఈ పరిణామాలన్నీ కూడా ఒక్కసారి విశ్లేషణ చేయాలి. ఒక శాసనసభ్యుడు ఇక్కడ శాసనసభలో బయట తనకు ప్రాణ భయం ఉందని చెబుతూఉన్నప్పటికీ, ఏ ప్రభుత్వమైనాసరే ఒక శాసనసభ్యుడనే ఉద్దేశ్యాన్ని దృష్టిలో పెట్టుకొని సరైన విధంగా ప్రొటెక్షన్ ఇచ్చి కాపాడుకోవలసిన బాధ్యత ఉంది. వీరు చేసింది ఏమిటి?

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఇందాక లోపల మాట్లాడినప్పుడు రోశయ్యగారు చెప్పారు. ఒకటిన్నర గంటలకు పూర్తి చేద్దామని అన్నారు. మధ్యాహ్నం ఒకటిన్నరకు తప్పకుండా పూర్తి చేయాలి. కారణం, తరువాత నేను ఇక్కడ ఉండను. హౌజ్ కొనసాగినా ఉండను. నేను ఉండాలి, నేను ఏమైనా రెస్పాండ్ కావాలంటే ఒకటిన్నర లోపల నాకు అవకాశం ఇవ్వండి. తరువాత హౌజ్ జరిగితే మీ ఇష్టం. ఆ విషయం లోపల మీరు ఒప్పుకున్నారు. కాబట్టి ఆ విషయం సభకు తెలియచేస్తున్నాను. పాయింట్‌కే పరిమితమై ఎంత వరకూ వీలుంటే అంత బ్రీఫ్‌గా చెప్పమనండి. అప్పుడే ప్రభుత్వం నుండి రావలసిన రెస్పాన్స్ వస్తుంది. స్పెసిఫిక్‌గా, బ్రీఫ్‌గా ఉంటేనే తొందరగా చెప్పే అవకాశం ఉంటుంది.

MR. SPEAKER: As decided in the Floor Leaders Meeting, we will close the discussion by 1.30 p.m. because the Chief Minister has a fixed programme today. ప్రోగ్రామ్ ఉంది కాబట్టి, you can express your views in your allotted time.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: ఒక విషయం తమ దృష్టికి తీసుకురాదలచాను. ఒక సిట్టింగ్ శాసనసభ్యుడు పట్టపగలే రాష్ట్రంలో హత్య చేయబడ్డారు. ఆ హత్య చేయబడడంలో ఇక్కడున్న ముఖ్యమంత్రి హస్తం ఉందనేది ఇది ప్రధానమైన ఆరోపణ. అది వాస్తవం దాని పైన ఇంతకన్నా జవాబు చెప్పకుండా నేను వెళ్లిపోతాను, మీ ఇష్టం, తొందరగా క్లోస్ చేసుకోండి అనడం ఏమిటి? ఒక మనిషి ప్రాణం తీసి, అతన్ని చంపివేస్తే, మేము ప్రాణం పోయిన వ్యక్తి గురించి మాట్లాడుతూ ఉంటే, నాకు టైమ్ లేదు, మీ ఇష్టం ఉండండి, నేను వెళ్లిపోతాను అనడం ఏమిటి? He is accountable to answer to this House.

SRI N. KIRANKUMAR REDDY: Speaker sir, we cannot just allow this to go on record. What is this? ఊరికే ఎలిగేషన్ చేస్తే ఎలా? We are very specific. ముఖ్యమంత్రిగారు ఒకటిన్నర వరకూ ఉంటారు. ఆయనకు సంబంధించింది ఏమైనా ఉంటే, ఏమైనా క్లారిఫికేషన్ కావాలంటే ముందే అడగమని చెప్పారు. హౌజ్‌కి తెలిచేయాలని చెప్పారు. వారికి మూడు గంటలకు నల్గొండ ప్రోగ్రామ్ ఉంది.

శ్రీ కె. రోశయ్య: ఇందాక జరిగింది మామూలుగా బి.ఏ.సిఅని నేను అనుకోను. ఎందుకంటే ఇందాకే ఫ్లోర్ లీడర్స్ అందరిని పిలిచి మాట్లాడారు. దేవేందర్‌గౌడ్‌గారు, మిగతా స్నేహితులను రిక్వెస్ట్ చేశాను. ఈ అంశం ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని వెంటనే దీనిని టేకప్ చేద్దామని అందరం కలిసి అనుకున్నాము. అయితే దీనికిగాను టైమ్ మూడు గంటలని అనుకున్నాము. 1 గంట వరకూ వారు, అర గంట మిగిలిన సిగ్నిటరీస్‌గా ఉన్నవారికి, తమరు అనుమతి ఇస్తే ఎవరయితే వారు మాట్లాడతారు. పాలకపక్షం సి.ఎల్.పి., నుండి అరగంట, రిప్లయి, క్లారిఫికేషన్ అన్నీ కూడా మూడు గంటలలోపు ముగిద్దామని అనుకున్నాము. తమ ద్వారా దేవేందర్‌గౌడ్‌గారిని అడిగేదేమంటే అవునా, కాదా? ఆ మూడు గంటలని గుర్తు పెట్టుకోండని తప్ప మరొకటి కాదు. ముఖ్యమంత్రిగారికి సంబంధించినంతవరకూ మధ్యాహ్నం ప్రోగ్రామ్ ఉంది. చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా చాలా కాలం పని చేశారు.

( అంతరాయం )

వారంతా ఇలా మాట్లాడడం ఇది ఏమి సాంప్రదాయం? నాకు అర్థం కావడం లేదు. లోపల ఏమి మాట్లాడాము, ఇక్కడ ఏమి మాట్లాడుతున్నారు. ముఖ్యమంత్రికి సంబంధించిన ప్రోగ్రామ్, ఎక్కడైనా జిల్లాలకు వెళ్లాలంటే, ముందుగా ఫిక్స్‌అప్ అవుతుందికదా? ఈచర్చ నుండి తప్పుకోవడం కోసం టైమ్ పెట్టుకొని కర్నూలు లేకుంటే నల్గొండ, ఇంకో చోటకో ఏ ముఖ్యమంత్రి అయినా వెళ్లడం సాధ్యమైన మాటనా, దయచేసి అర్థం చేసుకోవాలి. మూడు గంటలని పెట్టుకున్నాము. మూడు నిమిషాలు కూడా వృధా కాకుండా సద్వినియోగం చేసుకుందామనీ, మాట్లాడుతున్నది పాయింట్‌వైజ్ మాట్లాడమని అన్నారు. వారన్న మాటలు ఏమిటంటే, నేను ఏదయినా జవాబు చెప్పవలసి వస్తే, నేను వెళ్లేలోపల చేయడానికి అవకాశం కల్పించమని సభా నాయకుడిగా, సముచితంగా మనందరికి చెబితే, దాన్ని దయచేసి అర్థం చేసుకోవాలి ఎలా వెళతారు? ఇది ఏమిటి అంటే ఎలా? దీనిని అర్థం చేసుకొని కోఆపరేట్ చేసి వితిన్ టైమ్ చర్చ ముగిద్దామని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు(కుప్పం): ఈ విషయంలో నిన్నా, మొన్నా చెప్పాము. మా ఆవేదన మీకు చెప్పవలసిన అవసరం ఉంది. మీరు టైమ్ రెస్ట్రిక్షన్ పెడితే చాలా కష్టం. ముఖ్య ఆరోపణలు చేస్తున్నాము. దీనిలో దాపరికం లేదు. ఆల్ ఇండియా లెవెల్‌లో టెకప్ చేశాము. మీకూ చెప్పాము. టైమ్ రెస్ట్రిక్షన్ పెట్టి మళ్లీ లేనిపోని విధంగా చేస్తే ఎలా? సమయం లేకుంటే, సమయం ఇవ్వాలి. ఈ సభ ద్వారా తమరిని కోరేదేమంటే, దీనికి న్యాయం జరగాలంటే, అందరూ చర్చిస్తేనే న్యాయం జరుగుతుంది. పైపైన చర్చించడం కాదు. డెప్త్‌కి వెళ్లవలసిన అవసరం ఉంది. మాకు చాలా సందేహాలున్నాయి. దానికి ప్రభుత్వం సమాధానం చెప్పాలి.అందుకుగాను సఫిషియంటే టైమ్ ఇవ్వాలి.

ఉ.11.10

MR.SPEAKER: Chandrababu Naidu garu my submission is టైమ్ అనేది ఫ్లోర్ లీడర్స్ మీటింగ్‌లో ఫైనలైజ్ చేసుకున్నాము. We have decided in Floor Leaders' Meeting. I request that you should also attend to the Floor Leaders' Meeting. మనం ఎవరెవరం ఎంతెంత సేపు మాట్లాడాలో డిస్కస్ చేసుకువచ్చి ఇక్కడ మాట్లాడతాము. రెండవది, దేవేందర్ గౌడ్ గారు ఇప్పుడు సమయం 11.30 అయింది. We have ample time till 01.30 PM. ఎందుకంటే The rules and regulations are very clear. Rules and reuglationsకి పరిమితమై అందరూ మాట్లాడాలని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, I am also a senior member of this House. రూల్స్ తెలియక, రూల్స్ అతిక్రమించి మాట్లాడడం లేదు. ఆ ప్రయత్నం కూడా చేయలేదు. చేయను కూడా. ఉన్న వాస్తవాలు, జరిగిన వాస్తవాలు మేము అనుకొన్న వాస్తవాలన్ని మీ ముందు పెడుతున్నాము. గౌ.రోశయ్య గారు ఇక్కడ ఉన్నారు. మా రెక్వెస్ట్ ఏమంటే If it is a normal

murder ఇప్పటి వరకు 46 హత్యలు జరిగాయి. ఆ హత్యలు జరిగిన ప్రతి సందర్భంలో ముఖ్యమంత్రి గార్ని ఉండమని కోర లేదు. ఈ రోజు స్పెసిఫిక్‌గా ఎందుకంటున్నామంటె, ఆయన సొంత కుమారుడు ఎఫ్.ఐ.ఆర్.లో ఉన్నారు. అతనిపైన ఎలిగేషన్ ఉంది. నేను తప్పుగా చెపుతున్నానా, తెలియని విషయం చెపుతున్నానా? వారిపైన వచ్చే ఎలిగేషన్స్‌పై క్లారిఫికేషన్ చేసుకోవాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర ప్రజానీకం అంతా వారి సమాధానం కోసం ఎదురు చూస్తోంది. అందుకని వార్ని రెక్వెస్ట్ చేస్తున్నాను. ఈ కథ ఇంతటితో సమాప్తం కావడం లేదు. మా ఆందోళన, భయం ఎమంటే, వారి నాయకత్వంలో ఇంకెంత మంది ని చంపుతారో అని మా పార్టీ వారిలో ఆందోళన ఉంది. అందుకనే జవాబు చెప్పాలని ఇన్‌సిస్ట్ చేస్తున్నాము. మేము కూడా 9 సంవత్సరాలు పాలన సాగించాము. ఒకటి, రెండు గంటలు ప్రోగ్రామ్ ఆలస్యమైనా ఏమీ కాదు. మా లీడర్ మరియు ఇంకా ముగ్గురు, నలుగురు మా పార్టీ సభ్యులు మాట్లాడతారు. నేను ఎక్కువ సమయం తీసుకోవడం లేదు.

మిస్టర్ స్పీకర్ :- మీకు ప్రొసీజర్ తెలుసని అన్నారు.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ :- మీరు కేవలం 5 ని.ల పాటు సమయం ఇస్తానంటే ఎట్లా మాట్లాడతాము. ఉన్న సమయాన్ని పరిగణలో తీసుకొని మాట్లాడడానికి ప్రయత్నం చేస్తాము.

MR.SPEAKER: You said that you are well-versed with the rules. 304 నిబంధన క్రింద పార్టీకి ఒకరు చొప్పున మాట్లాడతారు. ఆ తరువాత ప్రభుత్వం రిప్లై ఇస్తుంది. తరువాత క్లారిఫికేషన్స్ ఉంటాయి. మీ పార్టీకి చెందిన నలుగురు సభ్యులు మాట్లాడాలంటే, షార్ట్ డిస్కషన్‌లో గానీ, బడ్జెటు పై గానీ మాట్లాడండి. But in 304 ప్రతి పార్టీ నుండి ఒక సభ్యుడు మాట్లాడతారు. వారు మాట్లాడిన తరువాత మంత్రి గారు రిప్లై ఇస్తారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, ఇటువంటి టెక్నికాలిటీలు వస్తాయన్న ఉద్దేశ్యంతోనే, మేము304నిబంధన క్రింద వద్దని నిన్న అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. అయినప్పటికీ, మీరు 304 నిబంధన క్రింద నేడు తీసుకున్నారు. ఇప్పటికే మేము బాధలో ఉన్నాము. 47మందిని చంపిన తరువాత ఒక ముఖ్యమంత్రి, ఒక శాసనసభ్యుని చంపించిన తరువాత, రెండు గంటలు మాట్లాడాలి, ఒక గంట మాట్లాడాలి అని సూచించడం సరైనది కాదు. మా బాధని, రాష్ట్ర ప్రజలకు తెలియజేయాలి. దయచేసి మాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి. Don't fix any time.

మిస్టర్ స్పీకర్ :- చంద్రబాబునాయుడు గారు అందుకే చెపుతున్నాను. బి.ఎ.సి. సమావేశానికి, ఫ్లోర్ లీడర్ల సమావేశానికి మిమ్మల్ని పిలిచినప్పుడు మీరు రండి. ఆ మీటింగ్‌లో నిర్ణయాలు తీసుకొందాము. We have decided to convert it as a 304. That's why I am telling you that you have to attend to the Floor Leaders' Meeting. మీరు నోటీస్ ఇవ్వలేకపోయినా I am waiving the rules and allowing 304 అని హౌజ్‌లో నిన్ననే చాలా క్లియర్‌గా చెప్పాను. టెక్నికాలిటీస్ ఎందుకు. బి.ఎ.సి. మిటింగ్‌కి పిలిచినప్పుడు రావాలి. అప్పుడు ఇవన్నీ సార్టవుట్ అవుతాయి. Somebody has to come with authority.

డా.ఎన్.జనార్ధనరెడ్డి :- బి.ఎ.సి.కి ముఖ్య మంత్రి గారు వచ్చారా?

MR. SPEAKER: Leader of the Opposition has to come because it is a matter where the main Opposition is agitating over the issue.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- తమరు సభని వాయిదా వేసినప్పుడు అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లను రమ్మని చెప్పారు. సమావేశానికి ఫ్లోర్ లీడర్లు రావచ్చు, లేక వారి ప్రతినిధులు రావచ్చు. కాంగ్రెస్ పార్టీ నుండి ముఖ్యమంత్రి గారు రాలేదు. రోశయ్య

గారు, నేను వచ్చాను. తెలుగుదేశం పార్టీ నుండి ప్రతిపక్షనాయకులు రాలేదు. దేవేందర్ గౌడు గారు వచ్చారు. అక్కడ అందరం కలిసి ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఒక అరగంట, గంట అటూ ఇటూ అయిన ఫర్వాలేదు చర్చిద్దామని నిర్ణయించుకొన్నాము. ఇప్పుడు ముఖ్యమంత్రి గారు చెప్పింది ఏమంటే, తాను నల్గొండ వెళ్లాల్సి ఉన్నందున మ.1.30ని.ల వరకు మాత్రమే సభలో ఉంటానని, వీలైనంత వరకు పాయింట్స్ మాట్లాడమని, వాటికి సంబంధించి ఏదైనా సమాచారం ఇవ్వాల్సివస్తే ఇస్తానని అన్నారు. పోయిన శుక్రవారము బి.ఎ.సి.లోతీసుకొన్న నిర్ణయాలను, వారి సభ్యులు కాలరాయడం జరిగిన విషయాన్ని ప్రతిపక్ష నాయకులు తెలుసుకోవాలి. మీకు ఎవరిమీదా నమ్మకం లేదు. మీ కుడి, ఎడమ కూర్చొన్న వారిపైనా నమ్మకం లేకపోతే ఎట్లా. ఇది సరైంది కాదు. ఫ్లోర్ లీడర్ల సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని గౌరవించాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. ఈ విషయంలో please take opinion of the Floor Leaders. అక్కడ తీసుకొన్న నిర్ణయం ప్రకారం, ఒకటి, రెండు గంటల పాటు డిస్కషన్ తీసుకున్నా అభ్యంతరం లేదు.

శ్రీఇ.దయాకరరావు :- అధ్యక్షా, మీరు ఒక గంటపాటు మాట్లాడడానికి మా పార్టీ వారికి అవకాశం ఇచ్చారు. కానీ మేము ఒప్పుకోలేదు. మా శాసనసభ్యుడు చనిపోయాడు. దీనిపై చర్చించాలి. ఎక్కువ సమయం కావాలని చెప్పాము. రఘువీరారెడ్డి గారి ఈ విధంగా మాట్లాడడం మంచిది కాదు. ముఖ్యమంత్రి గార్కి విజ్ఞప్తి చేసేదేమంటే, ఆయన ముందుగా పెట్టుకొన్న కార్యక్రమాన్ని పోస్టుపోన్ చేసుకోండి.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, ఈ సమావేశాలు ప్రారంభమైన నాటి నుండి చెపుతున్నాము. సోదర శాసనసభ్యుడు హత్యకు గురై చనిపోవడం చాలా బాధాకరమైన విషయం. వారి పార్టీ వారు ఎంతో బరువైన గుండెతో ఉన్నారు. కానీ, నోటీసు మాత్రం ఇవ్వలేకపోయారు. అయినా సరే మేము సిగ్నిటరీస్‌గా ఉన్నా, వారికి అవకాశం ఇవ్వాలని చెప్పాము. రవిగారు చనిపోవడానికి కల కారణమేమిటి? గతంలో ఉన్న ఆ రకమైన ముఠాతత్వ ధోరణి ఎంతవరకు పెరిగింది. దానిని ఎందుకు అణచివేయలేక పోయారు, ఇప్పటికైనా అణచివేయాలి కదా అన్న అంశాలను మెటీరియల్‌తో చర్చించాలి. భవిష్యత్తులో రాయలసీమకి సంబంధించి ఈ కిరాతకమైన పద్ధతి ఉండడానికి వీల్లేదు. ప్రజాస్వామ్యం బ్రతకాలి. బ్రతకకపోవడానికి కారణాలు చాలా ఉన్నాయి. మంత్రి వర్గ ఉపసంఘం, రాయలసీమలో ఫ్యాక్షన్ వాయిలెన్స్ పై సభా సంఘం వేయడం జరిగింది. ఆ నివేదికలు ఏమయ్యాయి? ఈ రోజు ఫ్లోర్ లీడర్ల సమావేశంలో దేవేందర్‌గౌడ్, రామకృష్ణుడు, దయాకరరావు గారు చెప్పారు. మూడు గంటల సమయం కావాలంటే మీరు ఒక గంట సమయం తీసుకోండని చెప్పారు. వెంకటరెడ్డి గారు,అక్బరుద్దీన్ గారు మనకు కేవలం అరగంట సమయమేనా అని అన్నారు. ప్రధానమైన ఇస్యూలు మాట్లాడాలని అన్నాము.

**ఉ. 11.20**

నేను దయచేసి కోరేది, ఇది రేపటికి ఫర్దర్‌గా కాకుండా, ఇందులో ముఖ్యమంత్రి గారి కొడుకు ఉన్నారా మరొకరు ఉన్నారా అనేది కాదు, మీరు వాయిదా తీర్మానం ఇచ్చారు. అభాసు పాలయ్యారు. ఈ రోజు వాస్తవాలు మాట్లాడాలి. దాని పరిష్కారం కనుగొని నేరస్తులను శిక్షిద్దాం . దానికి సంబంధించి మాట్లాడటం పోయి ఇదంతా ఎందుకండీ?

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, ఫ్లోర్ లీడర్స్ మీటింగ్‌లో చాలా స్పష్టంగా మనం మాట్లాడుకున్నాము. ఏదయినా ఉన్నటువంటి దానిని గురించి మాట్లాడటానికి మూడుగంటల సమయం ఇచ్చారు. పరిటాల రవి హత్యకు సంబంధించి, హత్య తర్వాత సంభవించిన పరిణామాలకు సంబంధించి దీనిపైన ప్రధాన ప్రతిపక్షానికి ఒక గంట సేపు , వాళ్లకు అరగంట, మిగిలిన వాళ్లకు అరగంట సేపు ఏదైనా 3 గంటలలో ఈ తీరు పైన చర్చ జరిగి, ఈ రోజు పూర్తి చేయాలనుకున్నాము. ఇది చాలా బాధాకరమైన సన్నివేశం. ఒక శాసనసభ్యుడు సభలో ఉండవలసిన వారు చనిపోవడం అందరికీ బాధాకరం. అధికార పార్టీ వారికి కూడా బి.ఎ.సిలో కూడా మేము కోరేము. వారు అంగీకరించారు దీనిని చర్చించడానికి. ఎట్టి పరిస్థితులలో చర్చ జరగకుండా

ఉండకూడదని చెప్పారు. అందువల్ల సభా సమయం వృధా కాకుండా ఉన్న వాస్తవ విషయాలు చెప్పడం ద్వారా హత్య జరిగిన దానికి గల కారణాలు వంటివి ఎంక్వయిరీలు జరుగుతున్నాయి. దాని పైన వివరంగా చర్చ జరిగితే మంచిదని బి.ఎ.సి.లో 304 ఇవ్వకపోయినా మీరు ఇస్తామని నిన్న చెప్పారు. ఈ రోజు చర్చ జరుగుతున్నది. అడ్డంకులు లేకుండా దీనిపైన వివరంగా చర్చ జరిగితే మంచిది. ఉన్న వాస్తవాలు చెప్పడం, అటు వైపు ఉన్న వాస్తవాలు చెప్పి చర్చించడం, భవిష్యత్తులో ఫ్యాక్షనిజానికి అంతం పలకడానికి చర్యలు తీసుకోవడం బాగుంటుందని మా వైపు నుంచి భావిస్తున్నామని తెలియజేస్తున్నాము.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : స్పీకర్ సర్. ఈ ముఠా నాయకత్వం, ఈ ఫ్యాక్షనిజం మీద మిత్రులు నరసింహయ్య గారు, వెంకట రెడ్డి గారు చెప్పారు. ఫ్యాక్షన్ ముఠా నాయకత్వం అంతం కావాలని చెప్పేరు. ఆ విధంగా మనసా వాచా కోరుతున్న వ్యక్తులం మేము. ఇంత దుర్మార్గమైనటువంటి ఫ్యాక్షన్ల మూలంగా వాళ్ల దుర్మార్గపు పనుల మూలంగా అక్కడ ఉన్నటువంటి జనాలకు నోరు లేకుండా వాళ్ల ప్రాథమిక హక్కులను కాల రాస్తూ ఆస్తి పాస్తులను సర్వ నాశనం చేస్తూ ఉన్నారు. ఈనాటికి కూడా అక్కడ వారికి నిజమైన స్వతంత్రం రాలేదు. ఇంకా చాలా ప్రాంతాలలో రాలేదు. ఒక్కొక్క గ్రామంలో పోతే ఓటు వేయడానికి కూడా హక్కు లేని వాతావరణాన్ని ముఠా నాయకులు సృష్టించారు. అలాంటి దుర్మార్గమైన సంస్కృతి పోవాలి. కనీసం పేద వర్గాలు మాట్లాడే హక్కు రావాలి. వాళ్లు మాట్లాడే విధంగా మెలిగే హక్కు రావాలని అనుకునే వ్యక్తులం మేము. అందుకోసం మేము మనసా వాచా ప్రయత్నం కూడా చేశాము. మేము నూటికి నూరు శాతం సక్సెస్ అయ్యామని చెప్పము. అయితే, అక్కడక్కడ ఉన్న కొన్ని పరిస్థితులలో దానిని సరి చేయడానికి మేము ప్రయత్నం చేశాము. దురదృష్టకరమైన పరిణామాలలో ఇప్పటికీ ఇంకా దానిని పెంచి పోషించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. వాటిని ఇంకా ప్రోత్సహించడానికి చేస్తున్న ప్రయత్నాలను ఎదుర్కోవాలని మేము అనుకుంటున్నాం. దయచేసి దానికి మీరు సహకరించాలని కోరుతున్నాము. మీమీద మేమేమీ అనడం లేదు. మాకు కమ్యూనిస్టు పార్టీ మీద అపారమైన నమ్మకం, విశ్వాసం, గౌరవం ఉంది. పేదల పక్షాన నిలబడే వారన్న చరిత్ర ఉంది. అది వాస్తవం. కాని ఈనాడు అక్కడ పరిస్థితి ఏ విధంగా ఉందో ఒకసారి మీరు వెళ్లి చూడండి. 1989, 94 సంవత్సరాల్లో జరిగిన పరిణామాల మీద మాతో బాటు మీరు కూడా వచ్చారు, ధర్నాలు చేశారు. అక్కడ అనంతపురంలో అటువంటి పరిస్థితులు జరిగాయి. కర్నూలు నుంచి ఒక మహిళ తన తండ్రిని బస్సులో ట్రీట్‌మెంటుకు తీసుకుపోతూ వుంటే, ఆ తండ్రిని కిటికీకి కట్టివేసి, అతని ముందే ఆమెను రేప్ చేసిన చరిత్ర ఉన్నటు వంటి ఆ మహా నాయకులు గురించి, ఈ రోజు మీరు సపోర్టు చేస్తారా అని నేను కమ్యూనిస్టు మిత్రులను అడుగుతున్నాను. ఆ రోజు ఒక ఆఫీసరు భార్యను ఎత్తుకు పోయిన సందర్భంలో కూడా మీరున్నారు. రాష్ట్రం అంతా ఇది ఎంత దుర్మార్గమని అని కోడై కూసింది. అటువంటి పరిస్థితులు ఆ రోజు అనంతపురంలో ఉన్నాయి. ఒకసారి మీరు నెమరు వేసుకోవాలని చెప్పి, మిత్రులను కోరుతున్నాను. బాలికల హాస్టలు నుండి దానిని మూయించిన వారు అమ్మాయిలను పంపించలేని పరిస్థితి, దౌర్భాగ్యం అనంతపురం జిల్లాలో ఉంది. ఆ రోజు ధర్నా చేస్తూవుంటే మీరు కూడా మాతో వచ్చారు. ధర్నాలు చేయలేదా? అక్కడ ధర్మవరంలో మహిళలు 6 గంటలు కొట్టిన తర్వాత తిరిగే పరిస్థితి లేదు. ఈ విషయమై మీరు ఆలోచించండి అని తెలియజేస్తున్నాను. ఆ దుర్మార్గాల పరిస్థితి మేము చెప్పడానికి ప్రయత్నం చేస్తూ వుంటే మాకు సపోర్టు చేయడానికి బదులు ఇదేదో మేము దుర్మార్గంగా మాట్లాడుతున్నామని చెప్పడం ఎంత వరకు సమంజస మని నేను మిత్రులు నరసింహయ్య గారిని అడుగుతున్నాను. You ask your Party people. ఎన్ని దుర్మార్గాలు చేశారు, ఎన్ని మాన భంగాలు చేశారు? ఏ విధంగా మానవ హక్కులను హరించి, రాక్షసులు లాగా ప్రవర్తించారో వాళ్లనా మీరు సపోర్టు చేసేది అని నేను అడుగదలుచుకున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, పాపం దేవేందర్ గౌడ్ గారు అంటే చాలా అనుభవం ఉన్నవారని, అపారమైన గౌరవం ఉండేది. కాని వారు ఆత్మాభిమానం అంతా ఇప్పటి దాకా నోటీసు ఇవ్వడానికి కూడా భయపడి, కనీసం ఆలోచన లేకుండా మాట్లాడటానికి కూడా మీరు సిగ్గు పడుతున్నవారు. మేము అడిగేది ఒకటే, అక్కడ ఉన్న ఈ ఫ్యాక్షన్స్‌కు సంబంధించి హౌస్ కమిటీ అక్కడకు వెళ్లినప్పుడు ఇక్కడ ఉన్నటువంవటి మంత్రులుగా ఉన్న వారు, ఇప్పుడు చని పోయిన వారు, ఇంకా పెద్దల

గురించి చర్చించాము. రికార్డులు ఉన్నాయి. తెప్పిస్తాము. ఆ రోజు గానీ, ఈ రోజు గానీ, ఏ రోజు గానీ ఈ ముఠా కక్షలకు సంబంధించి రాజకీయ రంగులు పూస్తున్నారు. రాజకీయంగా ఒకరు కాంగ్రెసు రంగు, ఒకరు తెలుగు దేశం రంగు పూస్తున్నారు. కిరాతకాలను పెంచి పోషించినటువంటి పెద్దలు మీరు , దాని మీద కనీసం మాట్లాడే హక్కు మీకు ఉందా? కమ్యూనిస్టులు పేదల పక్షాన నిలబడి పని చేస్తున్నారు. పేదల పక్షాన ఉంటారు. కానీ మీరు చెప్పిందే లెక్క, మీరు చేసేదే లెక్క అంటే ఎలా? మేము అడిగేది సభా సమయం గురించి . దీనిని ఈ చర్చను ఈ రోజు పూర్తి చేయమని అంటున్నాము. మీకు అంత ప్రేమ ముంచుకు వస్తే , మేము ఈ విషయాన్ని గురించి ఎప్పటినుంచో మొత్తుకుంటున్నాము. మీరు మా బొమ్మలు అవుపించాలని మీడియా కోసం రెండు రోజులు కొట్లాడారు. నిన్న జంతువుల గురించి పోట్లాడారు. ఒక్కటండీ, మాకు ు సభా సమయం వృధా అవుతున్నది అన్నదే మా ఆవేదన. మీరు దాని గురించి ఆలోచించాలి. ఒక విషయం చెబుతాను. ఒక ముసలామె పెరుగును ఎండపోసుకుని కూర్చున్నదట. ఆమె వద్దకు పోయి ఎందుకమ్మా అలా పెరుగును ఎండలో పోసావని అడిగారట. అలా అడిగిన వారిని ఆమె తిట్టడం ప్రారంభించింది. పెరుగును ఎందుకు ఎండబోశావని ఎవరు అడిగినా వారిని తిట్టాలన్నదే ఆమె ఉద్దేశ్యం . అలాగే ఇక్కడ వారికి ( తెలుగు దేశం పార్టీని ఉద్దేశించి ) కామెర్లు. కామెర్ల వారికి మొత్తం పచ్చగానే కనిపిస్తుంది. మేము ఏదో కాంగ్రెసును మోస్తున్నట్లు, వీరిని మోయనట్లుగా చేస్తున్నారు. మీరు అవతల నుంచి ఇవతలకు వచ్చారు. జనం రోసి మిమ్మల్ని అవతల నుంచి ఇవతలకు వేశారు. మీకు ఇంకా దాని గురించిన ఆలోచనే లేదు. మీ మైండ్ సెట్ మారలేదు. మీ విధానం మారలేదు. మత తత్త్వం పోకడలు పోలేదన్నదానిని గమనించమని చెప్పి కోరుతున్నాను.

( అధికార పక్షం నుంచి షేమ్ షేమ్ ...... అంతరాయం )

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, షేమ్ షేమ్ అని చెప్పి, సిగ్గుపడవలసింది మీరు. ★★*

MR. SPEAKER: All those words are expunged from the record. You have to be restraint.

దేవేందర్ గౌడ్ గారూ, మీకు నేను ఇష్యూ పైన చర్చించడానికి సరిపోయినంత సమయం ఇచ్చాను. సమయం ఇచ్చాను. ఈ చర్చ పూర్తి కావాలంటే రెండు పక్షాల వారూ రిస్ట్రైన్ కావాలి. ఒకరి మీద ఒకరు ఎలిగేషన్స్ చేసుకోవడం , ఈ విధమైన అన్ పార్లమెంటరీ పదాలను వాడటం చేయకూడదు. ఆ విధంగా ఎవరు అన్ పార్లమెంటరీ పదాలను వాడినా ఆ పదాలన్నీ కూడా తొలగించబడతాయి. మీరు దయ చేసి రిస్ట్రైన్ అయి ఉండండి. All those words are expunged from the record. ఒకరిపై ఇంకొకరు రెచ్చగొట్టుకునే విధంగా మాట్లాడకుండా సబ్జెక్ట్‌లోకి రండి. ఆ విధంగా మాట్లాడండి.

SRI T. DEVENDER GOUD: I have never used a single unparliamentary sentence. నేను ఒక్క అన్ పార్లమెంటరీ పదాన్ని కూడా వాడలేదు. నేను వారిని రెచ్చగొట్టే విధంగా మాట్లాడలేదు. సాఫీగా జరిగిన సంఘటనల గురించి చెబుతూ ఉంటే వాళ్లు ఏదో చాలా పెద్ద ఘన కార్యం చేసినట్లుగా మాట్లాడుతున్నారు. ★★ ఆ పది సార్లు చెబుతాను. మీ చరిత్రను తీయండి. ఇ మీ నాయకుల చరిత్రను తీయండి. ఇదే కమ్యూనిస్ట్ పార్టీ వారు ఏమి మాట్లాడారో, దివాకర రెడ్డి గురించి, రాజశేఖర రెడ్డి గురించి వారు ఏమి మాట్లాడారో రికార్డులతో సహా మీ ముందు పెడతాను . మీరు మమ్మల్ని మాట్లాడనీయండి . మమ్మల్ని మాట్లాడనీయకుండా చేయడం కోసం ఈ విధంగా చేయడం మంచిది కాదని చెబుతున్నాను.

---

* Expunged as order by the Chair.

ఉ.11.30 (అంతరాయం)

మిస్టర్ స్పీకర్: మీరు ఎలిగేషన్సు ఎవరిపైన వేయాలన్నా దాంట్లో ఒక పద్ధతి, రూలు, ప్రొసీజర్ వుంటుంది. Please take your seat. Let us get on to the subject. Issues which have been raised outside the House or newspaper cuttings will not form part of the proceedings which you are well versed with. Please get into the subject. మీరు కూర్చోండి. రెండవది ఇటు వైపు నుంచి కాని అటు వైపు నుంచి కాని మేము నోటీస్ ఇచ్చాము కాబట్టి మేము ఏది అంటే అది ఎలిగేషన్సు చేస్తాము అంటే in the name of notice, you cannot make allegations which are not based on facts. This is the rule applicable to everybody. I will not allow. These remarks are expunged. I ask the Members to maintain restraint.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, నేను మీతో సహకరించి మాట్లాడుతూ వాస్తవాలు చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నాము. ప్రతి సందర్భంలో అడ్డుకుని వాళ్ల పెద్ద ఘనకార్యం చేసినట్టుగా , ఇక్కడ మనుష్యులను చంపి రాజకీయ హత్యలు చేస్తూనే వుంటే నేను చెప్పకూడదా? వాళ్లను రాసి ఇవ్వమని చెప్పండి మేము మాట్లాడుతాము. అయ్యా చాలా మంచి హత్యలు చేస్తున్నారు అని పొగడమంటరా? మీకు చాలా బ్రహ్మాండమైన చరిత్ర ఉన్నది, నేను కాదు అయ్యా అనేది మీ రాజశేఖరరెడ్డిగారి గురించి మీ దివాకరరెడ్డిగారు ఇచ్చిన స్టే టమెంటు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: అందరు కూర్చోండి, ఇటు వైపు నుంచి అటు వైపు నుంచి కాని, ప్లీజ్ కూర్చోండి. I have expunged it. I have already given a direction. I have given a Ruling. It is applicable for all the Members in the House. I am not allowing you. Now Please take your seats. Devender Goud Garu, there are two issues which I would like to clarify. Kindly understand. I have expunged the words which are unparliamentary. The second thing is that when allegations are made, such allegations should be based on facts. Before making the allegations, the Member has to convince himself of the allegations he is making. Then only, he is supposed to make allegations. Either you give a notice or he gives a notice and say that I have given a notice and I want to make allegations which are not based on facts and figures, then these issues cannot be allowed. You have to understand the spirit of the Debate and ensure that peace prevails in those areas and such incidents do not recur. I also request the Members from both sides to maintain restraint while making allegations and counter allegations. Yes, you are definitely well within your limits to raise allegations. But the allegations should be based on facts. You have to convince yourself before making the allegations. Please come to the subject and we will try to find a solution to this problem. దయచేసి సభలో రిస్ట్రెన్ మెయిన్‌టైన్ చేయండి.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, నేను చెప్పదల్చుకున్నాను, నేను కాదు వాళ్ల మంత్రి వర్గ సభ్యుడు చెప్పిన దానిని నేను రిపీట్ చేశాను. నేను కొత్త విషయాలు చెప్పలేదు, వాళ్లకి ఏదో * ★★అనగానే ఆయనకు ఏదో చాలా కోపానికి వస్తున్నాడు. ★★అన్నది నేను కాదు మీ ఓన్, ఆయన మంత్రి వర్గ సభ్యులే, ★★ ఎన్ని దుర్మార్గాలు చేసింది, రాజశేఖరరెడ్డిగారి గురించి దివాకరరెడ్డిగారు మాట్లాడింది. మిగతా ఈయొక్క సభలో మాట్లాడిన విషయాలు కూడా నేను చెబుతున్నాను. నేను కొత్తగా బిరుదు ఇవ్వడం లేదు ఆయనకు, ఆల్‌రెడి ఉన్న చరిత్ర చెప్పదల్చుకున్నాను,

(INTERRUPTIONS)

MR.SPEAKER: This is not proper. All of you, I am appealing to the House, if you are all serious on the issue, please come to the subject. Otherwise, we will discuss an issue where a solution can be found so that such incidents will not recur. It is not the House to make allegations and counter allegations. I will not permit such type of Debate from both the sides. Everybody is directed to maintain and be restraint. Kindly understand and kindly support the Chair on this issue. This is not proper. There

* Expunged as order by the Chair.

are norms. There are ways of making allegations. But this is not proper. I will not allow such issues. Please take your seats.

(INTERRUPTIONS)

I am again saying. The whole issue is being telecast live. Please listen to me. Anything unparliamentary will be expunged from the records. But on the Television it goes on to the media. I request Devender Goud to kindly maintain restraint and please come to the point.

(INTERRUPTIONS)

MR.SPEAKER: I do not have to keep telling. Take your seats. It is not all the time. I have made it very clear. Devender Goud Garu, everybody take your seat now.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: వెంకటరావుగారు మీరు కూర్చోండి.

(అంతరాయం)

నేను చెబుతూనే ఉన్నాను, మీరు మాట్లాడుతూనే ఉన్నారు అందుకే చెబుతూనే పోతున్నాను. ఈ సమస్య పరిష్కారం కావాలనే ఎలిగేషన్సు చేస్తూ వుంటే again and also once again, I am appealing to all the Members. Every Member should be sensitive to the appeal from the Chair. You have to understand. What I am trying to say, what I am trying to convey is that allegations based on Paper report and based on some comment made by some Member outside the House or on some occasion that cannot be quoted as a reference and spoken here.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, చైర్ పైన గౌరవం వున్నది. సభా సాంప్రదాయల పైన గౌరవం వున్నది. అందుకే మొట్టమొదట నుంచి సహకరిస్తూ వచ్చాము. ఈ యొక్క శాసన సభ ఇక్కడ మీట్ కాక ముందే రాష్ట్రంలో హత్య జరిగింది, చాల గొడవులు జరిగాయి, బందులు జరిగాయి, అనేక విషయాలపై టెన్షన్సు వచ్చాయి. మేము శాసన సభ మొదటి రోజునే ప్రస్తావించవలసిన అంశం . కా ని ఆ రోజు గవర్నర్‌గారి అడ్రస్ వున్నది. న్యాయంగా మా పార్టీలో మా దగ్గర అందోళన ఇంత చేశాము, గవర్నర్‌గారి దృష్టికి తీసుకొని వెళ్లాము. గవర్నర్‌గారి ప్రసంగాన్ని మనం ఖచ్చితంగా అడ్డుకోవాలనట్టు ఒక అభిప్రాయం ఉన్నా మేము వద్దు అన్నాము. సాంప్రదాయం ప్రకారంగానే మనం గౌరవం ఇవ్వాలి, వాళ్లు చేసినట్టుగా మనం చేయకూడదని చెప్పి మేముఅంతా రిస్ట్రైన్‌గా ఉన్నాము. రెండవ రోజున సంతాప తీర్మానం పెట్టడం, మనిషిని చంపి సంతాప సభ మీ రాజశేఖరరెడ్డిగారు పెడితే మేము కామ్‌గా బాధతో ఆ రోజు ఉన్నాము. మా పార్టీ యొక్క సభ్యుడికి సంతాప సభ జరుగుతున్నప్పుడు సభా గౌరవాన్ని ఉంచుదాము. వాళ్ల అదృష్టమో మా దురదృష్టమో ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నా మనం ముఖ్యమంత్రి అనే పదవికి మనం గౌరవించాలనే ఉద్దేశ్యంతో ఉన్నాము. ఒక మనిషిని చంపినాడని చెప్పి ఆయన సొంత కొడుకు పేరు ఎఫ్ఐఆర్‌లో ఉన్నా మేము రిస్ట్రైగా ఉన్నాము. మనం అర్థం చేసుకోవాలి. ఈ సాంప్రదాయాలను మేము గౌరవిస్తున్నాము. ఇది కూడా ముందు దృష్టిలో పెట్టుకోకుండా ఏదో రకంగా మిమ్ములను, దీనిని అడ్డుకోవాలని బయటకు పోతే గొంతులు కోస్తావున్నారు. ఇక్కడ మాట్లాడకుండా ఏదో జరిగిపోతుందని గొంతులు నొక్కివేస్తూవుంటే ఇది ఎంతవరకు సమంజసం .

(అంతరాయం)

ఉ.11.40

MR. SPEAKER: You are aware of all these Parliamentary ethics and etiquette's. Kindly stick to this regulation and ensure that the House runs in a proper form so that a solution can be found to the problem. Members are well versed with the Rules. Any person who is not present in this House, any Member who is not present in this House or who is not a Member of this House and who cannot defend

himself in the House, such a person's name should not be mentioned as per the Parliamentary practices.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: స్పీకర్‌సర్, నన్ను మాట్లాడటానికి ఎలౌచేస్తే నేను తొందరగా ముగిస్తాను. Please allow me to talk. ఉన్న వాస్తవాలే చెబుతున్నాను, క్రొత్త విషయాలు చెప్పటంలేదు.

MR. SPEAKER: I want you to continue talking.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: సర్, వీరు ఈరోజు ఇంత దౌర్జన్యం చేస్తున్నారు. ఇది సబబా? మా పార్టీ శాసనసభ్యుడు పరిటాల రవిగారిని ఈ ప్రభుత్వం రాగానే ఒక పద్ధతి ప్రకారం ఎట్టి పరిస్థితుల్లో తుదముట్టించాలనే ఉద్దేశ్యంతో హత్యచేయటం జరిగింది. చాలామందిపైన ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆవిధంగా వారిపైన ఒక పద్ధతి ప్రకారం ప్లాన్‌చేశారు. ఒక అధికారిని, మీనాను పోస్ట్ చేస్తుంటే మేము ఇమ్మీడియెట్‌గా వద్దన్నాము. అతనికి గతంలో కొంత చరిత్ర ఉన్నది. ప్రభుత్వాలు ఉంటాయి. గవర్నమెంట్‌లో ఉన్నప్పుడు are you able to satisfy every one? ఛీఫ్ మినిష్టర్‌గారు, హోంమినిష్టర్‌గారు, మిగతా మినిష్టర్స్ ఉన్నారు. ప్రతిఒక్కరినీ శాటిస్‌ఫై చేయగలమా? నాలుగు, అయిదు మంచి పోస్టింగ్స్ ఉంటాయి. నాకు అదే పోస్టింగ్ కావాలి, అక్కడే కావాలని చాలామందికి చాలారకాలైన ఆశలు ఉంటాయి. అందరికీ మనం చేయలేము. కొంత ఎఫిషియెన్సీనిబట్టి, Government of the day, ఆ రోజు ఆ వ్యక్తులను అక్కడ పోస్ట్ చేయటం కరెక్ట్ అనుకున్నప్పుడు మనం పోస్ట్ చేసుకుంటాము. ఆవిధంగా పోస్టింగ్ రానివారికి ప్రభుత్వం మాకు వ్యతిరేకమనో లేక మరో అభిప్రాయమో ఉంటుంది. మేము అదే విషయం వారికి చెప్పాము. మీనా అనే వ్యక్తిని అక్కడ పోస్ట్ చేయవద్దని చెప్పాము. ప్రత్యేకంగా ఛూజ్‌చేసుకుని, మేజర్ అపోజిషన్ ఒక ఇస్యూ మీ దృష్టికి తీసుకువచ్చినప్పటికీ వినకుండా పోస్ట్‌చేశారు. అతనికంటే గొప్ప వ్యక్తి మీకు లేరా? ఐ.జి. స్థాయి అధికారులు మీకు కరువయ్యారా? మీకు నిజంగా చిత్తశుద్ధి ఉన్నట్లయితే కాంట్రవర్సీలోకి ఎందుకుపోవాలనే ఆలోచన ఉండాలి కదా? కాంట్రవర్షియల్ పర్సన్‌ను ఎందుకు అక్కడ పోస్ట్ చేయాలనే ఆలోచన ఉండాలి కదా? తీసుకెళ్లి అక్కడ వేశారు. అక్కడనుండి ప్లాన్‌చేయటం మొదలుపెట్టారు. అతను వెళ్లిన ఫస్ట్ డే నుండి చేసిన ప్లాన్ పరిటాల రవి ఎక్కడ ఉంటారు, ఏవిధంగా ఉంటారు, అతనికి ఎవరు మిత్రులు, ఎవరు శత్రువులు ఆరాతీశారు. రక్షణ కల్పించవలసిన వ్యక్తులు చేసిన కార్యక్రమాలు ఈవిధంగా ఉంటాయా అనేది మీరు ఆలోచనచేయాలి. These are all planned murders. All of you people ప్లాన్‌చేసి ఏవిధంగా మర్డర్‌చేయాలి, అవకాశం కోసం వెయిట్‌చేస్తూ, పులివెందులనుండి అబ్జర్వ్‌చేయటానికి, ఆ తరువాత అతని ఇంటిమీద దాడిచేయించి, ఆ ఇంటిలో ఏ ఆయుధాలు లేవనిచెప్పే ఒక మెసేజ్ పంపించటానికి ఆవిధంగా దాడి చేయించారు. ఎక్కడపడితే అక్కడ వాహనాలన్నీ చెక్‌చేయటంద్వారా ఇతనివద్ద ఏవీలేవు, కనుక మీరు ఎప్పుడైనా దాడి చేయవచ్చుననే సందేశం ఇచ్చారు. మీరు ఇచ్చిన గన్‌మెన్స్ ఎటువంటివారు? మనిషికి ప్రమాదం ఉన్నదని తెలిసినప్పటికీ గన్‌మెన్స్‌ను మార్చి ఏమాత్రం కూడా రెసిస్ట్‌చేయని వ్యక్తులను తీసుకువచ్చి ఆనాడు పెట్టించారు. పద్ధతి ప్రకారం పార్టీ ఆఫీసులో మీటింగ్ జరుగుతోంది. ఒక రాజకీయపార్టీ వందలాదిమందితో మీటింగ్ పెట్టుకున్న ఆనాడు దాడిచేయాలంటే ఎవరికైనా ఎంత ధైర్యం కావాలి? అక్కడకు వచ్చిన ఎమ్.ఎల్.ఎ.లకు, మిగిలినవారికి రక్షణ ఉన్న గన్‌మెన్లు సుమారు 20 మంది దాకా ఉన్నచోట ఒక మనిషివచ్చి సునాయాసంగా నలుగురు, అయిదుగురిని తీసుకువచ్చి కాల్చేసి హాయిగా నడుచుకుంటూ వెళ్లిపోయారు. వీరికి ఎంత ధైర్యం ఉండాలి? ఏవిధమైన సపోర్ట్‌లేనట్లయితే ఈ కార్యక్రమం ఎట్లా జరుగుతుందనేది ఆలోచనచేయాలి. ఆ తరువాత ఏ డ్రామా జరిగిందో మీరు ఆలోచనచేయాలి. మర్డర్ జరిగిన తరువాత ఎన్నో సంఘటనలను మనం చూశాము. ఇక్కడ ఉన్న శాసనసభ్యులకు కూడా తెలుసు. ఏదైనా ఒక మర్డర్ జరిగితే దోషులను పట్టుకోవటానికి ఇమ్మీడియెట్‌గా పోలీసులు చేయవలసిన కార్యక్రమం ఏమిటి? Immediately, they must cordon the entire area. అక్కడ ఒక ఇంపార్టెంట్ మీటింగ్ జరుగుతోంది. జిల్లా హెడ్‌క్వార్టర్‌లో ఒక ఇంపార్టెంట్ పొలిటికల్‌పార్టీ మీటింగ్ జరుగుతున్న సందర్భంగా చాలామంది ముఖ్యమైన వ్యక్తులు అటెండ్ అవుతున్నప్పుడు పోలీసులు ఏమిచేస్తారు? They will take care of that area. ఆ ప్రాంతం జాగ్రత్తగా చూసుకుంటారు. ఆ ప్రాంతంలో ఎవరెవరు ఉన్నారో చూసుకుంటారు. కాని

వారు ఆరోజు ఏమిచేశారు? మర్డర్‌చేసి హాయిగా నడుచుకుంటూపోతుంటే మీవారు ఒక్కరైనా రెసిస్ట్‌చేసిన సందర్భం ఉన్నదా అని అడుగుతున్నాను. Is it the way? పోలీసులు ప్లాన్‌చేయకుండా, మీవారియొక్క కనుసన్నలలో నడవకుండా ఉన్నట్లయితే ఇదెట్లా సాధ్యమౌతుందని తెలియచేస్తున్నాను. ఇక ఆ తరువాత డ్రామాచూడాలి. మర్డర్ జరిగిన తరువాత ఎప్పుడైనా నేరస్తులను పట్టుకోవటానికి పోలీసులు నానా ఇబ్బందులుపడతారు. ఇక్కడ విచిత్రం ఏమిటోగాని ఒకరువచ్చి నేను చంపాను, నా పేరు వ్రాసుకోండని అంటారు, ఇంకొకరు వచ్చి లేదు, నేను చంపాను అంటాడు, మరొకరైతే నేను బ్రహ్మాండంగా కళ్లల్లోకి చూస్తూ కళ్లల్లోనే కాల్చానని చెప్పి ఇంటర్వ్యూలు ఇస్తూ ఉంటారు. ఈ ప్రభుత్వంలో, * ★★టి.వి.-9 యొక్క ఇంటర్వ్యూలో కూడా..............

MR. SPEAKER: These words are expunged. You have to see the words you are using in the course of your speech. Please maintain restraint.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: మొద్దు శ్రీను అనే వ్యక్తి టి.వి.-9ను ఇంటర్వ్యూకు పిలుస్తారు. ఒక టెలివిజన్‌ను పిలిపించి ఆయన ఇంటర్వ్యూ ఇస్తారు. ఆ ఇంటర్వ్యూలో నేనే చంపాను, ఈవిధంగా చంపాను, కళ్లల్లోకి చూసుకుంటూ చంపాను అని చెప్పుకుంటూ ఇంకా ఇద్దరిని చంపుతాను, చంద్రబాబునాయుడుగారిని నక్సలైట్స్ చంపలేకపోయారుగాని నాకు అప్పచెబితే నేను సునాయాసంగా చంపేస్తానని మాట్లాడుతుంటె ఈ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఎక్కడకు పోతుంది? ఏమి జరుగుతుంది? ★★

MR. SPEAKER: Will you continue like this? Is this proper? Do you subscribe to that opinion? What is this? It is not proper. No, I am sorry. I am expunging such remarks. It is not proper. You are a senior Member. Your Debate should ensure proper order in the House. In spite of that, you want to go ahead.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: సర్, టైమ్ అండ్ ఎగైన్ చెబుతున్నాము. పరిటాల రవిగారు చనిపోవటం అనేది, హత్యగావింపబడటం అనేది చాలా దురదృష్టకరమైన సంఘటన. దానిని తీవ్రంగా ఖండిస్తున్నాను. దానికి సంబంధించి నీతినిజాయితీగా ఉన్నాము కాబట్టే సి.బి.ఐ. ఎంక్వైరీ 24 గంటలలోపు వేశామనేది మరచిపోయారా? సి.బి.ఐ. విచారణలో ఎవరు దోషులని తేలినప్పటికీ కఠినాతి కఠినంగా చర్యలు తీసుకోవాలని మేమే ఇనిషియేట్ చేస్తున్నాము. కాని గౌరవ దేవేందర్‌గౌడ్‌గారు మాట్లాడుతున్న తీరు చూస్తే పూర్తిగా సబ్జెక్ట్ లేదేమో అని నాకు అన్పిస్తోంది. అందుకోసమే టైమ్ అండ్ ఎగైన్ ముఖ్యమంత్రిగారిని ప్రొవోక్‌చేస్తూ ★★ అని అంటున్నారు. నేను ఒక్క విషయం అడుగుతున్నాను. ముఖ్యమంత్రిగారు ఈ 9 నెలల్లో అయ్యారా లేకపోతే ముందునుండి ఉన్నారా? ముందునుండీ ఉన్నట్లయితే మీరు గవర్నమెంట్‌లో 9 సంవత్సరాలు ఉన్నారు. మీరు హోంమినిష్టర్‌గా ఉన్నరు. ఈ ప్రపంచంలోనే చాలా శక్తివంతమైన ముఖ్యమంత్రి అని అన్పించుకున్న ఈనాటి ప్రతిపక్ష నాయకులు ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్నారు. అటువంటప్పుడు ఆరోజు మీరు ఎందుకు చర్యలు తీసుకోలేకపోయారు? రాజ్యాంగబద్ధంగా మీరు వైఫల్యం చెందారని ఒప్పుకుంటున్నారా? లేనట్లయితే చేతకానివారమని ఒప్పుకుంటున్నారా? అన్ని రోజులు ప్రభుత్వం మీ చేతుల్లో ఉన్నప్పటికీ ఒక్క చిన్న విషయంలో కూడా మీరు అతనిని నేరస్తుడని, ఈ తప్పిదం చేశాడంటూ ఒక్క తప్పు కూడా మీరు నిరూపించలేకపోయారు. చివరకు ఇదే శాసనసభలో ముఖ్యమంత్రిగారి కొడుకు మీద సూట్‌కేసు బాంబు అంటూ మీరే ఆ రోజు మీ ప్రభుత్వంమీదే వాయిదా తీర్మానం ఇచ్చుకున్నారు. మీ పరిస్థితి ఆరోజు ఏమైనది? అభాసుపాలైన విషయాన్ని మరచిపోయారా? టైమ్ అండ్ ఎగైన్ ఎందుకు అంటున్నారు? మీకున్న భయాందోళనల్లా, మామ కుర్చీ లాగి సిగ్గూ, ఎగ్గూ లేకుండా ఆరోజు మీరు అధికారం తీసుకున్నారు. ఆలీబాబా 40 దొంగల మాదిరిగా అధికారం పంచుకున్నారు. ఇతను ఒక ప్రజానాయకుడు. ఎన్.టి. రామారావుగారి తరువాత ప్రజానాయకుడు రాజశేఖరరెడ్డిగారే.

(అంతరాయం)

---

* Expunged as order by the Chair.

MR. SPEAKER: Members should be aware that whenever they address the Chief Minister and the Leader of the Opposition, some restraint should be maintained.

శ్రీ పి. శశిధర్ రెడ్డి(మెదక్): అధ్యక్షా, అధ్యక్షా, ఇది సహకార శాఖ మంత్రిగారికి సంబంధించిన అంశం . గత నాలుగు సంవత్సరాలుగా రాష్ట్రంలో కరువు విలయ తాండవం చేస్తున్న పరిస్థితుల్లో సహకార బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకున్న రైతుల ముక్కు పిండి వారికి సంబంధించిన భూములు, ట్రాక్టర్స్ ఆక్షన్ చేయడం ద్వారా డబ్బు వసూలు చేస్తున్నారు. వన్ టైమ్ సెటిల్‌మెంట్ కాలపరిమితిని పొడిగించి, రైతులు సొమ్ము యిన్‌స్టాల్‌మెంట్స్ ద్వారా చెల్లించడానికి 2006 సంవత్సరం దాకా టైమ్ పొడిగించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: నోట్ చేసుకున్నాను. తగు చర్యలు చేపడతాము.

ఉ.11.50

శ్రీ టి. దేవేందర్ గౌడ్: స్పీకర్ సర్, మైకులు విరగ్గొట్టారు చూడండి.

( తెలుగు దేశంసభ్యుల నుంచి అంతరాయం )

MR. SPEAKER: These are all practices. Repeatedly I am telling you that if you have got any allegations you are definitely free to make. You are throwing the House into pandemonium. It is not good. When you address the House especially the Leader of the House and the Leader of the Opposition you have to exercise restraint. Please take your seats. Anything un-parliamentary is expunged.

( కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం )

మిస్టర్ స్పీకర్: ఇక్కడ మీరు హెడ్ ఫోన్స్ విరగ్గొట్టినా లేక మై క్రో ఫోన్స్ విరగ్గొట్టినా I will charge from the Member whoever is responsible. Please take your seats.

(మళ్ళీ అంతరాయం )

శ్రీ టి. దేవేందర్ గౌడ్: స్పీకర్ సర్, మీరూ చూస్తున్నారు కదా! కాంగ్రెస్ పార్టీ యొక్క సభ్యులు మైకులు విరగ్గొట్టి విసిరేస్తున్నారు. దానితో మా తలలు పగలగొడతారా? ఇదేనా పద్ధతి? మా సభ్యుడు చనిపోయాడని సభలో డిబేట్ పెడితే ఇక్కడ మాట్లాడ నివ్వకుండా మమ్మల్ని అడ్డుకుంటున్నారు. బయట నేమో గొంతులు కోస్తున్నారు. ఇక్కడేమో గొంతులు నొక్కేస్తున్నారు. ఇదేం పద్ధతండీ?

MR. SPEAKER: Please resume your seats. Any mike or any headphone is broken it will be charged to the Member. Devender Goud garu.

(అంతరాయం )

శ్రీ టి. దేవేందర్ గౌడ్: (కాంగ్రెస్ సభ్యుల నుద్దేశించి )నిన్న ఒక చిన్న వర్డ్ అన్నందుకు మొత్తం పది రోజులు సస్పెండ్ చేసి మమ్మల్ని బయటకు పంపించారు. ఇప్పుడేమో మా శాసనసభ్యుని హత్య గురించి మాట్లాడుతుంటే మైకులు పగల గొట్టి మా పై విసిరేసి మా తలలు పగలగొట్టాలని చూస్తున్నారు. వాళ్లు విసిరేసిన మైకు పొరపాటున పెద్దాయన చెంగారెడ్డి గారి తలకు తగిలింది. చూడండి.... ఆయన తల పట్టుకు చూసుకుంటున్నారు. తలకు దెబ్బ తగిలి ఎంత బాధపడుతున్నారో చూడండి .......దీనికి సిగ్గుపడాలి మీరంతా......

(అంతరాయం )

అధ్యక్షా, మా శాసన సభ్యుడిని చంపడానికి ఒక పద్ధతి ప్రకారం ప్రయత్నం చేశారు. మర్డర్ అయిన తరువాత కూడా జరిగిన పరిణామాలు ఒక్కసారి ఆలోచించండి. రఘు వీరా రెడ్డి గారు మా ప్రభుత్వం చాలా సిన్సియర్‌గా వుంది కాబట్టి ఈ విషయంలో మేము సీ బీ ఐ ఎంక్వయిరీ వేసి కేసును వాళ్లకు హేండోవర్ చేశామని చెబుతున్నారు. కాని కేసును సీ బీ ఐ కి ఇవ్వకముందు మీరేం చేశారు? ఒక ఇంపార్టెంట్ మరియు సెన్సేషనల్ మర్డర్ జరిగినప్పుడు చేయవలసిన కార్యక్రమాలేమిటో ఒక్కసారి ఆలోచించండి. ఈ కేసుకు సంబంధించి క్రిమినల్స్ బయటకు వచ్చి ఈ హత్యలు మేమే చేశామని చెబుతున్నారు. ఇంకొకరేమో నక్సలైట్లు చంద్రబాబు నాయుడుని చంపాలనుకుని చంపలేకపోయారు కాని ఆ పని మాకు అప్పజెప్పి ఉంటే మా తడాక చూపించి ఉండే వాళ్లమని, ఇంకా మరో ఇద్దరిని చంపి మేము పోలీసులకు లొంగిపోవాలనుకున్నామని టీ వీ ఛానల్స్‌కు ఇంటర్వ్యూలు ఇవ్వడం..... ఇవన్నీచూస్తే ఈ కేసులో ప్రభుత్వం ఏమి చెయ్యదలచుకుందో అర్థం అవుతుంది. ఈ కేసును సి.బి.ఐకి ఇవ్వక ముందు దోషులను పట్టుకోడానికి ఏమైనా ప్రయత్నం చేశారా?అసలు ఎఫ్.ఐ.ఆర్‌లో పేర్లు నమోదు చేయబడి వున్న వ్యక్తులను కనీసం క్వశ్చన్ చేశారాఅని అడుగుతున్నాను. He is challenging the whole system. It is not a small thing. This story is not going to end here.ఈ వ్యవస్థను ఛాలెంజ్ చేస్తున్నారు. ఇది మొత్తం కూడా బాంబే మాఫియా గ్యాంగ్స్ వల్ల జరిగింది. ఇది ఇప్పుడే మొదలయ్యింది. ఇంకా ఎక్కువ అవుతుంది. ఈ మాఫియాను ఉపయోగించి వారి ఇష్టం వచ్చిన వారిని చంపడానికి ఈ బాంబే మాఫియాను వాడబోతున్నారు. ఇది అల్‌రెడీ స్టార్ట్ అయ్యింది. భవిష్యత్తులో ఇంకా జరగబోతుంది. ఈ కేసు ఇన్వెస్టిగేషన్‌లో జరిగిన పరిణామాలు, మీ బిహేవియర్ దోషులకు ఇన్‌డైరెక్ట్‌గా ప్రోత్సాహం కలిగించే విధంగా ఉన్నాయి. ఇది ఇన్‌డైరెక్ట్‌గా మీరు ఇచ్చే సందేశమా అని అడగదలచుకున్నాను. కేసును సి.బి.ఐకి అప్పచెప్పడానికిముందుఒక సిటింగ్ ఎమ్మెల్యే హత్య జరిగినప్పటికీ ఏ మాత్రం ఇన్‌వెస్టిగేషన్ చెయ్యకుండా సి.బి.ఐకి అప్పగించామని చేతులు కడుక్కునే ప్రయత్నం చేస్తున్నారు. ఒక సిట్టింగ్ ఎం.ఎల్.ఏ హత్య జరిగి ఎంటైర్ స్టేట్ అట్టుడికిపోతుంటే సి.బి.ఐ. కి కేసును అప్పగించేంతవరకు ఎలాంటి ఇన్‌వెస్టిగేషన్ చెయ్యకుండా ఉండడమే కాకుండా ఈ కేసులో ఉన్న ఎవిడెన్సులను తొలగించడానికి ప్రయత్నం చేసారు. మీ బిహేవియర్ చూస్తే కేసును ఇన్‌వెస్టిగేషన్ చెయ్యడానికి ఏ మాత్రం శ్రద్ధ చూపకుండా ఒక పద్ధతి ప్రకారం వ్యవహరించారు. ఇందులో దోషులు వాళ్లంతట వాళ్లే లొంగిపోవడం, వాళ్లను జైళ్లలో పెట్టడం చూస్తుంటే ఇవన్నీ ఒక ప్లాన్‌తో చేసినట్లుగా కనబడుతున్నది. ఈరోజు మేము చాలా మంచి అడ్మినిస్ట్రేషన్ ఇస్తున్నామని, మంచి శాంతిభద్రతల పరిస్థితి నెలకొల్పుతున్నామని చెప్పడం ఎవరిని నమ్మించడానికి అని అడగదలచుకున్నాను. ఈ మొత్తం వ్యవహారాన్ని నిష్పక్షపాతంగా ఎంక్వయిరీ చేయించవలసిన అవసరముందని కోరుతున్నాను. ఇందుకు సి.బి.ఐ ఎంక్వయిరీ ఏమాత్రం సరిపోదు. కాబట్టి ఒక సుప్రీం కోర్టు జడ్జితో ఎంక్వయిరీ చేయించాలి. ఒక ★★ నేతృత్వంలో ఉన్న ప్రభుత్వంలో ఈ కేసుకు ఏ మాత్రం న్యాయం జరగదు. ఎందుకంటే, ఇందులో పెద్ద వాళ్లు ఇన్‌వాల్వ్ అయి ఉన్నారు. ఒకరేమో ముఖ్యమంత్రి గారి కొడుకు. మరొకరు మంత్రి వర్గ సభ్యులు దివాకర్ రెడ్డి గారు. కాబట్టి ఒక ★★ నేతృత్వంలో ఉన్న ఈ ప్రభుత్వంలో ఈ కేసును మీరు సి.బి.ఐకి అప్పగించినంత మాత్రాన సరిపోదు. ఖచ్చితంగా దీనిని సుప్రీంకోర్టు జడ్జితో ఎంక్వయిరీ చేయించాలని కోరుతున్నాను. అదే విధంగా దివాకర్ రెడ్డి గారిని మంత్రి వర్గం నుండి డిస్‌మిస్ చెయ్యాలని డిమాండ్ చేస్తున్నాను. ఈ కేసులో ఐ.జి మీనా యొక్క సహకారం అడుగడుగునా తీసుకుంటున్నారు కాబట్టి అతనిని ఇమ్మీడియేట్ గా సస్పెండ్ చెయ్యాలని డిమాండ్ చేస్తున్నాను.

(అంతరాయం)

•శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి: అధ్యక్షా, పరిటాల రవీంద్ర గారి హత్యకు సంబంధించి ........

శ్రీ టి. దేవేందర్ గౌడ్: స్పీకర్ సర్, మా పార్టీ తరఫున ఇంకా మాట్లాడే వారున్నారు. వారు మాట్లాడిన తరువాత అవతలి పార్టీ వారికి అవకాశమివ్వండి..........

---

• An asterisk before the name indicates confirmation by the Member.

మిస్టర్ స్పీకర్: దీనిపై ముందుగా మీ పార్టీ వారే మాట్లాడారు. తరువాత ఇటువైపు నుండి మాట్లాడవలసి ఉంది. అటు తరువాత మిగతా పార్టీల వారు మాట్లాడుతారు. ఇప్పుడే మీరు చెప్పారు కదా, నాకు ప్రొసీజర్స్ అన్నీ తెలుసుని. మీరు ఒక గంట ఇరవై నిమిషాలు మాట్లాడారు, మీరు మాట్లాడిన తరువాత ఇటువైపు వారు మాట్లాడుతారు. తరువాత మిగతా వారు మాట్లాడుతారు. The subject is the property of the House. Every Member is entitled to participate in the debate. They are also signatories and I have to allow them. I have to allow them. The time taken by you is one hour and twenty minutes. The Leader of the Opposition will get opportunity. Under clarifications he will definitely get opportunity.

మ.12.00

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డిః ఏదైతే పరిటాల రవిగారి హత్య జరిగిందో దాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం . దోషులను ఖచ్చితంగా శిక్షించవలసిన బాధ్యత ప్రభుత్వం పైన వుంది. వారిని ఖచ్చితంగా శిక్షించాలని కోరుతున్నాను. ఒకసారి గమనించవలసిందేమంటే, పరిటాల రవి గారికి ప్రభుత్వం పది మంది గన్‌మెన్లను ఇచ్చింది. ఆరోజు హత్య జరిగిన స్పాట్‌లో ఎంఎల్ఏలు, ఎక్స్ ఎంఎల్ఏలు, పది ఇరభై మంది గన్‌మెన్లు ఉన్నారు. అంతేగాకుండా ఆయనకు 50మందితో సొంత రక్షణ ఎప్పుడూ వుంటుంది. పరిటాల రవీంద్రగారు సొంతంగా బుల్లెట్ ప్రూఫ్ కారు పెట్టుకున్నారు. ఆయనకు బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ కూడా వుంది. ఆయన ఇల్లు చూస్తే అది ఒక పెద్ద కోటలా ఉంటుంది. ప్రతిచోటా ప్రొటెక్షన్ పెట్టు కున్నారు . అన్నిటికంటె ముఖ్యంగా తెలుగుదేశం నాయకులు 26 వ తేదీ హత్య కావించబడుతుందని చెప్పారు, అది పరిటాల రవీంద్రగారికి చెప్పారా? 200 మంది పార్టీ కార్యకర్తలు ఆఫీసులో వుంటే బయటివారు ఆ ఆఫీసులోకి వచ్చి ఎలా కాల్చగలిగారు? ఎంతోమంది తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలుండే తెలుగుదేశం ఆఫీసులోకి కొత్తవారు ఎవరైనా వస్తే వారిని ఎందుకు ఐడెంటిఫై చేయలేకపోయారు? వాళ్లు ఏవిధంగా లోపలికి వచ్చి వెనక నుంచి కాల్చగలిగారు? దీనిపై పోలీసు ఇన్వెస్టిగేషన్ చేయవలసిన అవసరం ఖచ్చితంగా వుంది. ప్రభుత్వం తన సిన్సియారిటీతో ఈ మర్డర్ జరిగిన మరుసటి రోజే కేసును సిబిఐ కు అప్పజెప్పడం జరిగింది. దాంతోబాటు జుడీషియల్ ఎంక్వైరీ కూడా ఆర్డరు చేశారు. సిబిఐ, జుడీషియల్ ఎంక్వైరీలో వాస్తవాలు బయటకు రావలసి వుంది. ఖచ్చితంగా దోషులను ప్రాసిక్యూట్ చేసి వారికి శిక్ష పడేలా చేయాలి. ఈ విషయంపై వాళ్లు(తెలుగుదేశం) పుస్తకాలు అచ్చు వేయించుకుని ఢిల్లీకి పోయి ప్రెసిడెంటు గార్కి, ప్రైమ్ మినిస్టర్‌గార్కి, లోక్‌సభ స్పీకర్‌గార్కి రెప్రజెంట్ చేశారు. శాసనసభ సమావేశాల మొదటి రోజునే వీళ్లు పరిటాల రవి హత్య విషయాన్ని లేవనెత్తుతారని మేము అనుకున్నాం, కాని ఏడెనిమిది రోజుల తర్వాత రెయిజ్ చేస్తున్నారు. మీరెందుకు మొదటి రోజే ఈ విషయాన్ని లేవనెత్తలేకపోయారు? పరిటాల రవీంద్ర గారి మీద, ఆయన ప్రాణాలపై చూపుతున్న ప్రేమ ఇదేనా? ఎందుకు ఇన్ని రోజుల తర్వాత ఆయన హత్య విషయాన్ని చర్చకు తీసుకొస్తున్నారు? దీన్ని ప్రజలు ఆలోచించవలసిన అవసరం ఖచ్చితంగా వుంది. రెండు విషయాలు మనం గమనించవలసి వుంది. ఏవైతే వాస్తవాలున్నాయో అవి సిబిఐ మరియు జుడీషియల్ ఎంక్వైరీలో బయటకు వస్తాయి. అనంతపురం జిల్లాలో లేదా పెనుగొండ తాలూకాలో ఫ్యాక్షన్స్ ఏవిధంగా జరుగుతున్నాయన్నది మనం గమనించవలసిన అవసరం వుంది. ఎన్ని హత్యలు జరిగాయి, ఎప్పటి నుంచి జరిగాయన్నది మనమందరమూ తెలుసుకోవలసిన అవసరం ఖచ్చితంగా వుంది. పరిటాల రవీంద్రగారి తండ్రి పరిటాల శ్రీరాములుగారు 1968లో ఖూనీ కేసులో ముద్దాయి. దురదృష్టవశాత్తు ఆయన 1975లో చంపబడ్డారు. జి. నారాయణ రెడ్డి, ఎక్స్ ఎంఎల్ఏ –గతంలో ఈ హౌస్‌లో వున్న వ్యక్తి 1983లో చంపబడ్డారు.

జి. నారాయణరెడ్డి గారి హ త్యకు సంబంధించి పరిటాల రవీంద్రగారు A-I . అదే విధంగా ఎస్. చెన్నారెడ్డిగారు ఈ హౌస్‌లో మెంబర్‌గా వున్నపుడే చంపబడ్డారు. ఎవరైతే పరిటాల రవీంద్రగారి హత్య కేసులో ఎక్యూజ్డ్ అని చెప్పబడుతున్న సూరి కుటుంబానికి చెందిన ఐదు మందిని టి.వి. లో బాంబులు పెట్టి చంపేశారు. అదే విధంగా చెన్నారెడ్డిగారి కుమారుడైన ఎక్స్ ఎంఎల్ఏ రమణా రెడ్డిగారు కూడా చంపబడ్డారు. ఈ దేశంలో ప్రైవేటు పీపుల్ ల్యాండ్ మైన్స్ పెట్టి ప్రత్యర్థులను చంపిన సంఘటనలు

ఎక్కడా లేవు. కాని పెనుగొండలో మూడు ల్యాండ్ మైన్స్ పెట్టి 15 మందిని చంపారు. గాదె లింగప్పగారు చనిపోయారు, అది కూడా suspicious death. దేవేందర్‌గౌడ్‌గారు మినిష్టర్‌గా వున్నపుడు చాలా ప్రగల్బాలు పలికారు, ఇప్పుడు చాలా గట్టిగా మాట్లాడుతున్నారు. 1990-94లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నపుడు అనంతపురం జిల్లాలో 37 హత్యలు జరిగితే, తొమ్మిది సంవత్సరాలు అధికారంలో వున్న తెలుగుదేశం పార్టీ పాలనలో 155 హత్యలు జరిగాయి.

(ఈ సందర్భంగా అధికార పార్టీ సభ్యులు షేమ్, షేమ్ అని అన్నారు)

ఎవరు దీనికి బాధ్యులు? గౌడుగారు, అప్పుడున్న ముఖ్యమంత్రి చంద్రబాబుగారు కాదా? అని సూటిగా ప్రశ్నిస్తున్నాను. కాంగ్రెస్ హయాంలో సంవత్సరానికి ఏడు మంది చనిపోతే, తెలుగుదేశం హయాంలో సంవత్సరానికి పదిహేడు మంది చని పోయారు. అధ్యక్షా, పరిటాల రవీంద్రగారి మీద రిజిస్టర్ అయిన కేసులు ఎన్ని వున్నాయంటే, ఆరు మర్డర్ కేసులు, తొమ్మిది రెయిడింగ్ కేసులు, మరో తొమ్మిది ఇతర కేసులున్నాయి. మన రాష్ట్రంలోనే కాదు కర్ణాటకలో కూడా కేసులు ఆయన మీద రిజిస్టర్ అయినాయి. ఆయన చనిపోయారు కాబట్టి ఆయనకు వ్యతిరేకంగా మాట్లాడడం లేదు, వాస్తవాలేమిటో ప్రజలకు తెలియవలసిన అవసరం వుంది. ఇదే గాకుండా తెలుగుదేశం హయాంలో ఆర్‌ఓసి ముసుగులో దగ్గర దగ్గర 20 మంది చంప బడ్డారు. అలాగే ఒక వంద మందికి సంబంధించి మిస్సింగ్ కాంప్లెయింట్స్ వున్నాయి. కాంప్లెయింట్స్ రాని దానికి సంబంధించి ఇంకొక వంద మంది వున్నారు. వీటంతటికీ సంబంధించి needle of suspicion పరిటాల రవీంద్రపైనే వుంది. ఈ ఆర్‌ఓసి కి వున్న సోర్సెస్ ఏమిటి? ఏ ఆర్గనైజేషన్స్ నుంచి దీనికి సపోర్టు వుంది? వీరికి డబ్బు ఎక్కడి నుంచి వస్తోంది? వీళ్లు నేడు మాఫియా గ్యాంగ్స్‌లా తయారయ్యారు. నేను హోం మినిష్టర్‌గార్కి అప్పీల్ చేస్తున్నా, దయచేసి ఈ విషయాలకు సంబంధించి ఆరా తీసి చర్యలు తీసుకోవలసిన అవసరం వుందని , ఈ డబ్బును కాన్ఫిస్కేట్ చేయవలసిన అవసరం వుందని తెలియజేస్తున్నాను. మా మిత్రులు, గతంలో మా పార్టీలో వున్న మైసూరారెడ్డిగారు పెనుగొండ కిల్లింగ్స్ మీద ఒక రిపోర్టు ఇచ్చారు. 1995 నుంచి 1998 వరకు 34 మంది వ్యక్తులు చంపబడ్డారు లేదా మిస్సింగ్ అయిన వాళ్లలో వున్నారు. ఈ రిపోర్టును మీకు(తెలుగుదేశం పార్టీ సభ్యులకు) పంపిస్తాను, తప్పకుండా చదవండి. ఇది అవాస్తవమా? మైసూరారెడ్డిగారు ఇచ్చిన రిపోర్టు అవాస్తవమా? చెప్పాలని కోరుతున్నాను. ఇది రిపోర్టు, పేపర్ స్టేటుమెంటు కాదు. రూల్ 304 క్రింద గతంలో ఇదే అసెంబ్లీలో జె.సి. దివాకర్ రెడ్డిగారు ఒక చర్చ తీసుకొచ్చారు.
మ.12.10

అప్పుడు పరిటాల రవీంద్రగారు ఒక స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. దానిలో ఏమున్నదంటే, ''జిల్లాలో శాంతిభద్రతల పరిస్థితిని మెరుగుపరచాలంటే తమతో సహా ఈ పిడి చట్టం కింద అనుమానితులైన అందరిని తప్పనిసరిగా నిర్బందించాలని'' వారు ఆ అధికారులకు సూచించారు. ఈ విషయంలో ప్రోత్సహించిన వ్యక్తులను కార్యకర్తలను అందరిని అరెస్టు చేయాలి. ఆనాడు కాంగ్రెసు పార్టీ వ్యక్తి ప్రధాన కార్యదర్శి, నేటి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారిపై కూడా ఈ చట్టం ప్రయోగిస్తే బాగుంటుందని అది సమంజసమని రవిగారు అన్నారు. ఇదే హౌస్‌లో చర్చ జరిగింది. దీనికి అనుగుణంగా బిజెపి నాయకుడు విద్యాసాగర్ రావుగారు, కమ్యూనిస్టు మిత్రులు కూడా మాట్లాడారు. మా మిత్రులు కేశవ్‌గారు ఒక మాట అన్నారు. ఇది ఖచ్చితంగా చెప్పాలి. ''ఈ రోజు సామాన్య మానవుడు తన జీవనాన్ని ఎలా సాగిస్తున్నాడో పట్టని వారు, జిల్లాలో ఒక్క శాతం కూడా రాని నాయకులకు, పరిమితమైన శాంతి భద్రతల సమస్యను గురించి ఇక్కడ చర్చ చేయవలసిన అవసరం లేదు. కరువు గురించి మాట్లాడుతామని ఈ చర్చలో చెప్పడం జరిగింది.

/అంతరాయం/

ఇంకొకటి గమనించాలి. తే.3.3.1997న పరిటాల రవి ఆనాడు ముఖ్యమంత్రిపై అలిగేషన్సు చేసిన తరువాత చంద్రబాబు నాయుడుగారు రాజీనామా పెట్టడం జరిగింది. అసెంబ్లీ నుండి రాజీనామా పెట్టి మరల పోటీ చేయడం జరిగింది. ఇక్కడ ఒకటి

గమనించాలి. సుప్రీంకోర్టు కేసులు విత్‌డ్రా చేసేటప్పుడు కొన్ని కామెంట్స్ పాస్ చేయడం జరిగింది. Withdrawal of prosecution should not be an interference with the normal course of justice. దీనిని పూర్తిగా మరచి పోయారు. పరిటాల రవిపైననే కాక చాలామంది పేర్లున్నాయి. Withdrawal of prosecution should not Subsurve the Administration of justice. We should allow the law to take its own course. పరిటాల రవి ఏ మర్డర్ కేసులో ఎ-1గా ఉన్నారో దానికి సంబంధించిన జిఒ.2891 నవంబర్ 26, 1996న ద్వారా ఈ సూరి తండ్రి నారాయణ రెడ్డి గారి హత్య కేసులో అతనిని ప్రభుత్వం విత్‌డ్రా చేయడం జరిగింది. అప్పుడు చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. దానితోబాటు రెండు, మూడు ఎగ్జాంపుల్స్ చెప్పవలసిన అవసరం ఉంది. అప్పుడు ప్రభుత్వం ఆ విధంగా ఉంది. రామ సుబ్బారెడ్డిగారు ఇక్కడ మంత్రిగా ఉన్నారు. ఆయన చాలా అమాయకుడని సమర్థించుకున్నారు. ఇప్పుడతనికి లైఫ్ ఇంప్రిజన్‌మెంట్ పడింది.

/కాంగ్రెసు సభ్యులు షేమ్ షేమ్ అని అన్నారు./

ఆయనపై కేసు విత్‌డ్రా చేయడం జరిగింది. సుప్రీంకోర్టుకు ఒక వ్యక్తి వెళ్లి డిస్మిస్ అయితే గవర్నమెంట్ స్పెషల్ లీవ్ పిటీషన్ వేస్తుంది. దీనిలో ఈ మతలబు ఏమిటి? మీపార్టీలో గూండాలుంటే ఎందుకు రక్షిస్తూ వచ్చారు?

/అంతరాయం/

కృష్ణ యాదవ్ పైన జి.ఒ.230, తేది.1.2.2000 న కేసు విత్‌డ్రా చేయడం జరిగింది. ఆయన వేరే కేసులో మోకా కేసులో రెండు సంవత్సరాలు ఉండి జైలులో మగ్గుతున్నాడు. నరేంద్రగారు జి.ఒ. 258 తేది.4.2.2000 ఆయనపై కేసు విత్‌డ్రా చేయడం జరిగింది. I am quoting all the G.Os. I am not alleging anything. నా స్పీచ్‌లో జి.ఒ. నెంబర్ చెప్పాను. పంపించమంటారా?

/అంతరాయం/

ఇంకొక వ్యక్తి కోడెల శివప్రసాద్‌గారి పైన కూడా కేసు విత్‌డ్రా చేయడం జరిగింది.

/అంతరాయం/

శ్రీ డి. నరేంద్ర కుమార్(పొన్నూరు): అధ్యక్షా, ఇప్పుడు సోదరులు కిరణ్ కుమార్ రెడ్డిగారు నా గురించి చెబుతూ జి.ఒ. కూడా మెన్షన్ చేశారు. మీరు గతంలో ఈ సభలో చర్చ వచ్చినప్పుడు నేను స్పష్టంగా చెప్పాను. జరిగిన సంఘటనలకు నాకు సంబంధం లేదు. రాజకీయంగా కావాలని నా పేరు పెట్టారని, ఆ విధంగా కేసులో ఇరికించారని ఆ రోజు చెప్పడం జరిగింది. ప్రభుత్వం జిఒ. ఇచ్చినా స్పష్టంగా చెప్పాను. తెలియక పోతే తెలుసుకోవాలి. ప్రభుత్వం జి.ఒ. ఇచ్చినా కోర్టులో తీర్పు ప్రకారం కోర్టు కేసు నుండి తొలగించలేదు. విచారణ ఎదుర్కొన్నాము. తరువాత జడ్జిమెంటులో కూడా మాకు ఎటువంటి సంబంధం లేదని తీర్పు కూడా వచ్చింది. ఇప్పుడు వాటిని పట్టుకొని మాట్లాడడం ఏమిటి? ఈ సభను తప్పు దోవ పట్టించవలసిన అవసరం ఏమిటి?

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి: కోర్టు చేయవలసిన పని, మీరు కోడెల శివ ప్రసాదుపైన విత్‌డ్రా చేశారు. ఆయనపై సిబిఐ ఎంక్వైరీ వేసిన తరువాత ప్రాసిక్యూట్ చేయమని సెంట్రల్ గవర్నమెంట్‌కి ఇస్తే దానిని అలా చేయలేదు.

/అంతరాయం/

ఇంకా చాలా మంది ఉన్నారు. అంతేకాక 17, 18 కేసులున్నాయి. వాటిని విత్‌డ్రా చేయలేదు. వారిపై ప్రేమ లేదేమో. ఎందుకంటే పేర్లు చెప్పదలచుకోలేదు. మీద్వారా ప్రజలకు చెప్పవలసింది ఒకటి ఉంది. రాజేఖర్ రెడ్డిగారు క్రిమినల్ కేసులలో, మర్డర్ కేసులలో ఉన్న వారినెవరిని విత్‌డ్రా చేయలేదు. ప్రజా ఉద్యమం అయిన ఎలక్ట్రిసిటీ ఉద్యమంలో ఉన్న కేసులను వారు విత్‌డ్రా చేయడం జరిగింది. ఇప్పుడు చెప్పండి ★★* ఎవరో? మీ నాయకుడా? మా నాయకుడా? సమాధానం చెప్పాలి.
మ.12.20

( అంతరాయం )

అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ ఎంతమంది క్రిమినల్స్‌ను కేబినెట్‌లో పెట్టుకున్నారో ఆలోచన చేసుకోమని కోరుతున్నాను. మీరు చెప్పేముందర ఒకసారి ఆలోచన చేసుకొని మాట్లాడమని కోరుతున్నాను.

( అధికార, ప్రతిపక్ష పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

మార్టిన్ లూథర్ కింగ్ గారు ఒకటి చెప్పారు. "Injustice any where is a threat to justice everywhere. We are caught in an inescapable network of mutuality, tied in a single garment of destiny. Whatever affects one directly, affects all indirectly." Matrin Luther King. అధ్యక్షా, ఏదైతే నారాయణ రెడ్డి కేసును మీరు విత్ డ్రా చేశారో పూర్తిగా ప్రభుత్వం పైన, కోర్టుల పైన వారికి నమ్మకం లేక విత్ డ్రా చేయడం జరిగింది. వారిని డెస్పరేట్ చేసి ఒక పక్క వారి తండ్రి చనిపోయారు. ఒక పక్క వారి కుటుంబ సభ్యులు ఐదు మంది చనిపోయారు. ఆయనకు ఒక వర్గము వుందని కోర్టులో జడ్జి చెప్పారని, అంటే ఈ బాంబు కేసులో ఇరవై ఆరు మంది చనిపోయారు. ముద్దాయి సూరినా, లేక మీరు అవుతారా అని చంద్రబాబు నాయుడు గారిని అడుగుతున్నాను. ఈ బాంబు ఆయన డెస్పరేట్ చేసి, ఈ బాంబును పేల్చేదానికి తెచ్చింది ఎవరు? మీ ప్రభుత్వం కాదా? అని నేను అడుగుతున్నాను. దయచేసి మీరు ఆలోచన చేయండి. దాని తరువాత జరిగినవన్నీ consequencesగా వుంది. ఎవరు బాధ్యత వహించాలి? ఎవరు బాధ్యత వహించి ఏ విధంగా ప్రభుత్వం వుండాలో ఆలోచన చేసుకోండి. ఆ రోజు బాంబు పేల్చినప్పుడు అప్పుడు వున్న ఎం.పి., పైన అసెంబ్లీలో చర్చ జరిగింది. పి.డి. యాక్ట్ క్రింద అప్పుడు వున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని అరెస్ట్ చేయమని స్టేట్‌మెంట్ ఇస్తే రవిగారు హౌస్‌లో వుండి మాట్లాడలేదు. చంద్రబాబు నాయుడు గారు హౌస్‌లో వుండి సమాధానం చెప్పలేదు. తరువాత ఈ బాంబు బ్లాస్ట్ అయింది. బాంబు బ్లాస్ట్‌కి సంబంధించి మోహన్‌బాబు గారు మాట్లాడుతూ పేలుడు వెనుక పెద్దల హస్తం వుందని చెప్పడం జరిగింది. వారి యం.పి., రాజ్యసభ యం.పి., ఈ విధంగా మాట్లాడడం జరిగింది. అప్పటి పెద్దలు అంటే ఎవరు? అప్పుడు మీరు సిబిఐ., ఎంక్వయిరీ వేశారా? వారు డిమాండ్ చేసినా కూడా, మీ యం.పి., డిమాండ్ చేసినా కూడా ఎందుకు సిబిఐ., ఎంక్వయిరీ వేయలేదు? మీకు ఏమైనా భయముందా? ఎందుకు ఆ రోజు సిబిసిఐడి., ఎంక్వయిరీని వేయడం జరిగిందో ఆలోచన చేసుకోవాలి. On the contrary ఇక్కడ జరిగిన ఒక్క రోజులోనే సిబిఐ., ఎంక్వయిరీ వేయడం జరిగింది. జ్యూడీసియల్ ఎంక్వయిరీ వేయడం జరిగింది. ఇది ఆలోచన చేసుకోమని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. శివారెడ్డి మర్డర్ కేసును ఒకసారి ఇక్కడ ప్రస్తావనకు తీసుకొని రావాలి.

MR. SPEAKER: You have made your point clear.

శ్రీ డి. నరేంద్ర కుమార్ : స్పీకర్ సర్, ఇందాక ఉదయం దేవేందర్ గౌడ్ గారు మాట్లాడేటప్పుడు దివాకర్ రెడ్డి గారు రాజశేఖర్ రెడ్డి గారి గురించి మాట్లాడుతుంటే ఆ సందర్భములో మీరు ఒక మాట చెప్పారు. ప్రెస్ కటింగ్స్ గురించి ఇక్కడ మాట్లాడకూడదు అని చెప్పారు. ఈ రోజు మోహన్‌బాబు ఏదో అన్నాడని మాట్లాడేది ప్రెస్ కటింగ్స్ కాదా? మరి మీరు దానిని ఖండించాలి కదా. ఎట్లా సార్ ఇట్లా అయితే. దేవేందర్ గౌడ్ గారు మాట్లాడేటప్పుడు మీరు చెప్పారు. ప్రెస్ కటింగ్స్ గురించి, బయట వున్న రికార్డ్స్ గురించి మనం మాట్లాడకూడదని చెప్పారు. మరి ఇప్పుడు ఆయన మోహన్‌బాబు మాట్లాడిన ప్రెస్ కటింగ్స్‌ను తీసుకొని ఇక్కడ మాట్లాడవచ్చా సార్.

* Expunged as order by the Chair.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : నరేంద్ర కుమార్ గారూ, మరలా ఒకసారి I am clarifying once again. Members' statement cannot be taken as a basis అని చెప్పాను. బయట చెప్పిన ఎలిగేషన్స్‌ను cannot be quoted here అని చెప్పాను and at the same time హౌస్ లోపల ఏదైనా ప్రొసీడింగ్ జరిగితే you can take them as a reference. The same thing stands now. It is a practice. It stands even now. అది మీకు వుంటుంది, వారికీ వుంటుంది. It is applicable to everybody అని నేను చెబుతున్నాను. Please take your seats now.

శ్రీ యన్. కిరణ్‌కుమార్ రెడ్డి : అధ్యక్షా, శివారెడ్డి మర్డర్ అయినప్పుడు చాలా దురదృష్టకరము. ఈ హౌస్‌లో చర్చ వచ్చింది. అప్పుడు చంద్రబాబు నాయుడు గారు మాట్లాడడం జరిగింది. ఇప్పుడు ఏ పదజాలం వాడుతున్నారో, అదే పదజాలం ఆ రోజు వాడడం జరిగింది. '' ఇది మామూలు మర్డర్ కాదు, ఇది రాష్ట్ర ప్రభుత్వంచే చేయబడిన మర్డర్. అందుకని ఈ ప్రభుత్వానికి ఏ మాత్రం పరిపాలించే అర్హత లేదు కనుక ఈ ప్రభుత్వాన్ని వెంటనే డిస్మిస్ చేయాలని నేను కోరుకుంటున్నాను. క్లియర్ ఎవిడెన్స్ వుంది. దీనిలో హోం మినిష్టరు గారు ఏ1, ఆ రోజు మేము కంప్లెయింట్ ఇస్తే అందులో హోం మినిష్టరు పేరు వుందనే ఉద్దేశ్యముతోనే ఈ కంప్లెయింట్ రిజిష్టర్ చేయకుండా, యఫ్ఐఆర్., చేయకుండా వారికి కావలసిన విధంగా కంప్లెయింట్ చేసుకున్నారు. దీనిలో క్లియర్ ఎవిడెన్స్ వుంది. దీనిలో హోం మినిష్టరు గారు ముద్దాయి. ఈయనని వెంటనే అరెస్ట్ చేయాలి. ఈ రోజు సిబిసిఐడి.,కి లేక సిబిఐ.,కి ఇవ్వాలి '' అని వారు చెప్పడం జరిగింది. న్యాయం జరగాలంటే సిబిఐ., ఎంక్వయిరీ ఆర్డర్ ఇవ్వాలి. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాను డిమాండ్ చేస్తున్నాము. మీకు నిజాయితీ వుంటే మీరు కూడా రిఫర్ చేయండి. మేము క్లియర్‌గా చెబుతున్నాము. ఇది గత గవర్నమెంట్ మర్డర్. ఇది గవర్నమెంట్ మర్డర్ అవునో కాదో తెలియాలి.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

డా.యన్. జనార్థన రెడ్డి : ఏమియింది?

శ్రీ యన్. కిరణ్‌కుమార్ రెడ్డి : చెబుతాను వుండు, ఎందుకు తొందర పడతావు? అధ్యక్షా, ఇంత స్పష్టముగా చెప్పిన వ్యక్తి ఎవిడెన్స్ ఏమి చేశారు? కోర్టుకు సబ్‌మిట్ చేశారా మీ దగ్గర వున్న ఎవిడెన్స్‌ను? మైసూరా రెడ్డిని ప్రాసిక్యూట్ చేయాలని కోర్టులో ఇచ్చారా? కోర్టులో ఇచ్చి వుంటే మీ ఎవిడెన్స్ ఫాల్స్ అని చెప్పారా? కరెక్ట్ అని చెప్పారా? అది ఈ సభ ద్వారా ప్రజలకు తెలియవలసిన అవసరం ఖచ్చితంగా వుంది. మీరు ఎవిడెన్స్ చెప్పకుండా వుంటే మీపైన చర్య తీసుకొనే దానికి ప్రభుత్వానికి ఆస్కారం వుంది.

## SECTION 201 OF INDIAN PENAL CODE

### Causing disappearance of evidence of offence, or giving false information to screen offender:

> " Whoever knowing of having reason to believe that an offence has been committed, cause any evidence of the commission of that offence to disappear, with the intention of screening the offender from legal punishment, or with that intention gives any information respecting the offence which he knows or believes to be false"

Shall be punishable.

. మీ ఎవిడెన్స్‌ని కోర్టుకు ఇచ్చారా, లేదా అనేది తెలియవలసిన అవసరముంది. ఖచ్చితంగా తెలియాలి.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

నేను కాదయ్యా, మీ మిత్రులను అడగండి, తెలుస్తుంది. మాటలు ఏ విధంగా వుంటాయంటే ఢిల్లీ నుండి అనుకుంటాను. ఒక టి.వి.కి ఇంటర్వ్యూ ఇచ్చారు, ఈనాడు పత్రికలో కూడా వచ్చింది. మా తొమ్మిది సంవత్సరముల పరిపాలనలో ఒక పేరోల్ కూడా ఇవ్వలేదు, ఇప్పుడు వస్తూనే పేరోల్ ఇచ్చారని పేర్కొన్నారు. 2,309 పేరోల్స్ మీ తొమ్మిది సంవత్సరాల హయాంలో ఇచ్చారు మిస్టర్ చంద్రబాబు నాయుడు. ఇంత సత్యదూరమైన మాటలు, ఇంత పచ్చిగా ఏ విధంగా మాట్లాడుతున్నారో నాకు అయితే అర్థం కాలేదు. ఈ రాష్ట్రమును పరిపాలించిన ముఖ్యమంత్రులలో కేవలం ఇద్దరిని ప్రజా నాయకులుగా గుర్తించాలి. ఒకరు యన్.టి. రామారావు గారు అయితే రెండవ వ్యక్తి డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి గారు అని గుర్తించాలి. ఇరవై అయిదు సంవత్సరముల నుండి అనేక ఉద్యమాలలో ఎందుకు మీరు రాజశేఖర రెడ్డిని టార్గెట్ చేస్తున్నారు? ఏమిటి మీ ఆక్రోశం? ఎందుకు? కాంగ్రెస్ పార్టీని వీకెన్ చేయాలంటే రాజశేఖర రెడ్డిని వీకెన్ చేయాలి. రాజశేఖర రెడ్డి వీక్ అయితే కాంగ్రెస్ పార్టీ వీక్ అవుతుంది అనే ఉద్దేశ్యముతో ఏదైతే ప్రాపగాండా చేశారో దానికి ప్రజలే సరైన సమాధానం మీకు ఇప్పటికే ఇచ్చారు.

మ.12.30

అధ్యక్షా, మద్యం కేసులో 280 కోట్ల ముడుపులు ముట్టాయని ఒక సబ్జెక్ట్ ఉంది. ఆ సబ్జెక్ట్‌ని డీవియేట్ చెయ్యడానికి, సూట్ కేస్ బాంబ్ అని రాజశేఖర రెడ్డి గారి కొడుకు పై అలిగేషన్ పెట్టారు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

ఈ హౌస్‌లో సూట్ కేస్ బాంబుపై చర్చ జరిగింది. అడ్జెర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. పార్లమెంటరీ ప్రాక్టీసెస్‌లో ఎక్కడైనా రూలింగ్ పార్టీ అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చే దాఖలాలున్నాయా? చరిత్ర సృష్టించారు. అడ్జర్న్‌మెంట్ మోషన్ డిస్ ఎలవ్ చేసినా స్టేట్ మెంట్‌తో చర్చ చేశారు. ఆ రోజు ఖచ్చితంగా చెప్పారు. ఏమైనా తప్పు ఉంటే శిక్షించండి మాకేమి అభ్యంతరం లేదని లీడర్ రిపోర్ట్ చేశారు. ఆ కేసు పై ముఖ్యమంత్రి గారు, హోం మినిస్టర్ గారు ఛార్జ్‌షీట్ వేయించుకునే సత్తా లేకపోయింది. అటువంటి పరిస్థితులలో ఉన్నారప్పుడు. ఎందుకంటే, అది ఫాల్స్ కేసు. ఆ రోజు ఫాల్స్ కేసే! ఈరోజు ఫాల్స్ కేసే! పొలిటికల్ మడ్‌స్లింగింగ్ మంచిది కాదని మనవి చేస్తున్నాను. ఈ కేసు విషయంలో సి.బి.ఐ ఎంక్వయిరీ వెయ్యమని లీడర్ అడిగారు. ఆ సత్తా కూడా లేకపోయింది. ఏ విధంగా టార్గెట్ చేస్తున్నారో, ఏ విధంగా బిహేవ్ చేస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారు. ప్రజా వ్యూహంగా మేము, కమ్యూనిస్ట్, ఎం.ఐ.ఎం నాయకులందరం కలిసి ఎలక్ట్రిసిటీ ఛార్జెస్ తగ్గించమని రోల్ బ్యాక్ చెయ్యమని పదిరోజులు నిరాహారదీక్ష చేస్తే, పిట్టలు కాల్చినట్లు కాల్చారు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

అధ్యక్షా, దానికి సందర్భంగా చర్చ వస్తే ఉద్రేకంతో కార్యకర్తలు బస్సులు డ్యామేజ్ చేస్తే, ఏమి నీతులు మాట్లాడారండి!

(అంతరాయం)

29 ఆగస్టు, 2000 నాడు ఇదే హౌస్‌లో చర్చించారు. ఎవరు ఏమి చేశారో, ఎవరు హింస చేశారో, రాష్ట్రాన్ని తగలబెడుతున్నారో తెలుసుకోవలసిన అవసరం ఉంది. ఈ విషయంలో చర్చ జరగాలి. రాష్ట్ర స్థాయిలో కూడా చర్చ జరగాలి. రాజకీయ హింసకు పాల్పడ్డ వారు ... దేశం మొత్తం ఎండ గట్టాలి. అని చంద్రబాబు నాయుడు గారు అన్నారు.

(తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీమతి పడాల అరుణచే అంతరాయం)

ఒక్క నిమిషం అరుణమ్మ! ఆ రోజు నువ్వు లేవు. నువ్వు ఓడిపోయావు. చంద్రబాబు నాయుడు గారు మాట్లాడారు స్టేట్‌మెంట్ ఇస్తూ, అసెంబ్లీ ముట్టడి చేస్తామని. అసెంబ్లీ మీద మీకు గౌరవం లేదు, ముఖ్యమంత్రి గారి మీద మీకు గౌరవం లేదు, ప్రజల మానప్రాణాలు కాపాడవలసిన పోలీస్ వ్యవస్థ మీద మీకు గౌరవం లేదు. మీరు తిరిగి మాట్లాడాలంటే స్కోప్ లేదు. ఇలా ఈ హౌస్‌లో చెయ్యడం న్యాయమా? రాజశేఖర రెడ్డి గారు ఈ రాష్ట్రాన్ని కాపాడుతారని మీకు చేతులెత్తి నమస్కరిస్తాను. ఈ ఇష్యూ పైన రాష్ట్ర స్థాయిలో చర్చ జరగాలి. రాష్ట్రస్థాయిలో చర్చ జరిగి రాజకీయ హింసకు ఫుల్‌స్టాప్ పెట్టాలి. ఈనాడు వారికి సమస్య ముఖ్యం కాదు. ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేసి, రాజకీయ హింస చేయడం వాళ్ల నైజం. అరాచకాలు సృష్టించి, రాజకీయం లబ్ధి పొందడం వారు చేస్తున్నారు. నా ఉద్దేశ్యం ఏమిటంటే, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసే అధికారం వాళ్లకు లేదు. ఎన్ని నీతి వాక్యాలు మాట్లాడిన వాళ్లు, పది జిల్లాలకు ఫోన్ల మీద ఆదేశాలు ఇస్తూ, ఇరవై కోట్ల ఆస్తి, ప్రజలకు సంబంధించిన ఆస్తి తగలబెట్టే అధికారం వారికి ఎవరు ఇచ్చారు? 82 బస్సులు తగలబెట్టారు, 629 బస్సులను డ్యామేజ్ చేశారు, ఇవే కాకుండా ఎన్నో ప్రాపర్టీస్ దగ్గర దగ్గర ఇరవై కోట్ల ఆస్తి నష్టానికి వాళ్లు బాధ్యత వహించాలి. ఢిల్లీకి పరిగెత్తివెళ్లారు, ఇక్కడ ఎనిమిది రోజుల తరువాత చర్చకు తెచ్చారు. మేము నోటీసులిస్తే, స్పీకర్ గారి అనుమతితో మాట్లాడారు. వాళ్లు ఇరవై కోట్ల బస్సులను తగులబెట్టినది కూడా రిపోర్ట్ ఇచ్చారా? ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాకి, స్పీకర్‌కి, ప్రైమ్‌మినిస్టర్‌కి .. రెండు పక్కలా ఇవ్వాలి కదా! హత్య జరిగిందని పెద్ద బూతద్దంలో చూపిస్తున్నారు. ఈ ఇరవై కోట్ల ఆస్తి ధ్వంసం చేసారే, దానిపైన రిపోర్ట్ ఇచ్చారా?

(అంతరాయం)

మ.12.40

The Hon'ble Supreme Court of India, James Martin Vs the State of Kerala, reported in 2004(1) A LD (Criminal) (Andhra Law Decisions)1999, held that:

> " In the name of Hartal or Bundh or Strike no person has any right to cause inconvenience to any othe person or to cause in any manner a threat or apprehension or risk to life, liberty, property of any citizen or destruction of life and property, and the least any Government or Public property. It is high time that authorities concerned take serious note of this requirement while dealingf with those who destroy pbulic property in the name of strike, hartal or bundh"
>
> " No perfson has any right to destroy anothers property in the guise of bundh or hartal or strike, irrespective of the proclaimed reasonableness of the cause or the question whether there is or was any, legal sanction for the same"

( Interruptions)

సుప్రీంకోర్ట్ జడ్జిమెంట్ కూడా వినకపోతే ఎట్లా? వాళ్లకు తెలియకపోతే తెలుసుకోవాలి.

(అంతరాయం )

The Honourable Supreme Court of India in T.K. Rangarajan Vs. Govenfment of Tamil Nadu reported in 2003 Vor.(6)SCC (Supreme Court Cases) at Page (581) Paragraph 15 & 16 approved, the Judgment of the full bench of Kerela High Court in Bharat Kumar Vs. State of Kerela, reported in AIR (All India Reporter) 1997 Kerela more particularly Para (18), where it was held that:

> "We are inclined to the view that the political parties and the organizations which call for such bundhs and enforce them are really liable to compensate the Government, the public and the private citizen for the loss suffered by them for such destruction. The State cannot shirk its responsibility of taking steps to recoup and of recouping the loss from the sponsors and organizers of such

bundhs. We think that these aspects justify our intervention under Article 226 of the Constitution."

Sir, it also gave a warning to the State. " The State can not shirk its responsibility for taking steps to recoup and recouping of the loss the sponsorers and organizations of such a bundh." ఒక రూపాయి కాదు రెండు రూపాయలు కాదు, పబ్లిక్ ఆస్థి, ప్రైవేట్ ఆస్థి అంతా కలిపి రు. 20 కోట్లు ధ్వంసం చేసి, ఒక మహిళ పాపం ప్రసవానికి పోతే ఆమె ప్రాణాలు తీసుకున్నారు. నిండు గర్భిణి ఆమె. ఆమె ఉసురు కూడా వారికి తగులుతుంది. చనిపోవడం జరిగింది. దేవేందర్ గౌడ్‌గారు చాలా ఉద్రేకంగా మాట్లాడడం జరిగింది. ఆయన హోం మినిస్టర్‌గా ఉన్నప్పుడు, వారి పార్టీలో గొప్ప నాయకుడు, మిత్రుడు మాధవ రెడ్డిగారి ప్రాణాలు కాపాడే సత్తా లేకపోయింది. ఎంతో మంది చనిపోయారు.

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

వంగవీటి మోహన రంగా, వారి పార్టీ నాయకుడు ఎర్ర సత్యం చనిపోయారు. అప్పుడు వారు సెక్యూరిటీ విత్‌డ్రా చేస్తే చని పోవడం జరిగింది. పాపం చంద్రబాబు నాయుడు గారు దురదృష్టకరమైన ఇన్సిడెంట్ ఎదుర్కొన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉండగా Claymore బాంబులు పెట్టడం జరిగింది. అటువంటి వారికి లా అండ్ ఆర్డర్ గురించి మాట్లాడే అర్హత ఉందా? మా ప్రభుత్వాన్ని లా అండ్ ఆర్డర్ విషయంలో తప్పు పట్టే అర్హత వారికుందా? తోటి కొలీగ్ మంత్రిగా ఉండగా చనిపోతే రిజైన్ చెయ్యాలి. ఆయన పదవిలో ఉండగా చనిపోతే రిజైన్ చెయ్యకుండా , మంత్రిగా ఉన్న వ్యక్తి చనిపోతే రిజైన్ చెయ్యకుండా, ఎక్స్ట్రీమిస్టుల మీద తోసి, గమ్మున కూర్చున్నారు. ఈ ప్రభుత్వాన్ని రిజైన్ చెయ్యాలని అడిగే అర్హత వారికుందా?

(ఇంటరప్షన్)

శ్రీ ఇ. దయాకర రావు : మేము మిలాఖత్ కాలేదు.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డిః ఈ హత్యలు మహాత్మా గాంధీగారి మీద కానీ, ఇందిరా గాంధీ మీద కానీ రాజీవ్ గాంధీ మీద కానీ ఎవరయినా సరే కంప్లయింట్ వచ్చిన తరువాత ఇన్వెస్టిగేషన్ జరుగుతుంది. ప్రాసిక్యూషన్ జరగాలి. కోర్టులు జడ్జిమెంట్ ఇవ్వాలి. మిత్రుడు డైరెక్టర్, ప్రొడ్యూసర్, ఒక యాక్టర్ ఎఫ్ఐఆర్ తెలుగు దేశం భవనం నుంచి పంపి, వారే కంప్లయింట్ ఇచ్చి వారే ఇన్వెస్టిగేట్ చేసినది, వారే జడ్జిమెంట్ ఇస్తున్నారు. ఆ రకంగా వారి మిత్రుల మీద మర్డర్ కేసులు ఉంటే విత్‌డ్రా చేశారు. చట్టాన్ని, ప్రభుత్వాన్ని ఆ పని చెయ్యనివ్వాలి. చేసుకోనివ్వండి. ఇది మంచి పద్ధతి కాదు. ప్రజలు వారిని ఇటు నుంచి అటు పంపారు. పొరపాటు ఏమీ చెయ్యలేదు. కరెక్ట్‌గానే చేశారు. ....

('' ఇప్పుడు బాధ పడుతున్నారు'' అంటూ తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి కామెంట్స్)

ఒకటే గమనించాలి. నేను టి.డి.పి వారికి అప్పీల్ చేస్తున్నాను. ఎవరెవరు ఎంత మందిని మోసం చేశారు, వారి నాయకుడు ఎంత మందిని ఎన్ని సార్లు మోసం చేశాడు? కాంగ్రెస్ పార్టీలో ఉండి బిడ్డను ఇచ్చిన మామను ఏ విధంగా మోసం చేశారు, తోడల్లుడిని ఏ విధంగా మోసం చేశారు ఆలోచించాలి.

( తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

MR. SPEAKER : Kiran Kumar Reddy Garu, let us not get into any personal issues. They are not relevant here. I am not allowing such personal issues.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డిః ఈ పరిస్థితులలో ఒక మర్డర్ జరిగితే వారి పార్టీ శాసన సభ్యుడయినా కూడా 8 రోజులవుతున్నా, ఈ చర్చ జరపలేని పరిస్థితి ఉందంటే డబుల్ స్టాండర్డ్స్, డబుల్ టాక్స్ చేస్తుంటే 46 సంఖ్య ఇంకా తగ్గి రికగ్నిషన్ పోతుంది, నాయకుడిని మార్చుకోవాలని చెబుతున్నాను. ముఠా కక్షల వల్ల జరిగిన సందర్భంగా జరిపిన విధ్వంసానికి ఆ డబ్బు రికవరీ చెయ్యవలసిన అవసరం ఉంది. పరిటాల రవీంద్ర హత్య విషయంలో ఎవరున్నారో వారిని అందరినీ శిక్షించవలసిన అవసరం ఉంది. వారి హయాంలో ఏం హత్యలు జరిగాయో, అరాచకాలు జరిగాయో కంప్లయింట్ ఇవ్వలేదు. వాటి మీద అన్నిటి మీదా ఎంక్వయిరీ చెయ్యాలని కోరుతూ నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ....

మిస్టర్ స్పీకర్ః మీ పార్టీ నుంచి దేవేందర్ గౌడ్‌గారు మాట్లాడారు. అటు నుంచి కిరణ్‌కుమార్‌గారు మాట్లాడారు. సి.పి.ఐ నుంచి మాట్లాడాలి. మీది సబ్మిషనా? మాట్లాడతారా?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః మాట్లాడతాను.

MR. SPEAKER : What is your submission. I have no objection for that, but, in the meanwhile I want to give an opportunity to other parties. I will come back to you again.

Leader of the Opposition wil get an opportunity at any time of his choice. There is no denying of that opportunity.

( ఈ దశలో తెలుగు దేశం పార్టీ సభ్యుడు డా. ఎన్. జనార్ధన రెడ్డి మరియు సి.పి.ఎం పార్టీ నాయకుడు శ్రీ నోముల నర్సింహయ్యలకు మధ్యన తీవ్ర వాగ్వివాదం జరిగింది.)

గఫూర్‌గారూ మాట్లాడండి.

శ్రీ ఎం.ఎ. గఫూర్(కర్నూలు)ః పరిటాల రవీంద్ర అనంతపూర్‌లో దారుణంగా హత్య గావించబడినారు. మా పార్టీ తరఫున సంతాప తీర్మానం వచ్చిన రోజునే మా స్టాండ్ చెప్పాము. జనార్ధన రెడ్డిగారికి అర్థం కాకపోతే నేను చెప్పలేను. వారి కంటే ముందే ఆ రోజు చెప్పాము. పరిటాల రవీంద్ర గారిని దారుణంగా హత్య చేసిన దానిని తీవ్రంగా ఖండిస్తున్నారు. ఆ రోజు చెప్పాము. ఈ రోజు మళ్లీ చెబుతున్నాము. మేము తెలుగు దేశం పార్టీ మీద స్వారీ చెయ్యడానికి ఈ అవకాశం వాడుకోవడం లేదు. వారు దయచేసి ఊరుకుంటే మంచిది. ఈ సభలో రవీంద్ర గారు తన ప్రాణానికి ప్రమాదం ఉందని , కుట్ర, కుతంత్రాలు జరుగుతున్నాయని నేను బయట టి.విలలో, ఇంటర్వ్యూలలో చూశాను. ఏమయినా ఒక వ్యక్తి " కాపాడండి, కాపాడండి" అని చెప్పిన తరువాత కూడా అతని ప్రాణం పోయింది. అతనిని కాపాడడంలో మన వైపు నుంచి అంటే శాసన సభ నుంచి కానీ ప్రభుత్వం నుంచి కానీ తప్పకుండా ల్యాప్సెస్ జరగకుండా కాపాడవలసిన అంశము. ఆ రకంగా చూడవలసిన అవసరం ఉంది. ఈ రోజు సభలో చెప్పిన వాటికి బయట చెప్పిన వాటికి పెద్దగా క్రొత్త విషయాలు లేవు. సి.బి.ఐ వస్తే వివరాలు చెబుతామన్నారు. సి.బి.ఐ వచ్చారు కానీ క్రొత్త విషయాలు తెలుసుకోలేదని పత్రికల ద్వారా తెలిసింది. ఇంకా ఏమయినా సభ దృష్టికి తెచ్చి, ప్రభుత్వం ల్యాప్సెస్ ఉంటే తప్పకుండా చూడాలి. తెలుగు దేశం పార్టీ వారి ఆవేదనను అర్థం చేసుకుంటాము.

(ఇంటరప్షన్స్)
సందేహం లేదు. ఇదొక రాజకీయ అంశం చేసి వారి యొక్క రాజకీయ ప్రయోజనానికి వాడుకున్నారు. అది తప్పు. ఈ సభలో గతంలో కూడా ఇటువంటి హత్యల మీద చర్చ జరిగింది. దురదృష్టం. నేను కూడా రాయల సీమ నుంచే వచ్చాను.అదృష్టమో, దురదృష్టమో కానీ ఇప్పటి ప్రతిపక్ష నాయకులు అప్పటి ముఖ్యమంత్రి రాయలసీమ వారే. అప్పటి ప్రతిపక్ష నాయకులు, ఇప్పటి ముఖ్యమంత్రి రాయలసీమ వారే. ఫ్యాక్షన్ కల్చర్ మీద మనందరం సీరియెస్‌గా ప్రయత్నం చేయాలి. గతంలో హత్యలు జరిగాయి. వాటి పరంపరగా కొనసాగుతున్నాయి. పరిటాల రవీంద్ర హత్య జరిగింది. భవిష్యత్తులో ఈ రకంగా రాజకీయ హత్యలు జరగకుండా, ఫ్యాక్షన్ రాజకీయాలకు పోకుండా, ఏం చర్యలు తీసుకుంటే మంచిది ఏ విధంగా అక్కడి వారి ప్రాణాలు కాపాడాలి అనేది చర్చిస్తే బాగుంటుంది. సమాజానికి బాగుంటుంది.

మ 12.50

ఎందుకంటే దురదృష్టవశాత్తు ఈ రోజు అధికారం ఏ వైపు ఉంటే ఆ వైపు ఫ్యాక్షనిస్టులు చేరిపోతున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆరోజు ఫ్యాక్షనిస్టులంతా తెలుగుదేశం పార్టీలో చేరారు. ఇప్పుడు సహజంగా కాంగ్రెస్ పార్టీలో చేరే ప్రమాదం ఉంటుంది. దయచేసి ప్రభుత్వం వైపు నుంచి జాగ్రత్తలు తీసుకుని ఫ్యాక్షనిస్టులను చేరతీయకండి. అలాగే ప్రభుత్వం తీసుకోవలసిన జాగ్రత్త ఏమంటే మచ్చ ఏదైతే వచ్చిందో అది రాకుండా చూసుకోవాల్సిన పరిస్థితి ఉంది. దేవేందర్‌గౌడ్ గారు మాట్లాడుతూ ఇంతకు ముందు మమ్ములను ఉద్దేశించి అన్నారు. వారు అన్నది కూడా కరక్టే. 1994 లో అనంతపురంలో కానీ తాడిపత్రిలో కానీ సభలు జరిపినప్పుడు మేము కూడా పాల్గొన్నాము. ఆ రోజున ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి, ప్రజాస్వామ్య హక్కులను కాపాడడానికి కానీ ఆ ప్రయత్నంలో మేము కూడా భాగస్వాములమే. అక్కడ ఫ్యాక్షనిస్టుల పాలన అధికారంలో ఉంటూ వచ్చింది. దీర్ఘ కాలంగా అక్కడ కాంగ్రెస్ అధికారంలో ఉంటూ వచ్చింది కాబట్టి కాంగ్రెస్‌పార్టీలో ఉన్న కొంతమంది ఫ్యాక్షనిస్టులు అటువంటి వాతావారణం సృష్టించిన మాట వాస్తవం. ఈ రోజు కూడా దేవేందర్‌గౌడ్ గారికి చెబుతున్నాను. మా పార్టీ ఖచ్చితంగా అటువంటి దాడులు కానీ, సభలు కానీ జరగకుండా ఉండే పద్ధతి కానీ ఉంటే మీతోబాటు మేము కూడా సహకరిస్తాము. అయితే ఆరోజున చేసిన దానికి ఆ తరువాత జరిగినదానిని మనం ఎట్లా సర్టిఫై చేయగలుగుతాము? 1994 తరువాత జరిగిన చరిత్ర ఈ సభలో ఈ ఆన్సర్‌లో కూడా ఉంది. అట్లాగే ఆ ప్రాంతంలో ఎవరిని అడిగినా చెబుతారు. ఎన్ని హత్యలు జరిగాయో, అడ్రసులు లేకుండా ఎట్లా అయ్యాయో, ఆ హత్యాకాండ ఈ హైదరాబాదు వరకు వచ్చి ఇక్కడ మాజీ ఎమ్.ఎల్.ఏ మీద ఎట్లా మర్డర్ జరిగిందో ఇవన్నీ కూడా ఉన్నాయి. మాజీ ఎమ్.ఎల్.ఏ నారాయణ రెడ్డి గారు చనిపోయారు. సానే చెన్నారెడ్డి ఇంటిమీదికి పోలీసు డ్రెస్‌లో పోయి కాల్చేశారు. ఆయన కుమారుడు సానె రమణారెడ్డిని హైదారాబాద్‌లో చంపారు. ఇవన్నీ కూడా వారు బలపరుస్తున్నారా? నేను చెప్పేది ఏమంటే ఈ హత్యాకాండ ఏ వైపు జరిగినా హత్యలు జరగకుండా వాటిని తీవ్రంగా ఖండించాలి. హత్యలు జరగకుండా ఉండే వాతావరణం ఏర్పడేలా సీరియస్‌గా ప్రయత్నం చేయాలి. ప్రభుత్వ ల్యాప్సెస్ ఉంటే ఎంక్వయిరీ చేయవలసిన అవసరం ఉంది. రాయలసీమ ప్రాంతంలో ఈ రోజున రాజకీయాలు ఎలా ఉన్నాయంటే ప్రజల మీద పెత్తనం. ప్రాంతాల మీద పెత్తనం కోసం చూస్తున్నారు. ఈ పెత్తనాలు. ఇవి ఎందుకు? ప్రజాధనం కొల్లగొట్టడానికి. నాకు గుర్తు ఉన్నంతవరకూ ఈ సభలో గతంలో చర్చ జరిగింది. ఫ్యాక్షనిజం మీద కమిటీ కూడా వేశారు. అలాగే హైకోర్టులో కేసు వచ్చింది. రాష్ట్రంలో తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలో ఉంది. హైకోర్టులో చాలా స్పష్టంగా వీరంతా ఫ్యాక్షన్ నాయకులు వీరికి ఎటువంటి టెండర్స్‌లో కానీ ఎటువంటివి లేకుండా చేయవలసిన అవసరం ఉందని సజెషన్ కూడా చేశారు. ఎవరూ పట్టించుకోలేదు. ఈ రోజు ప్రజాధనం కొల్లగొట్టడం కోసం, పెత్తనం కోసం తాపత్రయ పడుతున్నారు.

రవీంద్ర గారిని గౌరవిస్తాను. దురదృష్టవశాత్తు ఆయన చనపోయారు. ఆ బాధ ఉన్నప్పటికీ రవీంద్ర గారి యొక్క వ్యక్తిత్వాన్ని కూడా మనం ఇక్కడ ఆలోచించాలి. ఎందుకంటే ఒక వివాదాస్పదమైనటువంటి వ్యక్తిత్వం ఉన్నవారిని మనం పూర్తిగా పోషించడం మొదలు పెడితే ఆ తరువాత మనం సమర్థించుకునే పరిస్థితులలో పడతాము. గతంలో జరిగింది. భవిష్యత్తులో

కాంగ్రెస్ పార్టీ వారు కానీ, తెలుగు దేశం పార్టీ వారు కానీ ఈ రెండూ ప్రధాన పార్టీలు కాబట్టి భవిష్యతులో ఈ ఫ్యాక్షన్ నాయకులను తమ పార్టీలో లేకుండా దూరం పెట్టుకుంటే ఇటువంటి పరిస్థితి రాదు. ఫ్యాక్షన్ నాయకులు ఆ ముసుగులో వారు చేసే అరాచకాలు మనం సమర్థిస్తే ఆ తరువాత రిటాలియేషన్ తప్పనిసరిగా జరుగుతుంది. ఇప్పుడు శత్రు శేషం ఉండరాదని రవీంద్ర గారు చాలా చేశారు. శత్రు శేషం ఉండకూడదని కనపడిందంతా చేసుకుంటూ వెళ్లిన తరువాత రిటాలియేషన్ ఆ వైపు నుంచీ రాకుండా ఎట్లా ఉంటుంది? మద్దెలచెరువు సూరి జైలు లోపల నుంచే నడిపించారు అంటున్నారు. ఆయనను కూడా పూర్తిగా తప్పు పడతామా అంటే ఈ విషయంలో వారికి కూడా సహజంగా బాధ ఉంటుంది. వారి కుటుంబ సభ్యులను తండ్రిని పోగొట్టుకున్న పరిస్థితి ఉంటుంది. ఈ రెండు కుటుంబాల మధ్య వున్నంతవరకు అది మనం తప్పు పట్టడం లేదు కాని ప్రభుత్వం వైపు నుండి ఏమి చేస్తున్నారు? మద్దెలచెరువు సూరి జైలులో వుండి కుట్ర చేశారని పోలీసు డిపార్ట్‌మెంట్ నుంచి యస్‌పి చెబుతున్నారు. యస్‌పి అంటే ప్రభుత్వమే కదా. పేపర్లలో వచ్చింది సెల్ ఫోన్స్‌లో మాట్లాడారని. మొద్దు సీను యింటర్వ్యూ చూశాము. ఫలానా ఆయన చెబితే యిలా చేశాను అని ఆయన చెబుతున్నారు. జైలులో వుండి ఇటువంటి కుట్ర చేసే అవకాశం ఎలా వచ్చింది? జైలు అంటే మనిషి నేరం చేస్తే ఆ నేరానికి తగిన శిక్ష అనుభవించడానికి వెడతారు. అంతేగాని మరొక నేరం చేయడానికి ప్లాన్ చేసే అవకాశం కలిగించడానికి జైలుకు వెడతారా? జైలులో ఏమి జరుగుతోంది? ఈ విషయం ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచించాలి. ఈరోజు ఈ ప్రభుత్వం వుంది. రేపు మరొక ప్రభుత్వం రావచ్చు . ఈ రకంగా ఎవరైనా కాని ఈ పద్ధతిలో జైలులో వుండే నేరస్థులకు ప్లాన్ చేసే అవకాశం యిస్తే, బైట ఆపరేషన్ చేసే పరిస్థితి వుంటే ఎవరికీ రక్షణ వుండదు. జైలు శాఖ ఏమి చేస్తోంది? ఇది వాస్తవమేనని యస్‌పి చెబుతున్నారు. ప్రభుత్వం వైపునుండి ఏమి స్పందిస్తారో చెప్పాలి. ఎంత తమాషా అంటే, మర్డర్ జరిగిన తరువాత బయట వుండే నేరస్థులు ఎవరినీ పోలీసులు అరెస్ట్ చేయలేదు. చాలా హాస్యాస్పదమైన విషయం . పోలీసులు ఎవరినీ అరెస్ట్ చేయకుండానే వారే వచ్చి లొంగిపోతున్నారు. ఆ లొంగిపోయిన వారి కథనాలు పత్రికల్లో చదువుతున్నాము తప్ప పోలీసులు సీరియస్‌గా యిన్వెస్టిగేట్ చేయలేదు. సిబిఐ వారు వచ్చారు. మంచిపనే చేశారు. ఈ రకంగా తన మీద అప్రతిష్ట రాకుండా ప్రభుత్వం వెంటనే కేసును సిబిఐకి ట్రాన్స్‌ఫర్ చేశారు. మొట్టమొదటి రోజే ఈ రకంగా ప్రకటించడం హర్షణీయం . సిబిఐ వారు వచ్చేవరకు యిన్వెస్టిగేషన్ ఎక్కడా సీరియస్‌గా చేయలేదు. చేయకుండా వూరికే వున్నారా అంటే అదీ లేదు. రోజుకు ఒక కథ వస్తోంది. అరెస్ట్ అయిన వారు ఏమి చెబితే అదంతా పత్రికల్లో వచ్చింది. ఈ పద్ధతిలో వాతావరణాన్ని సృష్టించడం కరెక్ట్ కాదు. ఇదరి మంచి పద్ధతి కాదు. పోలీసు శాఖకు తగదు. ఎంతో అప్రతిష్టకరమైన విషయం . ఇప్పుడు చూస్తే కొత్త కొత్త విషయాలు బయటకు వస్తున్నాయి. కాబట్టి పోలీస్ డిపార్ట్‌మెంట్ యొక్క ల్యాప్సెస్, జైలు ల్యాప్సెస్ ఏమి వున్నాయనేది కూడా సీరియస్‌గా ప్రభుత్వం ఆలోచించాలి. నా అభిప్రాయంలో మీనా ఎంత మంచి ఆఫీసర్ అయినా కావచ్చు, మీనా గురించి మాటి మాటికి బయట ప్రచారం వస్తోంది. ఇక్కడ కూడా చర్చ వస్తోంది. ఆయన మంచి ఆఫీసరే కావచ్చు. ఆయన మీద ఎలిగేషన్ చేయాలని ఈ వేదికను వాడుకోవడం లేదు. ఒక వ్యక్తి మీద ఒక ప్రధాన ప్రతిపక్ష పార్టీ మాటిమాటికి యితను వుంటే మాకు న్యాయం జరగదు అంటే అతనిని కంటిన్యూ చేయవలసిన అవసరం లేదు. ఈ ఒక్క ఆఫీసర్ తప్ప ఇంక ఎవరూ మంచి ఐపియస్ ఆఫీసర్స్ దొరకరా? వారిని ఆ రకంగా కంటిన్యూ చేస్తున్నారంటే వారి ఆరోపణకు అవకాశం, తావు, పునాది యిచ్చినట్లే. ఎందుకు ఈ అవకాశం యిచ్చిందో ప్రభుత్వం వైపు నుండి ఆలోచించాలి. తప్పకుండా అతన్ని పక్కకు పెట్టి ట్రాన్స్‌ఫర్ చేయండి. వేరే ఆఫీసర్‌ను యిన్‌ఛార్జ్‌గా పెట్టండి.

( ఇంటరప్షన్స్ )

నేను చెప్పదలచుకున్నది ఏమంటే ప్రభుత్వ వైఖరి యిదే అయితే దానికి మేము చెప్పేది ఏమీ లేదు. మేము చేయగలిగింది ఏమీ లేదు. మీరు సిబిఐ ఎంక్వయిరీ వేసి మంచిపనే చేశారు. ఒక ఆఫీసర్ మీద మాటిమాటికి ఎలిగేషన్స్ పెడుతున్నారు. ఆ ఆఫీసర్ మీద పెట్టే ఎలిగేషన్స్ కరెక్ట్ అని గాని, తప్పు అని గాని యిక్కడ నేను జడ్జ్‌మెంట్ చెప్పడం లేదు. దానికి కూడా మనం ఎందుకు స్కోప్ యివ్వాలి? మంచి ఆఫీసర్‌ను వేయండి. ఒకప్పుడు ముఖ్యమంత్రిగారే చెప్పారు. ఏ ఆఫీసర్ మీద నాకు ఏమీలేదు, ఎవరైనా వుండవచ్చు, ఏ ఆఫీసర్‌ను ట్రాన్స్‌ఫర్ చేయము అన్నారు. గతంలో తెలుగుదేశం అధికారంలో వున్నప్పుడు వున్న

ఆఫీసర్స్‌నే కం టిన్యూ చేస్తామని అన్నారు. తెలుగుదేశం పార్టీ వారే మాకు యిక్కడ న్యాయం జరగడంలేదు అన్నప్పుడు వారికి ఆత్మవిశ్వాసం కలుగజేయాలి. ప్రజలకు సందేశం పోవాలి. ఒకవ్యక్తిని పోగొట్టుకున్నాము. మాకు అన్యాయం జరుగుతోంది అని చెప్పినప్పుడు రాష్ట్రంలో ఆఫీసర్సే లేరా? ఆ ఆఫీసర్‌ను ట్రాన్స్‌ఫర్ చేయడంలో what is wrong in it? రాష్ట్రంలో చాలామంది ఐపియస్ ఆఫీసర్స్ వున్నారు. ఆరకంగా వారిని తీసుకుంటే మంచిది. ఎందుకంటే పేపర్లలో వచ్చి ంది. ఫ్యాక్ట్ అవునో కాదో హోం మినిస్టర్‌గారు చెప్పాలి. మర్డర్ జ రిగితే సీరియస్‌గా యిన్వెస్టిగేషన్ వైపు పోలీస్ డిపార్ట్‌మెంట్ పోవాలా? లేక సిఐకి మెమోస్ యివ్వాలా? ఎందుకంటే ఆ రకంగా యఫ్‌ఐఆర్ రికార్డు చేసినందుకు అతనికి మెమో యివ్వడం ఏమిటి? మెమోస్ యిస్తే అది ఏరకంగా యిన్వెస్టిగేషన్‌కు తోడ్పడుతుంది? ఏమి అర్థం వస్తుంది? ఆరకమైన ఆరోపణలకు ఎందుకు స్కోప్ యివ్వాలి? హోం మినిస్టర్ గారు జవాబు చెప్పవలసిన అవసరం వుంది. ఈ రకంగా తెలుగుదేశం వారు గతంలో వాడుకోలేదా అంటే వాడుకున్నారు. చాలా స్పష్టంగా చెబుతున్నాను. తెలుగుదేశం వారు గతంలో అధికారంలో వున్నప్పుడు పోలీస్ డిపార్ట్‌మెంట్‌ను వాడుకున్నారు. ఆరోపణలు వారు చేశారు కాబట్టి మేము చేస్తాము అనడం సబబు కాదు. మేము చేశాము కాబట్టి మీరు చేస్తారు, మీరు చేశారు కాబ ట్టి మేము చేస్తాము అంటే యిదంతా ఎక్కడికి పోవాలి? వారు తప్పు చేసి వుండవచ్చు కాని మీరు ఎందుకు తప్పు చేయాలి?

మా దగ్గర చిత్రాతిచిత్రమైన ఆఫీసర్‌ను వేశారు. గత ప్రభుత్వం ప్రతిపక్షాలను అణచివేయాలనే వుద్దేశమో ఏమో కాని మా దగ్గర విద్యుత్ ఉద్యమంలో మేము ఆందోళన చేస్తూ దిష్టిబొమ్మను కాలుస్తే సెక్షన్ 307 క్రింద కేసు పెట్టారు. మనిషిని కాలుస్తే సెక్షన్ 307 క్రింద కేసుపెట్టాలే గాని దిష్టిబొమ్మను కాలుస్తే ఎందుకు పెడతారు? సెక్షన్ 307 క్రింద కేసులు పెట్టి మా పార్టీ కార్యకర్తలను కడప జైలుకు పంపిన గొప్ప చరిత్ర వారికి వుంది. కాబట్టి ప్రజాస్వామ్యం గురించి వారు చెప్పిందంతా కరెక్టు అని కాదు గాని యిటువంటి అవకాశం ఎందుకు యివ్వాలి? ఆ ఆరోపణలకు అవకాశం ఎందుకు యివ్వాలి?

మ.1.00

ఒక వ్యక్తి – ఆ వ్యక్తి ఎవరైనా కావచ్చు – కోడెలశివ ప్రసాద్ నాకు గురువు అంటాడు. ఇంకా ఏదో అంటాడు, అతన్ని ఏదో అన్నందుకు చంపేను అంటాడు. ఈ రాష్ట్రంలో లేడా అతను? ఒక వ్యక్తి నేను కళ్లలో కాల్చి చంపాను, తలలో కాల్చి చంపేను అంటున్నాడు. ఈ రకంగా ఒక హైర్డ్ ఎసాసినేట్ అంటూవుంటే,అతన్ని ఎందుకు పట్టుకోలేకపోతున్నాము? ఏమయింది మన వ్యవస్థ? ఆఫ్టరాల్ ఒక హైర్డ్ ఎసాసినేట్ సభలు చేసే పరిస్థితి వుంటే ఎందుకు అరెస్ట్ చేయలేకపోతున్నారు? హోం మినిస్టర్ గారు జవాబు చెప్పాలి. యస్‌పిలు మాటమాటకి ఎందుకు స్టేట్‌మెంట్స్ యిస్తున్నారు? ఇటువంటి హైర్డ్ ఎసాసినేట్స్ ఎవరున్నా అది సమాజానికి నష్టం . ఏ పార్టీ అధికారంలో వున్నా శాంతిభద్రతలు రక్షింపబడాలి. ప్రతిఒక్కరు ఫ్రీగా తిరగగలిగే వాతావరణం వుండాలి. ఎవరైనా ప్రాణానికి రక్షణ కావాలని కోరితే ప్రభుత్వం రక్షణ కల్పించాలి. పోలీస్ డిపార్ట్‌మెంట్ భ్రష్టుపట్టకుండా చూడండి. రాజకీయాలు ఆ డిపార్ట్‌మెంట్‌లో ప్రవేశించకుండా చూడండి. పరిటాల రవి గారి హత్యపై థరో ఎంక్వయిరీ జరిపించండి. ఆ తరువాత జరిగిన సంఘటనలపై, బస్సుల కాల్చివేతపై ట్రేడ్ యూనియన్‌లో వున్న వ్యక్తిగా నేను బాధపడుతున్నాను. గతంలో చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా వుండగా పదేపదే చెప్పేవారు. ఆర్‌టిసి లాభాల్లో నడవలేకపోవడానికి కార్మికులు కారణమని వారు అనేవారు. కార్మికుల మీద పనిభారం పెంచారు. ఈనాడు ఆర్‌టిసికి రు. 20 కోట్లు నష్టం వాటిల్లితే ఎవరు ఆ భారాన్ని మోయాలి సర్? గతంలో ఉచిత విద్యుత్ కొరకు జరిగిన గొడవల సందర్భంగా డేమేజ్ అయిన బస్‌లను ఊరేగింపుగా తిప్పారు. ఈనాడు 520 బస్సులు డేమేజ్ అవుతే ఎవరు బాధ్యులు? ఆర్‌టిసికి జరిగిన నష్టాన్ని భర్తీ చేయండి. నష్టాన్ని రికవరీ చేయండి. ఆర్‌టిసి నష్టపోకుండా చూడాలని, ప్రభుత్వం వైపు నుండి ఆదుకోవాలని కోరుతున్నాను. అధ్యక్షా, చివరిగా ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. ఆర్‌వోసి పేరుతో గతంలో సానె చెన్నారెడ్డిని, సానె రమణారెడ్డిని, ఓబుల్‌రెడ్డిని, నారాయణరెడ్డిని చంపడం జరిగింది. ఆర్‌వోసి నాయకుడిని తెలుగుదేశం పార్టీలో చేర్చుకోవడం న్యాయమా? ఇటువంటి రాజకీయాలను ఎంకరేజ్ చేస్తే ఏమి సందేశం పోతుంది? సురేష్ భార్య పార్టీ నాయకురాలు. హత్యా రాజకీయాలను

దయచేసి తెలిసి ఎంకరేజ్ చేయవద్దని కాంగ్రెస్ వారిని కోరుతున్నాను. ఈ రాష్ట్రంలో మంచి పరిపాలన అందించడం కోసం ప్రజలు మిమ్ములను యిక్కడకు పంపారు. ప్రజలకు మంచి చేయండి, హత్యారాజకీయాలను లేకుండా చేయండి. ప్రజలు హర్షిస్తారు. ఆరోపణలు లేకుండా ప్రభుత్వం నడవాలని, ముఖ్యమంత్రి ఆరకంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, సిట్టింగ్ శాసనసభ్యుడు పరిటాల రవి దారుణంగా హత్యగావింపబడడాన్ని సిపిఐ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నది. ఈ అంశం పైన ఎవరికి కూడా విబేధం వుండవలసిన అవసరం లేదు. ఫ్యాక్షనిజం కొన్ని జిల్లాలలో సీరియస్‌గా వున్న అంశం యిక్కడ మనం చర్చిస్తూ వున్నాము. ఈయొక్క ఫ్యాక్షనిజం ఇవాళ వచ్చిందా, నిన్న వచ్చిందా, ఎప్పుడు వచ్చింది, ఎట్లా వచ్చింది, దీని పూర్వాపరాలు ఏమిటి అనేదిఒకసారి లోతుగా పరిశీలన చేయవలసిన అవసరం వుంది. ఒకసారి మనం చూసినట్లయితే ఫ్యూడల్ నేపథ్యంలో గ్రామీణ పెత్తందార్లు, భూస్వాములు తమ పెత్తనం నిలబెట్టుకోవడం కోసం కొంతమంది గూండాలను తోడు తీసుకొని యితరులపై దాడి చేయించే సంస్కృతి వుండేది. ప్రధానంగా ఆరోజున బలం లేనివారు, బలహీనులు అణచబడేవారు. గత 100, 150 సంవత్సరాల నాటి సంస్కృతి రాను రాను అదేవిధంగా కొనసాగుతూ వచ్చింది. ఈనాడు మనం ప్రజాస్వామ్య వ్యవస్థలో వున్నాము. గతాన్ని ఒకసారి నెమరు వేసుకోవలసిన అవసరం వుంది. గతం గురించి ఒకసారి పరిశీలన చేయవలసిన అవసరం వుంది. ఈనాడు మనం 21వ శతాబ్దంలో వున్నాము. నాగరికత వెల్లివిరిసిన ప్రపంచంలో వున్నాము. ఇలాంటి దశలో గత కాలం నాటి ముఠాలు, ఫ్యాక్షనిస్టులు, హత్యాకాండలు హద్దులేని పద్ధతుల్లో పెరగడం , వారి దాడులు అంతులేకుండా పోవడం అనే విషయాలపై ఈనాడు మనం ఆలోచించవలసిన అవసరం వుంది. తెలుగుదేశం పార్టీకి సంబంధించి ' మా శాసనసభ్యుడు చనిపోయాడు. మేము తీవ్ర ఆవేదనతో వున్నాము' అని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు గతంలో అనేకమంది హత్యగావింపబడ్డారు. శాసనసభ్యులు హత్యగావించబడ్డారు. మండలాధ్యక్షులు హత్యగావించబడినట్లు వారు స్పష్టంగా చెప్పారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీలకు ప్రధానమైన గుర్తింపు వచ్చిన తరువాత ఈనాడు రాజకీయ పార్టీలలో ఫ్యాక్షనిజంను ఎవరు పెంచి పోషిస్తున్నారు? ముఠాలవారికి ఎవరు అవకాశం కల్పిస్తున్నారు అనే విషయం మనం అర్థం చెసుకోవలసిన అవసరం వుంది. 1992లోనే వోరా కమిటీ రిపోర్టులో వారు స్పష్టంగా చెప్పారు. క్రిమినలైజేషన్ ఆఫ్ పాలిటిక్స్, రాజకీయాల్లో హంతకులు, గూండాలు ప్రవేశించారు. రాజకీయాలు కలుషితం అవుతున్నాయి. ప్రజాస్వామ్యం ఒక రకమైన గందరగోళంలో కొనసాగుతున్నది. ప్రజాస్వామ్యానికి మచ్చ వచ్చింది అనేఅభిప్రాయం ఆయన వ్యక్తం చేసిన విషయం గమనంలోకి తీసుకోవలసిన అవసరం వుంది. ఈనాడు రాజకీయ పార్టీలవారు ముఠాలను తాము ఉపయోగించుకోవడం కోసం, తద్వారా రాజకీయాల్లో గెలవడం కోసం గ్రామపంచాయతి లెవెల్ నుండి శాసనసభ లెవెల్ వరకు వారిని వెంట వేసుకొని వచ్చి ఉపయోగించుకునే పరిస్థితి వున్న విషయం యిక్కడ గుర్తుంచుకోవాలి. అందుకనే ఆ ముఠాలకు సంబంధించిన వారు వారికి అండగా మారణాయుధాలను వెంటవేసుకొని విచ్చలవిడిగా ముందుకు సాగుతున్న పరిస్థితిని చూస్తున్నాము. కొన్ని జిల్లాలలో పొలాలకు, శుభకార్యాలకు మారణాయుధాలను తీసుకుపోతున్న సంస్కృతిని చూస్తూ వుంటే మనం ఎటునుండి ఎటు పయనిస్తున్నామనేది అర్థం కావడం లేదు. నిర్లక్ష్యంగా ఆయుధాలు తీసుకుపోవడం సాంప్రదాయంగా తయారవుతోంది. రాజకీయ నాయకులు ఎలక్షన్స్‌లో వారిని ఉపయోగించుకోవడం, కాంట్రాక్టర్స్‌గా, వ్యాపారం చేసేవారిగా ముఠానాయకులు తయారై , ' మేము రాజకీయ పార్టీలకు ఎందుకు సహకరించాలి? మేమే రాజకీయాలలోకి వస్తాము' అని హంతకులు, గూండాలు, ఫ్యాక్షనిస్టులు రాజకీయాల్లోకి వచ్చి ఎవరు అధికారంలో వుంటే వారిని ఆశ్రయించి వారి పార్టీలో చేరి పదవుల్లో కొనసాగుతున్న పరిస్థితులు వున్నాయి. ఈ రాష్ట్రంలో ఈ విధంగా ఫ్యాక్షనిజం పడగ విప్పి గందరగోళంగా తయారై శాంతిభద్రతలకు హెచ్చరికగా, భంగం కలిగిస్తున్న విషయాన్ని అర్థం చేసుకోవాలి. ముఠా నాయకులు తమప్రయోజనాలకు అనుగుణంగా పార్టీలను మారుతున్న విషయం గమనించవలసిన అవసరం వుంది. ' ఏ ఎండకు ఆ గొడుగు ' సామెతలాగా ఏపార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీ నీడన చేరి తమ ప్రాబల్యాన్ని పెంచుకోవడానికి ,తమ ముఠా బలాన్ని పెంచుకోవడానికి , అందివచ్చిన అవకాశాలను ఉపయోగించుకోవడానికి వీరు ఆలోచిస్తున్న విషయం మనం గుర్తుంచుకోవలసిన అవసరం వుంది. జైళ్లలో వుండవలసిన వారికి పోలీసులు రక్షణ కల్పించే పరిస్థితి మన రాష్ట్రంలో వుంది. అందువల్లనే ఫ్యాక్షనిజం పెంచి పోషించబడుతూ, ముందుకుసాగే పరిస్థితి ఏర్పడుతోంది.

ఇటువంటి పరిస్థితుల్లో సభ్య సమాజం అటువంటి ఫ్యాక్షనిస్టులకు రక్షణ కల్పిస్తూ వుంటే , సిగ్గుతో తల వంచుకునే పరిస్థితి ఏర్పడుతోంది. ఇక్కడి రాజకీయ పార్టీలను నేను సూటిగా ప్రశ్నిస్తున్నాను. గతంలో చాలా కాలంగా కాంగ్రెస్ ఈ రాష్ట్రంలో అధికారంలో వుంది. 1983లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తరువాత పరిస్థితులను చూస్తే కొన్ని ముఠాలు కాంగ్రెస్ పార్టీకి వుంటే, కొన్ని ముఠాలు తెలుగుదేశం పార్టీలో వున్న పరిస్థితి కనబడుతుంది. ఎవరి ముఠాలను వారు ప్రోత్సహించడం వల్ల , వారిని రాజకీయాల్లో ఉపయోగించుకోవడం వల్ల, ముల్లును ముల్లుతోనే తీయాలనే నెపంతో ముఠాలను ప్రోత్సహించడం వల్ల రాజకీయాలపై ఏహ్యభావం కలిగే పరిస్థితి ఏర్పడుతోంది. వారికి పార్టీ టికెట్స్ యిచ్చి పదవులను కట్టబెట్టడంవల్ల ఈ రకమైన పరిస్థితి, ఫ్యాక్షనిజాన్ని పెంచి పోషించే పరిస్థితి ఏర్పడుతోంది.
మ 1.10

ఒక సామెత ఉంది. శివుడు భస్మాసురునికి వరం ఇచ్చి చిక్కులు తెచ్చుకున్నాడు. కొన్ని రాజకీయ పార్టీలు వీరిని దరి చేర్చుకుని చిక్కులలో పడ్డారు. ఈ రకమైన పరిస్థితి మన రాష్ట్రానికి దాపురించింది. అందువల్ల దీనికి సంబంధించి కూడా అప్పుడప్పుడు మీడియాలో చూస్తుంటాము. మీడియా వారు కూడా చాలా సందర్భాలలో మంచి పాత్రలు పోషిస్తున్నారు. కానీ అప్పుడప్పుడు ఇలాంటి సంఘటనలు ఎక్కువగా చూపించి దానికి ప్రోత్సాహం కల్పించే పరిస్థితి కనపడుతోంది. ఫ్యాక్షనిస్టులు తెలుగుదేశం పార్టీలో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. వారి పరిస్థితి గురించి ఇప్పటికైనా రాజకీయ పార్టీలు ఏమి ఆలోచిస్తున్నారో, ఏ రకమైన చర్యలు తీసుకోబోతున్నారు అన్న విషయం ఎవరి నుంచీ కూడా మనకు స్పందన కనిపించడం లేదు. ఫ్యాక్షనిజాన్ని అంతం చేస్తాము అన్న చిత్తశుద్ధి తెలుగుదేశం పార్టీ వారికి, కాంగ్రెస్ పార్టీ వారికి ఉన్నదా? ఈ రోజు స్పష్టం చేయవలసిన అవసరం ఉంది. మేము భవిష్యత్తులో ఈ ఫ్యాక్షనిజాన్ని అంతం చేయడానికి చిత్తశుద్ధితో కట్టుబడి ఉంటాము, ఇటువంటి వారికి భవిష్యత్తులో టికెట్లు ఇవ్వము అనే పద్ధతిలో వారు జవాబు చెప్పవలసిన అవసరం ఉంది. కాంగ్రెస్ పార్టీకి సంబంధించి కుడా చెబుతున్నాము. మంచి ఫలితాలు రావు. వీరిని తప్పనిసరిగా అణచి వే స్తామని చెప్పి తమ చిత్తశుద్ధిని ప్రదర్శించవలసిన అవసరం ఉంది. అలా కాకుండా ఆరోపణలు చేసుకోవడానికి చూస్తున్నారు. ఇటువంటి పద్ధతిలో జరిగితే మంచి ఫలితాలు రావని చెప్పి నేను ఈ సందర్భంగా మీ దృష్టికి తెస్తున్నాను. మీ అంద రికీ తెలుసు. ఎలక్షన్‌కంటే ముందు డా.జయప్రకాష్ నారాయణ్ గారు తెలుగు దేశం పార్టీలో, కాంగ్రెస్ పార్టీలో కూడా ఫ్యాక్షనిస్టులు ఉన్నారు, వీరికి టికెట్లు ఇస్తే ప్రజాస్వామ్యం గందరగోళంలో పడిపోతుంది అని హత్యలకు నిలయం అయిపోతుంది, ఘర్షణలకు నిలయంగా మారిపోతుంది అని చెప్పారు. అలాటి వారికి టికెట్లు ఇవ్వడం మూలంగా ఇలాంటి గందరగోళ పరిస్థితులు వస్తాయి. ఇవ్వాళ అదే పరిస్థితి కనపడుతోంది. రాష్ట్ర ప్రభుత్వం పరిటాల రవీంద్ర హత్య అనంతరం స్పందించి వెంటనే సి.బి.ఐ కి అప్పగించడం మంచి పరిణామం. అయితే ఈ మధ్య కాలంలో అనేక వార్తలు చదువుతున్నాము. గందరగోళం కల్పించే పద్ధతులలో జైలు నుంచి దీనికి సూత్రధారి సూరి ద్వారా ఈ హత్యకు ప్రణాళిక రూపొందించబడింది, ఈ రకమైన చర్యలు తీసుకోబడుతున్నాయి అంటూ అనేక రకమైన వార్తలు వస్తున్నాయి. ఏది ఏమైనా ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి శంకించడం లేదు. కాకపోతే రాజశేఖర రెడ్డి గారి కుమారుడి పేరు, దివాకర రెడ్డి గారి పేరు ఉండడం వల్ల ఎవరు ఈ రకమైన పరిస్థితి కల్పిస్తున్నారో చూడాలి. సిబిఐ కాని, పోలీసులు కానీ పరిశీలన చేస్తే ఎక్కడా వారి ఇన్వాల్వ్‌మెంట్ లేని పరిస్థితి ఉంది అన్నది కనపడుతోంది. ఇలాంటి దశలో అనవసరమైన విషయాలలో రాజకీయం చేసి లబ్ధి పొందడం కరక్టు కాదు. అందువల్ల ఈ ఫ్యాక్షనిజాన్ని అంతం చేయడానికి కాంగ్రెస్ పార్టీలో కాని, తెలుగు దేశం పార్టీ లో కానీ టికెట్లు ఇవ్వకుండా ఉంటారా? టికెట్లు ఇవ్వము అని ప్రతిజ్ఞ చేస్తారా? అని ఈ సందర్భంగా అడుగుతున్నాను. అలాగే ఈ హత్యకు సంబంధించి సరైన విచారణ జరగాలి. ఏది ఏమైనా భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా సీరియస్‌గా తీసుకుని కఠినమైన చర్యలు తీసుకోవాలి. దోషులను శిక్షించేలా ప్రభుత్వం వైపు ఆలోచన చేయాలని కోరుతున్నాను. హత్య అనంతరం జరిగిన పరిణామాలను చూసుకుంటే ఎవరికి కోపం వస్తే వారు ఆర్‌టిసి పైన ప్రతాపం చూపిస్తున్నారు. ఆర్‌టిసిని టార్గెట్‌గా తీసుకుంటున్నారు. బస్‌లను తగులబెట్టడం, అద్దాలను పగులగొట్టడం చేస్తున్నారు. గతంలో కూడా అధికారంలో ఉన్నప్పుడు ఇలాంటి చర్యలు చేయడం కరక్టు కాదని గత ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఇప్పుడు కూడా అలాంటి ఘర్షణలు

జరగడం చాలా బాధాకరం. ఆర్‌టిసిని సేవ్ చేయవలసిన అవసరం ఉంది. కాపాడవలసిన అవసరం ఉంది. ఆర్‌టిసి ని ఎవరు ధ్వంసం చేస్తే వారి నుంచి రికవరీ చేయడానికి చర్యలు తీసుకుంటే మంచిది. ఈ రెండు ప్రధాన పార్టీలు కూడా ముఠానాయకులకు ఫ్యాక్షనిస్టులకు సంబంధించిన కుటుంబాలకు భవిష్యత్తులో టికెట్లు ఇవ్వకుండా చర్యలు తీసుకుని ఆ రకమైన పద్ధతిలో రెండు పార్టీలు ముందుకు రావాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని, రెండు పార్టీలను కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

SRI AKBARUDDIN OWAISI(Chandrayanagutta): Speaker Sir, The killing of Telugu Desam Member Paritala Ravi in broad day-light when he was attending a meeting at the Party Office in Anantapur on January 24th needs to be condemned by one and all. There is no place in a Democracy for violence, and more so for political and factional killings. It is unfortunate that such killings continue to occur and those who would like to settle their factional or political scores by indulging in such killings do not spare even important functionaries.

We do not believe the mutual allegations of Telugu Desam and Congress against each other in connection with Paritala Ravi's murder. The Congress Government has done well by promptly entrusting the case to Central Bureau of Investigation. Before CBI formally took over the investigation, State CID achieved a break-through in the case and arrested several accused persons who had a role in the killing.

The main accused is still at large and he has openly threatened in a TV interview that he would surrender after targeting two of Paritala Ravi's close followers. I don't understand how the police failed to nab him when the TV cahnnels were able to get his interview. Several special teams are said to have been formed by the police but he continues to be elusive. It reflects on the ability of the police to nab the culprits who are involved in henious crimes.

In any case, the CBI is probing the case from all angles and let us not conduct a parallel inquiry by making observations or allegations which may tend to make the job of the CBI difficult. The needle of suspicion in the Paritala Ravi murder case points to Gangula Suri who is undergoing life imprisonment in connection with the Jubilee Hills car bomb blast case in which 26 innocent lives were lost in November, 1997 when the prime target - Paritala Ravi - had escaped unhurt. Whether Suri is the mastermind behind Ravi's murder now is for the CBI to establish conclusively.

It is ironical that Paritala Ravi was killed, even though he enjoyed heavy police security apart from his personal security, in a meeting place in a town in the presence of hundreds of other Telugu Desam functionaries. This reflects the sad state of affairs on the law and order front where the criminals and assassins feel emboldened to perpetrate their fatal attacks with impunity.

Paritala Ravi's murder is also all the more condemnable since it occurred even as the Telugu Desam sought adequate protection and safety from attacks by alleged factional rivals on its leaders and cadres since May 2004 when there was a change of Government in the State. With Paritala Ravi's killing, as many as 46 Telugu Desam leaders or cadres have been killed all over the State in the last nine months.

All these killings have occurred even as the Telugu Desam represented to the President of India, the Prime Minister, the National Human Rights Commission, the Union Home Minister, the State Governor, apart from the Chief Minister and the State Home Minister. Chandrababu Naidu had visited Delhi to represent the matter to these constitutional authorities but the spate of killings did not stop but rather culminated in the murder of Paritala Ravi.

During his nine-year rule, Chandrababu Naidu had claimed to have put down factional violence with an iron hand. Factional killings and riotings and other faction-related crimes had supposedly come down with formation of Maitri Committees in faction-ridden villages in Rayalaseema as well as in Prakasam and Guntur. But such claims proved to be partially true since faction or vendetta killings peaked during the Telugu Desam rule and continued even under the Congress regime now.

Our Congress friends say that scores of Congress activists were murdered during the earlier Telugu Desm rule. In fact, the State witnessed 1361 factional and political murders between 1989-2004. The tally included 390 during the previous Congress rule (1989-94) and 971 under the Telugu Desam regime (1995-2004). The victims included 639 belonging to Congress and 555 to TDP and the remaining 167 were from other Parties such as BJP, CPI and CPI-M.

Moreover, there has been a spurt in political violence and factional murders since the Congress came to power in May last year. It is not that only the Telugu Desam men are getting killed in political and factional clashes. The Congress has also accounted for a number of casualties in the last nine months. Most of these factional and political murders have been reported from Anantapur district - which has been turned into killing fields by the rival parties.

To put down such violence, the present Government has ordered some stern measures such as externment or preventive detention of factionalists indulging in violence, withdrawal of police gunmen from those facing criminal charges, deployment of additional forces in villages etc., A tough officer RP Meena was posted as IGP, Rayalaseema. A close vigil was kept on the known faction leaders. But all these measures failed to stem the tide of factional and political killings.

According to the figures released by the State police, raids were conducted on factional villages and 41,463 country-made bombs and 531 illicit weapons were seized in Rayalaseema region last year. Matka was curbed in Anantapur and Cuddapah districts through which factionists were getting illegal income to perpetrate their activities. A total of 6036 gambling-related cases were booked in Rayalaseema in 2004. The number of rioting cases owing to faction feuds had gone up due to the General Elections.

I remember that when the issue of factional and political murders figures in this august House during the budget session and winter session last year, the Hon'ble Home Minister K. Jana Reddy had given assurance that the Government would take all measures necessary to put down this menace.

He had stated that the Government would impose "punitive tax" on faction-ridden villages, invoke Anti-Goonda Act and Preventive Detention Act against anti-social elements and factional offenders and even extern some of them from the affected areas in a bid to curb violence. All the senior police officers, from Rayalaseema IGP and Anantapur DIG to Superintendents of Police and DSPs were reshuffled in Rayalaseema. Operation Blue Fox was launched to put down factional violence.

During the Telugu Desam rule, the issue of factionalism was studied in-depth by two panels: the Cabinet-Committee on peace and harmony headed by then Home Minister T. Devender Goud and the House Committee on Factional Violence in Rayalaseema under the Chairmanship of G.S.S.Sivaji.

The Cabinet Sub-Committee came up with several important suggestions for curbing factional violence. The Sub-Committee had suggested that all the political parties should not issue tickets to factionalists to contest in any elections; that they should not appoint factionalists to any nominated/elected public post in the State and that the Government should not allow the factionalists to participate in tenders. But what has the previous Telugu Desam regime and the present Congress Government done in this regard, except ignoring these recommendations contemptuously?

The Cabinet Sub-Committee had recommended that the nexus between faction leaders and police officials at lower levels should be broken and that provision of gunmen for security to the factionalists be withdrawn. This Sub-Committee had also suggested that the judicial system should be toned up for quick disposal of the long-pending cases relating to faction crime by setting up special courts and that the bail provisions should be made more stringent. The panel also recommended that a package should be announced for rehabilitation of factionalists and their victims.

The House Committee, on its part, made an in-depth analysis of factionalism in terms of historical back-ground, causes for prevalence of factionalism, geographical, social, economic and political dimensions of factionalism and the failure of administration to tackle the menace. the House Committee suggested social ostracization of factionalists to delink factionalism from politics.

This panel had also recommended a special package for Rayalaseema with focus on promotion of literacy, provision of irrigational facilities, creation of employment avenues and distribution of surplus lands. On the administratibve side, the House Committee had suggested enactment of a separate legislation to deal with factional violence, apart from several other measures. But the House Committee report was also consigned to the waste-paper basket by the powers-that-be.

The Congress Government has also appointed an inquiry commission to probe into all the cases of factional and political murders in Anantapur district in the last 16 years, from 1989 onwards. The Commission has also been asked to probe the killing of Paritala Ravi. Several hundred factional murders took place in anantapur district in these years and the Commission will take time to submit its report.

I would like to urge the present Government to take effective steps to check factional violence. The suggestions of the Cabinet Sub-Committee and House Committee need to be considered for evolving an action plan to curb the menace of factionalism once and for all. There is an urgent need to put a full stop to this cycle of mindless, senseless and fruitless cycle of factional and political violence. Both the Congress and Telugu Desam need to evolve a consensus on this issue because they have had contributed to factionalism in Rayalaseema region all these years.

On behalf of my Party, I would also like to place on record our dis-approval of the large-scale arson and violence let loose by the Telugu Desam leaders and cadres all over the State in the aftermath of the killing of Paritala Ravi on January 24 and sporadic incidents during the State bandh organized by the Telugu Desam on January 25th. For several hours on the fateful day, the Telugu Desam men took to the streets and indguled in mayhem and the police remained mute spectators to this orgy of violence and wanton destruction of public properties.

Our Telugu Desam friends are supposed to belong to a disciplinary Party but what they did is awful. They burnt down 86 RTC buses, damaged 557 RTC buses, destroyed 70 Government properties as well as the properties of 18 Congress-men, damaged several police vehicles and assaulted 12 Congress-men and two Police Officers. The Police registered 440 cases against Telugu Desam leaders and cadres, including several MLAs and former Ministers in connection with these violent incidents. By unleashing the brute force of his Party cadres, Chandrababu Naidu has brought little credit to himself.

With these words, I conclude my speech.

Thank you very much for giving me this opportunity and hope that the State Government would take measures to stop this factional politics and criminal politics of State of Andhra Pradesh.
మ.1.20

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఈ చర్చ మొదలయ్యే టప్పుడు తమకు మనవి చేశాను. ముఖ్యమంత్రి గారు ఇంతకు ముందే ఏర్పాటు చేసుకున్న ఒక ప్రోగ్రాముకు వెళ్లవలసిన అవసరం ఉంది. కనుక వారిని మాట్లాడించడానికి తమరు అనుమతి ఇస్తే, వారు ఇంటరాక్ట్ అయి, తర్వాత చర్చ కొనసాగితే హోం మినిస్టరు గారు జవాబు చెబుతారని తమరిని నేను కోరుతున్నాను. దేవేందర్ గౌడ్ గారిని తెలుగుదేశం పక్షాన వారి స్పోక్స్‌మన్‌గా మాట్లాడించేరు. ఇంకా ఏమైనా ఉంటే ఎవరు మాట్లాడినా హోం మినిస్టరు గారు జవాబు చెబుతారు.

డా. ఎన్ జనార్దన రెడ్డి : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు జవాబు చెప్పాలి. రిక్వెస్టు చేస్తున్నాం. హౌసు నడుస్తున్నపుడు ముఖ్యమంత్రి గారు వేరేఈ ప్రోగ్రాం పెట్టుకోవడం ఏమిటి?

(INTERRUPTIONS)

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, తమరు జారీ చేసిన నోటిఫికేషన్నును గౌరవ సభ్యులు బహుశా చూసినట్లు లేదు. ముఖ్యమంత్రి గారు లా అండ్ ఆర్డరు హోం మినిస్టరు గారికి ఎలాట్ చేసి, శాసన సభ కార్యక్రమాలలో వారే అటెండ్ అవుతారని చెప్పారు. లా అండ్ ఆర్డర్ మాట్లాడుతున్నామని, ముఖ్యమంత్రి గారు ఉండాలంటే ఇదెట్లా? మీరు కూడా పరిపాలన చేశారు. ఇంకా పరిపాలన చేయాలనే అభిలాషతో ఎదురు చూస్తున్నారు. పద్ధతి అర్థం చేసుకోండి. ముఖ్యమంత్రి గారు ఆ శాఖను హోం మినిస్టరు గారికి అప్పగించారు. హోం మినిస్టరు గారు జవాబు చెబుతారు.

( తెలుగు దేశం పక్షానికి చెందిన సభ్యుల నుంచి అభ్యంతరాలు)

MR. SPEAKER: CM wants to intervene in the Reply if necessary. Reply has to be given only by the Minister. The Statement is made by the Minister for Home. Reply will also be given by him, and calrifications, if any also. The Chief Minister will intervene, if necessary.

డా. ఎన్. జనార్దన రెడ్డి : రేపు మాట్లాడదాం అధ్యక్షా.

MR. SPEAKER: It is the collective responsibility. Whatever the Minister says and whatever the CM says, it is all collective responsibility.
మ . 1 . 30

I need not enlighten you on that. There is some arrangement. You have to consider it. There is already some programme fixed.

DR.Y.S.RAJASEKHARA REDDY: Speaker Sir,

(INTERRUPTIONS)

MR.SPEAKER: The Chief Minister wants to intervene. Please take your seats.

DR.Y.S.RAJASEKHARA REDDY. I will do one thing. I will come here at 2.15 p.m. and I will be here from 2.15p.m. to 2.30 p.m.

డా ఎన్ జనార్థన రెడ్డి : రేపటికి చేయండి .

MR.SPEAKER: Chief Minister will be here from 2.15 p.m. to 2.30 p.m. సభ కొనసాగుతున్నది . చర్చ కొనసాగుతున్నది . గౌరవ హోంమినిస్టరుగారు జవాబు చెబుతారు . తరువాత క్లారిఫికేషన్స్ కు చెబుతారు . It is a collective responsibility. You are a senior Member. You should be aware of this. You cannot insist. ఎప్పుడు కూడా అలా జరగదు . It is a collective responsibility. వారు చెప్పాలని అనుకుంటున్నారు . చెబుతారు . చెప్పిన తరువాత మళ్లీ మాట్లాడండి . తరువాత గవర్నమెంట్ రిప్లయి ఇస్తుంది . తరువాత హోం మినిస్టరుగారు సమాధానం చెబుతారు .

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి ః అధ్యక్షా, మామూలుగా అసెంబ్లీ 1 . 30కి అని మీరు పొడిగిస్తూనే ఉన్నారు . 8 . 30 నుండి 1 . 30 వంకు బయటకు పోకుండా ఇక్కడే కూర్చున్నాను . 1 . 30 తరువాత కూడా మమ్ములను పనులు చేసుకోవద్దు అంటే కష్టమవుతుంది . చాలా ముఖ్యమైన సమస్య అని వాళ్లు చాలా గట్టిగా అడుగుతున్నారు కాబటి నేను మరల ఇక్కడకు 2 . 15కు వస్తాను . 2 . 15 ండి 2 . 30 వరకు ఇక్కడే ఉంటాను . 2 . 30 కు నేను తప్పనిసరిగా పోవలసి వస్తుంది . అంతలోపల మా హోం మినిస్టరుగారు జవాబు చెబుతుంటారు . ఫైనల్గా నేను ఇంటర్వీన్ కావాలంటే అవుతాను .

( అంతరాయం )

డా కె. నాగేష్ (ఆలేర్)ః అధ్యక్షా, మన తోటి శాసనసభ్యుడు .........

( శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు లేచి మాట్లాడడానికి ప్రయత్నం చేశారు )

MR.SPEAKER: There are two to three other Members to speak. తరువాత లీడరాఫ్ అపోజిషన్ మాట్లాడుతారు . We will try to adjust time. Yes, Chandrababu Naidu Garu, I will give you. చర్చ పూర్తి కావాలి. We are in the course of the Debate. The Debate is being continued.

డా ఎన్ . జనార్ధ రెడ్డి ః లీడరాఫ్ అపోజిషన్ మాట్లాడుతానంటే అవకాశం ఇవ్వరా ? ఎక్కడయినా సభలో ఈ పరిస్థితి ఉందా ?

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు ః 15 నిముషాలు ఏమిటండీ ? వారు వచ్చే వరకు మేము గమ్మున కూర్చోవాలా ? ఏమండీ ఈ పరిస్థితి ?

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ ః చంద్రబాబు నాయుడుగారు, అర్థం చేసుకోండి . During the course of the Debate, మీరు రిక్వెస్ట్ చేయలేదా ? మా పేర్లు లేకున్నా మమ్ములను ఎలా చేయండి అని మీరు అడిగితే, నేను చేయలేదా ? I have not closed the Debate. The Debate is being continued. The Chief Minister assured that he will be back here. బయటకు పోయి వస్తున్నారు అంటే ఏమిటి ? చర్చ జరుగుతున్నదండీ . We have not closed the Debate. చర్చ పూర్తి కాలేదు .

(INTERRUPTIONS FROM MEMBERS BELONGING TO THE TELUGU DESAM PARTY)

What is this? What is that you are insisting? I have made an arrangement. You cannot dictate to the Chair like this. I say this is a very unfortunate behaviour. What is this? During the course of the Debate, he has made a request. Did I not allow you? I allowed the Chief Minister. The Debate is going on. We have not closed the Debate. Reply from the Government has not yet come. What are you trying to appeal?

శ్రీ కె జానారెడ్డి ః అధ్యక్షా, నేను మాట్లాడడం లేదు . నేను లేచింది డిబేట్ క్లోజై నేను ట్లాడడానికి కాదు . ముఖ్యమంత్రి గారు మళ్లీ వస్తారు . డిబేట్ కంటిన్యూ చేయండి .

MR.SPEAKER: The Debate is continued.

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, నేను చెప్పేది ఏమింటే, ఈ హౌస్‌లో మీరు కూడా అర్థం చేసుకోవాలి . మేము 9 నెలల నుండి చెబుతున్నాము . అతిదారుణంగా పరిటాల రవి చనిపోవడం, ఆ ఇష్యూ మీద మనం డిస్కస్ చేయాలని అనుకుంటున్నాము . ముఖ్యమంత్రిగారిపై మేము కొన్ని ఆరోపణలు పెట్టాము . ఆయన ప్రోగ్రాం పెట్టుకున్నారు . పెట్టుకోకపోతే చాలా బాగుండేది . ఆయన 2 . 15కు వస్తాను 15 నిముషాలు ఉంటాను, వెళ్లిపోతాను మీరు చర్చించుకోండి అంటే ఏమి చర్చిస్తాము . వారు చెప్పిన తరువాత కనీసం మమ్ములను అడిగే పరిస్థితిలో లేరు . అందరినీ మాట్లాడించారు . మాకు ఆవేదన ఉంది . బాధ ఉంది . ఈ సమస్య పరిష్కారం కావాలి . మీరు బయటచెప్పి, ఇక్కడ మా నోరు నొక్కేసి ఏమీ మాట్లాడవద్దు అంటే, నిన్న సస్పెండ్ చేశారు . అట్లాగే ఉంటే సరిపోయేది . ఈ రోజు జరిగేది ఏమిటి ? 5 నిముషాలలో ఇక్కడ ఏమి చెబుతారు ? ఒక ముఖ్యమంత్రి పైన, ఎఫ్ ఐ ఆర్ ఆయన కొడుకుపై ఉన్నపుడు ...........

MR.SPEAKER: You have made your point clear. Now please take your seat. Yes, you have to take your seat. You have raised a technical point. Today 304 is under discussion. You have to understand. You please understand. I have used my powers to waive certain rules and allowed your side Members also to participate. I have given opportunity. 304 ప్రొసీజర్ ఏమిటి? ప్రతి పార్టీకి ఒక సభ్యులు మాట్లాడుతారు . After that, the Leader of the Opposition can intervene at any time. He can seek clarifications. That is what I said. If the Leader of the Opposition was interested in the subject, you always have the option of initiating the subject. These are all practices. బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీలో తీసుకున్న నిర్ణయం ఇది . ఈపద్ధతిలో ఈ హౌస్ నడుస్తుంది . ఇపుడు చర్చ కొనసాగుతూనే ఉంది. The House is in discussion. The House is seized of the subject. ఈ రోజు మేము మాట్లాడము అంటే మిగతా పొలిటికల్ పార్టీలు మాట్లాడాలి గదా ? వాళ్లు సిగ్నేటరీస్ కాకపోయినా మనిషికి 10 నిముషాలు మాట్లాడండి అని వారికి అవకాశం ఇస్తున్నాను . Today, other political parties even though they are not signatories, I said I will allow them to speak for ten minutes. This is a property of the entire House. It cannot be limited to you. I am sorry. It cannot be limited. The Leader of the Opposition has made his submission. His submission is taken. I made the point very clear. I have called Dr.Nagesh.

( అంతరాయం )

డా కె. నాగేష్ : అధ్యక్షా, నేను మాట్లాడడానికి అవకాశం లేకుండా అల్లరి చేస్తున్నారు . మాకు కూడా అవకాశం ఇవ్వండి అధ్యక్షా . నేను క్లోజ్‌చేసి తరవాత వారు మాట్లాడితే నాకు అభ్యంతరం లేదు .

మిస్టర్ స్పీకర్ : నాగేష్‌గారికి అవకాశం ఇచ్చాను . ఎవరి పార్టీ నుండి వారు మాట్లాడాలి కదా . Let him speak. I have called him. He represents a political party and he is entitled to speak. I have given him time. Let him speak. అవకాశం ఇచ్చాను . I called Dr.Nagesh. Any subject cannot be the property of any political party. ఈ సభలో 10 రాజకీయపార్టీలు ఉన్నాయి . కనీసం ముఖ్యమైన విషయాల మీద వారికి మాట్లాడే అవకాశం ఇవ్వాలి కదా ? Everybody is free to speak. Other political parties have also spoken. వారు పూర్తి చేయనివ్వండి . వారు పూర్తిచేసి తరువాత మీరు మాట్లాడండి . We cannot say one party can speak. I am giving the opportunity. Yes, I will give you opportunity. నాగేష్‌గారూ,మాట్లాడండి . ఎట్లా మాట్లాడుతారండీ, ఇంకా మాట్లాడవలసిన సభ్యులు, పార్టీలు చాలా వున్నాయి .

డా కె. నాగేష్ ః అధ్యక్షా, చట్టబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా మీరు నాకు ఇచ్చిన అవకాశానికి, మాట్లాడనివ్వకుండా అడ్డుకుంటున్న తెలుగుదేశం పార్టీని మందలించాల్సిన అవసరం ఉంది . నాకిచ్చిన అవకాశం – బహుశా వాస్తవాలు మాట్లాడితే వారికి నష్టం వస్తుందని భావిస్తున్నట్లు ఉన్నారు . దయచేసి నాకు అవకాశం ఇవ్వండి .

( తెలుగుదేశం పార్టీ గౌరవసభ్యులు తమస్థానాల నుండి లేచి వెల్ వరకు వచ్చి సిఎం, రావాలి అని నినాదాలు చేయసాగారు )

మిస్టర్ స్పీకర్ ః ఇటువంటి సంప్రదాయలు ఎక్కడయినా ఉన్నాయా ? ఏమిటండీ ఇది ?

మ.1.40

( తెలుగుదేశం సభ్యులు ' వుయ్ వాంట్ జస్టిస్ ', ' వుయ్ వాంట్ సి.ఎం.' అని నినాదాలు చేసారు)

Is there this practice anywhere? చంద్రబాబు నాయుడు గారూ, మీరే చెప్పండి. I request the Members to resume their seats. మీ పార్టీ నుంచి బి.ఎ.సి.కి అటెండ్ అయిన మెంబర్స్‌ను మాట్లాడమనండి.

శ్రీ కె.రోశయ్య ః అధ్యక్షా, నేను దేవేందర్ గౌడ్ గారినీ, రామకృష్ణుడు గారినీ ఒక మాట అడుగుతున్నాను. మనం ఏ రకమైన అంగీకారానికి వచ్చాం ? ఇదేనా పద్ధతి ? మీ పార్టీ నుంచి మాట్లాడే వారిలో చంద్రబాబు నాయుడు గారు వద్దు, దేవేందర్ గౌడ్ గారు మాట్లాడాలని మేము చెప్పలేదే ? అది మీ పార్టీ ఇష్టం. మీరు ఇనీషియేట్ చేసారు. మరల మాట్లాడే అవకాశం ఇస్తామని స్పీకర్‌గారు చెబుతున్నారు. అసలు మీకు జవాబు వినాలనే ఆసక్తి లేదు. చర్చ ఫలప్రదంగా సాగాలనే కోరిక లేదు. దయచేసి మీరు బి.ఎ.సి.లో మనం ఏమి మాట్లాడుకున్నామనే దానిపైన రియాక్ట్ కావడం బాగుంటుంది. పరిస్థితి ఇట్లా వుంటే ఇది సాంప్రదాయమేనా ? దయచేసి ఆలోచించండి.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా, ఒక వారం రోజుల నుంచి మేము ఈ విషయంపై ఆందోళనగా వున్నాము. మేము బి.ఎ.సి.లో కూడా చాలా స్పష్టంగా చెప్పాము. నిన్న డిస్కషన్‌కు రావలసింది ఈ రోజు వచ్చింది. ఇదే హౌజ్‌లో ఎన్నో 304లను ఎన్నో గంటల తరబడి డిస్కస్ చేసిన సందర్భాలు వున్నాయి, అందరూ మాట్లాడారు, 2, 3 రోజులు మాట్లాడారు. ఇక్కడ టెక్నికల్‌గా పోతున్నారు. మేము చాలా స్పష్టంగా వున్నాము. మేము ఎడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చాము. దానిపైన డిస్కషన్ జరగాలని మా అభిప్రాయం. మీరు స్పీకర్‌గా కొన్ని నిర్ణయాలు తీసుకుంటున్నారు.

చాలా సందర్భాలలో ఎటువంటి కాన్‌ఫ్లిక్ట్ వచ్చినా 304 క్రిందే కాకుండా వేరే రూల్స్ క్రింద వయా మీడియాగా చేసిన సందర్భాలు వున్నాయి. 2, 3 రోజుల పాటు కూడా చర్చించాము. అందుచేత మా సెంటిమెంట్స్‌ను మీరు అర్థం చేసుకోకుండా మీరు ఎడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చారు, ఇది వేరే మోషన్ కాబట్టి మీకు ఒక్కరికే ఇస్తాము, మీరు మాట్లాడండి అంటే కరెక్ట్ కాదు. మా శాసన సభ్యుడితోపాటు మొత్తం 47 మందిని మేము కోల్పోతే, మాకు మాట్లాడే అవకాశం ఈ హౌజ్‌లో లేకపోతే అంత కంటె మరొక దారుణం వుండదు.

ముఖ్యమంత్రి గారు గెస్ట్ మాదిరిగా 15 నిమిషాలలో వస్తాను తరువాత వెళ్లిపోతాను అని చెప్పడం సబబు కాదు. ఆయన పైన కూడా ఆరోపణలున్నాయి. సభా నాయకుడిగా వుండి ఇవన్నీ కంట్రోల్ చేయవలసిన బాధ్యత ఆయన పైన వుంది. ఇంతకు ముందు, ఇప్పుడూ కూడా చూసాము. వారు ఎదురుదాడికి దిగుతున్నారు తప్ప దీనిని ఏ విధంగా కంట్రోల్ చేయాలనే

ఆలోచనకు వారు రావడం లేదు. నేను రోశయ్య గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. దయచేసి పంతాలకు పోకండి. ఈ రాష్ట్రాన్ని మారణహోమంగా తయారు చేయకండి. నేను కోరేది ముఖ్యమంత్రి గారిని రమ్మనండి వారికి సమయం లేకపోతే రేపటికి పోస్ట్‌పోన్ చేయండి. వారున్నపుడు చెప్పాల్సిన విషయాలు కొన్ని వున్నాయి.

ఈ రాష్ట్రంలోనే కాదు, ఈ దేశంలో కూడా హత్యా రాజకీయాలు పోవాలని మేము ఒక ఉద్యమం చేపట్టాము. ఈ చర్చ అర్థవంతంగా వుండాలంటే ముఖ్యమంత్రి గారు ఈ సభలో వుండి తీరాలి. ఆయన లేకుండా మాట్లాడం కరెక్ట్ కాదు. నేను చెప్పే పాయింట్స్ కొన్ని వున్నాయి. మా సభ్యులు చాలా ఆవేదనలో వున్నారు, ఆందోళనగా వున్నారు, వారు చెప్పాల్సిన పాయింట్స్ కొన్ని వున్నాయి. దయచేసి ఆ విధంగా ఆలోచించకుండా మీ సభ్యులను బయట చంపాము, ఇక్కడ మీరేమీ మాట్లాడవద్దని, మేము చెప్పేదే మీరు వినాలని అంటే అది మంచి పద్ధతి కాదు. మా బాధను అర్థం చేసుకుని, అందుకు తగిన సమయాన్ని కేటాయించాల్సిందిగా కోరుతున్నాను. అధికార పక్షాన్ని కూడా సహకరించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, దయచేసి ప్రతిపక్ష నాయకులకు ఒక ప్రత్యేకమైన విజ్ఞప్తి చేస్తున్నాను. బి.ఎ.సి.లో మీ పార్టీ తరపున ఇద్దరు ప్రతినిధులు వచ్చారు. వారిని మీరు అడగండి.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

అధ్యక్షా, వారు మాట్లాడుతుంటే మేము పిన్ డ్రాప్ సైలెన్స్‌గా, వారి సలహా వినడానికి తయారుగా వున్నాము. మీరు ప్రభుత్వ పక్షం కూడా సహకరించాలని వారు అన్నపుడు నేను జవాబు చెప్పడానికి ప్రయత్నిస్తుంటే మీరు మామూలుగా కేకలు వేస్తూ వుంటే, ఇదేమి మర్యాద ? దీనివల్ల ఏమైనా ప్రయోజనం కలుగుతుందా ? నిన్న వారు ఎడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చారు, దానిని తమరు డిజ్అలౌ చేసారు. ఆ విధంగా ప్రకటించిన తరువాత ఎడ్జర్నమెంట్ మోషన్ ప్రశ్నే లేదు. అయితే సమస్యకున్న ప్రాధాన్యత దృష్ట్యా నిన్న కాని, ఈవాళ కాని తమ దగ్గర జరిగిన బి.ఎ.సి. సమావేశంలో స్పష్టంగా అనుకున్నాము. ఉదయం 10.30 కి మొదలు పెట్టి మధ్యాహ్నం 1.30 కు ముగించేయాలని అనుకున్నాము.

ఏమండీ దేవేందర్ గౌడ్ గారూ, నేనేమైనా తప్పు చెబుతున్నానా ? మొత్తం 3 గంటలలో మీరు ఒక గంట తిసుకుంటే, ఇంకొక గంట మావాళ్లు తీసుకుంటే, మిగిలిన ఒక గంట సర్దవచ్చని అనుకున్నాము. అంతే కాని, మేము తెలుగుదేశం పార్టీ తరపున దేవేందర్ గౌడ్ గారిని మాట్లాడమని అన్నామా ? మీ పార్టీ చాయిస్ మీ ఇష్టం. ప్రతిపక్ష నాయకులు మాట్లాడతానంటే ఎవరూ అడ్డగించలేదే ? ఇప్పుడు కూడా మీరు మాట్లాడిన తరువాత మిగిలిన వారు కూడా మాట్లాడవలసిన అవసరం వుంది. ప్రశాంతంగా సభ జరిగితే ప్రతిపక్ష నాయకులకు కూడా మాట్లాడడానికి అవకాశం కలుగుతుంది. నేను ఒక్కటే విషయం చెబుతున్నాను. వారికి ముఖ్యమంత్రిగా పనిచేసిన అనుభవం వుంది. ముఖ్యమంత్రిగారు ఒక ప్రోగ్రామ్ పెట్టుకుంటే వారు రావాలని వెనుక వున్న స్నేహితులు కొందరు కోరుతున్నారు.

నేను ఒక్కటే అడుగుతున్నాను. చంద్రబాబు గారూ, మీరు ముఖ్యమంత్రిగా వుండి, మీ ఛాంబర్‌లో మీరుండి, ఇక్కడ మీ గురించి ఎన్ని సందర్భాలలో చర్చ జరిగినపుడు మీరు రాకుండా వున్నారో ఆలోచించండి. అయితే అది మంచి పద్ధతి, అట్లాగే ముఖ్యమంత్రిగారు వెళ్లిపోయారని కూడా నేను చెప్పడం లేదు. వారు ప్రోగ్రామ్ ఫిక్స్ చేసుకున్నారు. 2.15కు వస్తానని చెప్పారు. నేను ఏదైనా జవాబు చెప్పాల్సి వస్తే నేను ఇంటర్‌వీన్ అయి మాట్లాడతానని అన్నారు. ఆ విధంగా వారు వచ్చి సమాధానం చెప్పడానికి వీలుంటుంది.

అందరి అభిప్రాయం కూడా ఈ రాష్ట్రంలో ప్రశాంతమైన వాతావరణం రావాలని. జరిగిన సంఘటనను ఎవరూ సమర్ధించే వారు లేరు. అందరం ఖండిస్తున్నాము. ఎందుకు జరిగిందనేది మీ కోణంలో చెప్పడానికి మీరు ప్రయత్నిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున మాట్లాడిన వారు, సి.పి.ఐ., సి.పి.ఎం., ఎం.ఐ.ఎం. పార్టీల నుంచి కూడా అందరూ జరిగిన సంఘటనను ఖండించారు. కాబట్టి సభను ప్రశాంతంగా జరుపుకుంటే కొంత మెరుగైన పరిస్థితి ఏర్పడడానికి అవకాశం వుంటుంది కాని, అట్లా కాకుండా ఈ ప్రశాంతతకు భంగం కలిగించే విధంగా ఎవరు ప్రయత్నించినా అది మంచి పద్ధతి కాదు కాబట్టి దయచేసి మీ మెంబర్స్‌ను కౌల్ డౌన్ చేసుకుని మాట్లాడమనండి. తప్పకుండా మీరు ప్రస్తావించే అంశాలకు ముఖ్యమంత్రి గారు, హోమ్ మంత్రి గారూ సమాధానం చెబుతారు.

శ్రీ వై.రామకృష్ణుడు : అధ్యక్షా, తమరి సమక్షంలోనే జరిగిన బి.ఎ.సి. సమావేశానికి మేమందరమూ వచ్చాము. బి.ఎ.సి.లో జరిగింది, బి.ఎ.సి.లో జరిగిందని అంటున్నారు. లెజిస్లేటరీ అఫైర్స్ మినిస్టర్ గారిని నేను ఒకటే కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారికి 1.30 కి వేరే ప్రోగ్రామ్ వుందని, వెళ్లిపోతారని మాకు చెప్పారా ? మాకు చెప్పలేదు కదా. అందుకు మీరే విట్‌నెస్ కదా.

శ్రీ కె.రోశయ్య : అది కాదండి, ....

శ్రీ వై.రామకృష్ణుడు : మీరు మాట్లాడేటపుడు నేను ఇంటరప్ట్ చేయలేదు కదా ? దయచేసి వినండి. సి.ఎం.గారు వుంటారని మేము అనుకున్నాము, వారు వెళ్లిపోతారని మీరు చెప్పలేదు. 1.30 కి క్లోజ్ చేద్దామని చెప్పారు, అది వాస్తవం. అయితే మీరు ఏదో టైమింగ్స్ వేసారు. గంట, అరగంట అని ఏదో చెప్పారు. టైమింగ్స్ పెట్టకుండా మేము ఇష్యూ కంప్లీట్ చేయడానికి కోపరేట్ చేస్తామని చెప్పాము. సబ్జక్ట్ పూర్తి చేసుకోవలసిన అవసరం వుందని మేము చెప్పాము కదా. మా మెంబర్స్ మాట్లాడతారని కూడా మేము చెప్పాము కదా.

ఇక్కడ బి.ఎ.సి.లో జరిగిన విషయాలను రాంగ్‌గా ఇంటర్‌ప్రెట్ చేస్తున్నారు. ముఖ్యమంత్రిగారు వెళ్లిపోతారని బి.ఎ.సి.లో చెప్పలేదు. ఎక్స్‌ట్రార్డినరీ ప్రోగ్రామ్ అయితే అర్థం చేసుకోవచ్చు. అక్కడేదో ఓపెనింగ్ ప్రోగ్రామ్‌కు వెళ్లేటపుడు గంట, గంటన్నర లేట్ అయినా కొంపలేమీ మునిగిపోవు. ఈ రోజు కంప్లీట్ చేయడానికి మేము తప్పకుండా కోపరేట్ చేస్తామని చెప్పాము. మీరు వేసిన టైమింగ్స్ ప్రాక్టికల్‌గా వీలు కావని స్పష్టంగా చెప్పాము. మేము అంత స్పష్టంగా చెబితే మీరు బి.ఎ.సి.లో చెప్పారని అనడం కరెక్ట్ కాదు. సి.ఎం.గారు సమాధానం చెప్పాలని మేము అన్ని సందర్భాలలోనూ అడగలేదు. ఈ ఇష్యూలో కూడా మేము ఎందుకు అడుగుతున్నామంటే సి.ఎం. గారి కొడుకు ఇన్‌వాల్వ్‌మెంట్ వుందని ఎలిగేషన్స్ వచ్చాయి కాబట్టి వారి ప్రెజెన్స్ కావాలని, వారు రిప్లయ్ చెప్పాలని అడుగుతున్నాము తప్ప మరొకటి కాదు. ఇది చాలా సీరియస్ ఇష్యూ. ఇది అన్ని 304లు లాంటిది కాదు. హత్య గావించబడ్డ ఒక శాసన సభ్యుని గురించి మనం మాట్లాడుతున్నాము. మీరు 5 నిమిషాలలోనే మాట్లాడండి అనడం కరెక్ట్ కాదు. మాకు తగినంత సమయం ఇవ్వాలి, సి.ఎం.గారు సభలో వుండాలి, రిప్లయ్ ఇవ్వాలి.

మ.1.50

శ్రీ చాడా వెంకటరెడ్డి: ఈ అంశం సీరియస్ అయిందనీ, దీని మీద 10.30 నుండి 1.30 వరకూ ముగించాలని అనుకున్నాము. ఒక గంట సేపు తెలుగుదేశం వారికి మిగతావారికి అరగంట అని అంటే, మాకు ఎక్కువ సమయం అవసరం ఉంటుందని వారు అంటే చూస్తామని అన్నారు. ఏదైనా ఒకటిన్నర వరకూ ముగిద్దామనే నిర్ణయం అక్కడ తీసుకున్న మాట వాస్తవం. రామకృష్ణుడుగారిని తమద్వారా కోరేదేమంటే, దీనికి సంబంధించి సమయం అనవసరం. పొడిగించి ఆరోపణలు

చేసుకోవడం, ప్రత్యారోపణలు చేసుకోవడానికి సమయం లేదు.ఈ రోజు ముగించడానికి వీలైనంత వరకూ సభను నిర్వహించి పూర్తి చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః ఈ సమస్య ప్రాముఖ్యతను బట్టి మిగతా అంశాలు ప్రక్కనపెట్టి ఈ సబ్జక్ట్ టేకప్ చేశాము.

డా. కె. నగేష్ః మన సహచర ఎం.ఎల్.ఏ., స్వర్గీయ పరిటాల రవి హత్య జనవరి 24వ తేదీన జరిగిన సంఘటన గురించి మేము పూర్తిగా ఖండిస్తున్నాము. దానిని ఎవరు పురి కొల్పారు, ఈ రాజకీయ హత్యా క్రమం ఏమిటి? దానికి సంబంధించిన నాయకత్వం గత 15, 20 సంవత్సరాల నుండి ఏ రకంగా ప్రవర్తించింది, దాని పర్యవసానం ఈ హయాంలో జరిగాయా? ఇది రాజకీయ హత్యఅని నిర్ధారించడం కోసం అందరూ సహకరించవలసిన అవసరం ఉంది. పార్టీపరంగా బాధపడేకన్నా, సంఘటితంగా ఇటువంటి హత్యలు పునరావృత్తం కాకుండా, ఏ విధమైన చర్యలు తీసుకుంటే బాగుంటుందని మన సూచనలు, సలహాలు ఇస్తే ఇంకా బాగుంటుంది. దీనికి ఒక చిన్న సామెత చెప్పదలచాను. తోటకూర దొంగతనం చేస్తున్నప్పుడే సరిదిద్దితే, గజదొంగ వరకూ అయ్యే పరిస్థితి లేకపోయేది. చట్టం తన పని తాను చేసుకునే విధంగా ఇంతకుముందు పరిపాలించిన నాయకత్వం ప్రవర్తించినట్లయితే, ఇటువంటి దారుణ కృత్యాలు జరిగి ఉండేవి కాదు.

1997 నుండి జరిగిన దానిలో వంగవీటి మోహన్‌రంగా గురించి కిరణ్‌కుమార్‌రెడ్డి, ఇతర సభ్యులు చెప్పారు. సమయం తక్కువ కాబట్టి దీనిలోకి వెళ్లకుండా జరిగిన ఇన్సిడెంట్ మీద కన్సిడర్ చేయాలని అనుకుంటున్నాను. హత్య జరిగిన తరువాత పంచనామా చేయకుండా ఎవరు అడ్డుకున్నారు? ఎందుకు అడ్డుకున్నారు? మెడ్‌కో లీగల్ కేస్‌కిగాను పోలీసులకు సహకరించకుండా ఎందుకు అక్కడ హంగామా చేశారు. హత్య జరిగిన ప్రాంతంలో ఆధారాలు సేకరించకుండా ఎందుకు అడ్డు పడ్డారు. ఎవరు అడ్డు పడ్డారు. దానిలో రాజకీయ ఉద్దేశ్యం ఏమిటి? ఇదంతా ప్రజలకు తెలియచేయవలసిన అవసరం ఉంది. అంత మంది గన్‌మెన్‌లు, వ్యక్తిగత సేన రక్షణ కోసం పెట్టుకున్న సేన ఉండగా, పట్టపగలు ఇది జరిగిందంటే, ప్రభుత్వ వైఫల్యం ఏ విధంగా భావిస్తున్నారు. ప్రజలకు సంజాయిషీ ఇచ్చే పరిస్థితి ఉంది.

పోస్ట్‌మార్టం విషయంలో కూడా చాలా దారుణం. క్రిమినల్స్‌కి, క్రిమినల్ యాక్టివిటీస్‌కి చట్టబద్ధంగా కారణాలు చెప్పవలసిన బాధ్యత మనకు ఉంది. చట్ట సభల మీద, రాజ్యాంగం మీద గౌరవం ఉన్న వారు ఎందుకు దీనిని అడ్డుకున్నారు? పోస్టుమార్టం చేయకుండా ఎందుకు అడ్డుకున్నారు. పోలీసులు వస్తే ఎందుకు అడ్డుకున్నారు. ఇవన్నీ కూడా అధ్యయనం చేయాలి. దీని ద్వారా ప్రజలకు సరైన మెసేజ్ అందచేయవలసిన అవసరం ఉంది. పోలీసు అధికారులపై సంఘటనా స్థలంలో ఎందుకు దాడికి ప్రయత్నం చేశారు. ఎందుకు వారిని అడ్డుకున్నారు. అసలు పార్టీకి రానులని అన్న వారు, ఆయనకు తెలుసో, ఏమో, సొంత పార్టీ వల్ల ఉందా, బయటవారి వల్ల ఉందా, ముఠా కక్షల వల్ల ఉందా లేకుంటే గతంలో వంశ పారంపర్యంగా వీటిని పెంచిపోషిస్తున్న తాతముత్తాతల నుండి ఉన్న ఫ్యాక్షనిజం వల్ల వస్తుందా లేదా ముఠా కక్షల వల్ల జరిగిందా, అసలు వారు రానన్న పరిస్థితి ఎందుకు వచ్చింది? మరి వారిని ఎందుకు పిలిచారు. ఆ పరిస్థితి ఎందుకు వచ్చింది? ఈ సంఘటన మీద నిజమైన వాస్తవాలు ప్రజలకు తెలియచేయవలసిన అవసరం ఉంది.

ఈ ఎంక్వయిరీ సరైన పద్ధతిలో చేయవలసిన అవసరం ఉంది. దానికి స్వపక్షం, మిత్ర పక్షం, ప్రతిపక్షమా, ఏ పక్షమయినా ఫరవాలేదు. వాస్తవాన్ని పరిగణనలోకి తీసుకోవలసిన అవసరం ఉంది. దానికి మేము ఇప్పటివరకూ చెప్పిన గణాంకాలు, అందరూ చెప్పినవి క్రోడీకరిస్తే పోలీస్ స్టేషనల్‌లో పరిటాల రవి మీద కేసులు, ఛార్జ్ షీట్ మీద అన్నీ నిర్ధారిణ చేసుకున్నా శత్రువు ఎవరూ కూడా ముందే నిర్ణయించే పరిస్థితి లేదు. ఛార్జ్‌షీట్ ద్వారా ప్రూవ్ చేసిన పరిస్థితి లేదు. అందరికీ తెలిసినదే. కక్షల వల్ల జరిగిన దానికి అవకాశం ఎక్కువ ఏర్పడింది దానిని అలా కాదు. ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారు చేశారనీ, వారి కుమారుడు ఇన్‌వాల్వ్

అయ్యారనీ, జె.సి. దివాకరరెడ్డి ఇందులో ఇన్‌వాల్వ్ అయ్యారని అన్నారు. నిజమో, ఏమో నాకు తెలియదు. కానీ వారు కంప్లయింట్ చేసినందుకు ఎంక్వయిరీ చేయడం ప్రారంభించారు. అతను చనిపోయిన 24 గంటల లోపు సి.బి.ఐ. ఎంక్వయిరీ రాజశేఖరరెడ్డిగారు వేశారు. దానికిగాను చాలా సంతోషం. వారు వారి నిజాయితీని నిరూపించుకున్నారు. తన సొంత తండ్రి చనిపోయిన పరిస్థితిలో,ఇప్పటి ముఠా కక్షలకు తావు ఇవ్వకుండా, ఆ పరిస్థితిలో వారు అన్యాయానికి ఏ మాత్రమూ ఆలవాలంకాని పరిస్థితులను సృష్టించినారు. కాబట్టి దీనిని చాలా జాగ్రత్తగా ఆలోచించాలి.

గత తెలుగుదేశం పార్టీ పుట్టినప్పటి నుండి జరిగిన హత్యాకాండలు రకరకాలుగా ఉన్నాయి. వంగవీటి మోహనరంగా, ఎన్‌కౌంటర్ ఎడిటర్ పింగళి దశరథరామ్, మొన్న గాదె లింగప్ప, ప్రత్యూష, గద్దర్ కేసుల్లో కానివ్వండి, అన్నింటికన్నా ఎక్కువగా ఎలిమినేటి మాధవరెడ్డి విషయం. నేను అప్పుడు ఆ పార్టీలో ఉన్నాను. ఆయనతో పోయిన మున్సిపల్ ఎలక్షన్స్‌లో నేను ప్రచారంలో పాల్గొన్నాను. దేవుని దయవల్ల వారు ముందు వెళ్లారు. మేము 10 ని.లు వెనుకకు వెళ్లాము. అక్కడ భోజనం చేసి బయటకు వెళ్లిన తరువాత వారు చనిపోయారు. వారికి ఏ ముఠా కక్షలు లేవు. రాజకీయ కక్షలు లేవు. రాజకీయ ప్రత్యర్థులు ఎవరూ లేరు. అజాతశత్రువులా ఉన్నారు. ఉన్నదల్లా అక్కడ మాజీ ఎం.ఎల్.ఏమీదనే అనుమానం ఉండింది. ఆయన వ్యతిరేకించే వ్యక్తుల్లో ఒక్కరే తప్ప ఇంక ఎలాంటి పరిస్థితి లేదు. అలాంటి వ్యక్తికి నల్గొండ జిల్లా బార్డర్ వరకూ పోలీస్ యంత్రాంగం సెక్యూరిటి కల్పించింది.

కానీ నల్గొండ బార్డర్ దాటిన తరువాత ఘట్‌కేసర్ బ్రిడ్జ్ దగ్గర, నంబర్ 1 హిట్ లిస్ట్‌లో ఉన్న వ్యక్తికి జిల్లా యంత్రాంగం ఎందుకు రక్షణ కల్పించలేదు. ఈ రక్షణ ఇచ్చే బాధ్యత అప్పటి హోమ్ మినిస్టర్‌ది కాదా? ముఖ్యమంత్రికి ఉందా? ఇంటర్నల్ సెక్యూరిటి చూసుకునే వ్యక్తి ఎవరు, ఎందుకు అలా జరిగింది. అప్పుడు నల్గొండ జిల్లా ఎస్.పిని చిత్తూరు జిల్లా ఎస్.పిగా మార్చారు. భువనగిరి డి.ఎస్.పిని చిత్తూరు డి.ఎస్.పిగా మార్చారు. వీరికి ఎలాంటి శత్రువులు లేరు. వారం రోజుల తరువాత పీపుల్‌వార్ గ్రూప్‌అని డిక్లేర్ చేశారు. 40 రోజుల తరువాత సిబిఐ., ఎంక్వయిరీ వేయలేకపోయారు. వారి సొంత సోదరుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి మాకు ఎవరూ శత్రువులు లేరు. తెలుగుదేం పార్టీలో ఉన్న వారే మాకు ఈ అన్యాయం చేసి ఉంటారని ఎలుగెత్తి చాటారు. మొన్నటి ఎలక్షన్స్ తరువాత కూడా స్టేట్ ఎడిషన్‌లో మొదటి పేజీలో కూడా పేర్కొన్నారు. అయినా, నిమ్మకు నీరెత్తి నట్టు ఉండే పరిస్థితి ఉంది. కానీ ఒక 'సాకీ ' అనే చిరుతపులి చనిపోతే సి.బి.ఐ., ఎంక్వయిరీ వేశారు. మనుషులను చంపి తినే మృగం మీద సిబిఐ ఎంక్వయిరీ వేశారు.

( శ్రీ సి. నర్సిరెడ్డి అధ్యక్షస్థానంలో ఉన్నారు )

కానీ ప్రజల కోసం పంచాయితీరాజ్ వ్యవస్థని పరిపుష్టంగా, గ్రామీణ ప్రాంతాలలో వేళ్లూనే విధంగా నిర్మించడం కోసం ప్రయత్నం చేసిన తెలంగాణా నాయకుడు ఎలిమినేటి మాధవరెడ్డిగారికి వేయలేదు. వారి సహచర మంత్రి చనిపోతే ఏ మాత్రమూ స్పందించే దాఖలాలు లేవు. ఆ స్పందన రాలేదు. స్పందించి రాష్ట్ర ప్రజానీకానికి ఒక సరైన విధానం, దిశ, దశగా చేసే అవకాశం ఉంది. ముఖ్యమంత్రీ, ప్రతిపక్ష నాయకులు ఇద్దరూ కూడా రాయలసీమ ప్రాంతానికి చెందిన వారు. ఆఫ్టాల్ రెండు, మూడు ముఠా కక్షలకు మొత్తం ఆంధ్ర దేశం రగిలే కథలు చేయాలా? ఈ వ్యవస్థ మొత్తం ఢిల్లీకి తీసుకొని వెళ్లి పుస్తకాలు, పోస్టర్లు ప్రింటు చేసి ప్రపంచ దేశాలకు తెలియచేయాలా? దీనిని సమర్థవంతంగా ఎదుర్కోవడం కోసం చిత్తశుద్ధి ఉంటే, ప్రతిపక్ష నాయకులను తమ ద్వారా ఒక్కటే కోరుతున్నాను. మాధవరెడ్డిగారు ఒకప్పుడు వారితో మంత్రిగా కలిసి తిన్నారు, కలిసి పడుకున్నారు. వారు చిత్తశుద్ధితో ఒకే స్థలంలో కూర్చుని, ఇదే అసెంబ్లీలో 15 ని.లు ఆలోచించి, మొత్తం ఈ రాష్ట్రంలో ఉన్న ముఠా రాజకీయాలను అంతమొందించే విధానాన్ని తీసుకువచ్చే విధంగా ఆలోచన చేసి ప్రజలకు తమ ద్వారా అందించాలని కోరుతున్నాను.

మ.2.00

ఈ అవకాశాలన్ని తీసుకోండి. మీరు వరల్డ్ డ్రీమ్ క్యాబినెట్‌లో, క్యాబినెట్ మంత్రిగా, ప్రపంచ దేశాలు గుర్తించి, మ్యాగజైన్స్‌లో ప్రింట్ చేసుకొనే పరిస్థితులు ఉన్నాయి. అటువంటి ఆలోచన కలిగిన మీరు,ఈ రాజకీయాలు పోవడానికి, ముఠా తత్వం పోవడానికి, కక్షలు పోవడానికి చొరవతీసుకోవాల్సిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. దీని ద్వారా ప్రజలకు సరైన సందేశాలు ఇవ్వాలని కోరుతున్నాను. ప్రభుత్వాన్ని నడుపుతు, పోలీసు వ్యవస్థకి సమాంతరంగా రాజ్యాంగేతర శక్తులను పోషించింది ఎవరు? గత దశాబ్ద కాలంలో రాజ్యంగేతర శక్తులను ప్రోత్సహించింది ఎవరని అడుగుతున్నాను. రెడ్ టైగర్స్, గ్రీన్ టైగర్స్, బ్లాక్ టైగర్స్‌ని ఎవరు ఎందుకు సృష్టించారు. రాజ్యాంగబద్ధంగా పరిపాలించిన వ్యక్తులు, రాజ్యాంగేతర శక్తులను సృష్టించి పోలీసు వ్యవస్థతో సమాంతరంగా పెట్టుకొని, ఎవరైతే అధికారానికి అడ్డు వస్తారో వారిని లేపేయడానికి ఎందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. జైళ్లలో సకల హంగులు కల్పించింది ఎవరు? ఈ సాంప్రదాయాన్ని ప్రారంభించింది ఎవరు? అక్కడ, వారి దర్బారు నడిచే విధంగా సహాయ సహకారాలు అందించిన వారెవరని అడుగుతున్నాను. అప్పుడు ఉన్న జైలు అధికారులతో , ఏ ఎమ్.ఎల్.ఏ., ఏ మంత్రికి , ఏ పార్టీకి సంబంధాలు ఉన్నాయి. వీరికి సంబంధించిన వారు ఇంకా కంటిన్యూ అవుతున్నారు. దీనిని బట్టి పరిటాల రవి హత్యకు రూపకల్పన చేసిన ప్రాంతం ఏది, దానికి ఆద్యులు ఎవరు. దానికి నీరుపోసి, పెంచి పెద్ద వటవృక్షంగా చేసింది ఎవరు. ఈ విషయాలను ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉంది. ప్రజాస్వామ్యంలో మానవ హక్కులను హరించి, రాజ్యహింసను పెంచిన పరిస్థితులు గత దశాబ్ద కాలంలో ఈ రాష్ట్రంలో భయంకరంగా వ్యాపించాయని మనవి చేస్తున్నాను. దీని విషయంలో ఏమి చేస్తారా అని రాష్ట్ర ప్రజలు చూస్తున్నారు. ప్రతిపక్షం, స్వపక్షం అని కాకుండా, ఈ రాజకీయ పక్షాలు రాజకీయ హత్యలలో ఎందుకు పాలు పంచుకొంటున్నారో అర్థం కావడం లేదు. పది ఎకరాలు ఉన్న మనిషి, వంద కోట్ల ఆస్థులను ఏ విధంగా సంపాదిస్తున్నారు. సంపాదించిన ఆస్థితో, జనాలపైబడి మారణకాండను ఎందుకు సాగిస్తున్నారు. దీంట్లో ఉన్న మతలబు ఏమిటి? అన్న విషయాలను ప్రజలు తెలుసుకోవాలనుకొంటున్నారు. ఆర్టీసి ఆస్థులను ధ్వంసం చేసే పరిస్థితులు ఎందుకు వచ్చాయి. ప్రజాస్వామ్య బద్ధంగాఎన్నికైన శాసనసభ్యులు, మాజీ శాసనసభ్యులు, మాజీ మంత్రులు ఎందుకు విధ్వంస కాండలో పాలు పంచుకొంటున్నారో తెలుసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అటువంటి వారు ఈ సభ సమయాన్ని ఎందుకు వృధా చేస్తున్నారో కూడా తెలుసుకోవాలనుకొంటున్నారు. ఈ రాయలసీమ ప్రాంతం వారు తమ పుస్తెలు ఎప్పుడు తెగిపోతాయో, ఎప్పుడు గ్రామాలు స్మశాన వాటికలుగా మారిపోతాయో తెలియక, ఈ దారుణ మారణ కాండను ఆపడానికి ప్రభుత్వం ఏరకమైన చర్యలు తీసుకొంటుందో అన్న ఆలోచనలో అక్కడి ప్రజానీకం ఉంది. కరువుతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఫాక్షనిజాన్ని రూపుమాపాల్సిన అవసరం ఉంది. పరిటాల రవి హత్యను మేము ఖండిస్తున్నాము. ఇటువంటి హత్యలు పునరావృత్తం కాకుండా, ఏ శాసనసభ్యుడు కోరినా వారికి రక్షణ కల్పించే విధంగా వ్యవస్థను రూపొందించాలని కోరుతున్నాను. ప్రయివేటు సైన్యంతో తిరిగే నాయకులకు రక్షణ కల్పించక్కరలేదని భావిస్తున్నాను. ఎందుకంటే, రాజ్యాంగేతర శక్తులుగా పనిచేసే వారికి రక్షణ కల్పిస్తే ప్రజలకు ఎట్లా సమాధానం చెప్పగల్గుతాము. ఒక రాజకీయనాయకుడు హత్యా రాజకీయాలకు, ముఠారాజకీయాలకు బలైపోతున్నాండంటే అటువంటి సంబంధాలు కలిగి ఉన్న ఎమ్.ఎల్.ఏ. ని ఏమనాలి. ఈ సభద్వారా ప్రజలకు మంచి మెసేజ్ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎ.ఉమామాధవరెడ్డి (భువనగిరి):- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు పదే పదే ఎలిమినేటి మాధవరెడ్డి గారి పేరు తీసుకొంటున్నారు. మాధవరెడ్డి గారు తాను నమ్మిన సిద్ధాంతాల కోసం ఏ విధంగా అవిశ్రాంతంగా పోరాటం చేశారో రాష్ట్రమంతటికి తెలుసు. రాష్ట్రం మొత్తం మీద శాంతిభద్రతలను కాపాడాలని వారు పనిచేయడం జరిగింది. ఆ క్రమంలో వారిని నక్సలైట్లు పొట్టన పెట్టుకోవడం జరిగింది. అటుపిమ్మట వేసినకమిటి కూడా నక్సలైట్లే చంపారని రిపోర్టు ఇవ్వడం జరిగింది. ఈ విషయాలు తెలుసుకోకుండా, గౌరవ సభ్యులు రాజకీయ లబ్ది పొందడానికి రాజకీయ స్వార్థం కోసం ఆ మాటలు మాట్లాడుతున్నారని, ఇది మంచిది కాదని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ మందాడి సత్యనారాయణరెడ్డి :- అధ్యక్షా, మాధవరెడ్డి గారు చనిపోయినప్పుడు, ఆయన తల్లి రక్తం పంచుకు పుట్టిన వాళ్ల అన్నయ్య కృష్ణారెడ్డిగారు ' మా తమ్ముడు అజాత శత్రువు, రాజకీయంగా విరోధులు ఉంటే ఉండవచ్చు కానీ,

రాజకీయంగా శత్రువులు ఉంటే వారి సొంత పార్టీలోనే ఉండే అవకాశం ఉందని నాకు అనుమానం' అని చెప్పారు. సి.బి. సి.ఐ.డి. యింక్వైరీ కానీ, సి.బి.ఐ. యింక్వైరీ కానీ వేయమని అడిగితే, ఆనాటి ప్రభుత్వం స్పందించ లేదు. తనతోటి క్యాబినెట్ మంత్రి చనిపోతే కనీసం సి.బి. సి.ఐ.డి. యింక్వైరీ కూడా ఆనాటి ప్రభుత్వం వేయలేదు. కానీ, ఈ ముఖ్యమంత్రి గారు, పరిటాల రవి హత్య విషయంలో, సి.బి.ఐ. యింక్వైరీ అడగక ముందే వేసిన విషయం మర్చేపోరాదని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ ఎ.ఉమా మాధవరెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పారు. రాజకీయంగా వారికి శత్రువులు లేరు. వారు నమ్మిన సిద్ధాంతాల కోసం పనిచేశారు. రాష్ట్రంలోశాంతి భద్రతలు కాపాడాలని పనిచేసిన క్రమంలోనే వారు నక్సలైట్స్ చేతిలో హత్య కావించబడ్డారు. ఇది రాజకీయ హత్య కాదు. చనిపోయిన మా భర్త గారి అన్నగారు, రాజకీయ లబ్ధి కోసం టి.ఆర్.ఎస్.లో చేరి ఈ మాటలు మాట్లాడడం జరిగింది. అటువంటి వ్యక్తి చెప్పిన మాటలు ఎలా నమ్ముతారు. సొంత మరదలినే ఓడించాలన్న ఉద్దేశ్యంతో పని చేసిన వ్యక్తికి, అతని తమ్మునిపై ఏ మాత్రం ప్రేమ ఉందో టి.ఆర్.ఎస్. వారే ఆలోచించుకోవాలని కోరుతున్నాను.

( షేమ్ ...... షేమ్.....అంటూ తెలుగుదేశం సభ్యులు నినాదాలు చేశారు.)

•శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి):- అధ్యక్షా, హత్యారాజకీయాలకు వ్యతిరేకంగా, రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వం, హోం మంత్రిగారు, పోలీసు వ్యవస్థ పెడుతున్న ఎఫర్ట్స్‌ని అభినందిస్తున్నాను. రాష్ట్రంలో ఇంతకు ముందు ఉన్న వాయిలెన్స్‌ని తగ్గించారు. మర్డర్స్, శాసనసభ్యులు హత్యలకు గురి కావడం వంటి సంఘటనలు జరిగినప్పుడు దాన్ని కర్బ్ చేయడానికి ప్రయత్నం చేయాలి. ఆ ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీంట్లో భాగంగానే సి.బి.ఐ. యింక్వైరీ, జుడీషియల్ ప్రోబ్ వేయడం జరిగింది. ఎఫ్.ఐ.ఆర్. తీసుకు వచ్చినప్పుడు scene of offence లో ఉన్న వారి పేర్లు వస్తాయి. ఎఫ్.ఐ.ఆర్.లో దివాకరరెడ్డి గారి పేరు, జగన్ గారి పేరు రావడం.....

మ. 2.10

(శ్రీ సి. నర్సిరెడ్డి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

( అంతరాయం )

డా. జి. విజయ రామా రావు : అధ్యక్షా, ఉమా మాధవ రెడ్డి గారు టిఆర్ఎస్ పార్టీ పేరు ప్రస్తావించారు. మాధవ రెడ్డి గారు చనిపోయినప్పుడు టిఆర్ఎస్ పార్టీ లేదు. వారు ఆరోపణ చేసిన విధంగా ఆయన కాంగ్రెస్ పార్టీలో లేరు. అందువల్ల ఆ విషయం చెబుతున్నాను.

ఛైర్మన్ : డాక్టర్ గారూ, ఇక్కడ పరిటాల రవి విషయం పై చర్చ జరుగుతున్నది. ఇక్కడ జరుగుతున్న చర్చ ఉమా మాధవ రెడ్డి గురించి గాని, మాధవ రెడ్డి గురించిన విషయం గురించి కాదు .

---

• An asterisk before the name indicates confirmation by the Member.

శ్రీ కొమరెడ్డి రాములు : అధ్యక్షా, ఎఫ్ఐఆర్‌లో అక్కడ సీన్ ఆఫ్ అఫెన్స్‌లో లేని వారి పేర్లను వారు ఇక్కడ తీసుకు వచ్చారు. అది బహుశా అక్కడ ఇన్వెస్టిగేషన్ లెవెల్‌లో ఉంటే ఉండచ్చు. ఇన్‌వెస్టిగేషన్‌లో రావచ్చు . అక్కడ అఫెన్స్‌లో మర్డర్ జరిగినచోట దివాకర రెడ్డి గారు ఉన్నారా, జగన్ గారు ఉన్నారా? అవన్నీ ఇన్వెస్టిగేషన్స్‌లో వస్తాయి. గానీ అక్కడి వాళ్లే చంపారనీ అనడం, వారున్నారు అని చెప్పడం , వారిదే బాధ్యత అనడం ఏదయితే ఉందో అది అంతా కూడా ఇష్యూను రాజకీయం చేయడమేనన్న భావం అందరికీ కనిపిస్తున్నది. ఈ ఇన్వెస్టిగేషన్ సిబిఐ ద్వారా జరుగుతున్నది. దానిని జరగనీయండి. ఇప్పుడు జరుగుతున్న డిబేట్ ఇన్వెస్టిగేషన్‌పై ఇన్‌ఫ్లూయెన్స్ చేసేదిగా ఉండకూడదు. ఇన్వెస్టిగేట్ చేసే వారికి ఫ్రీ హ్యాండ్ ఇవ్వాలి. వారు ఆ విధంగా ఇన్వెస్టిగేట్ చేయాలని నేను మీ ద్వారా మనవి చేస్తున్నాను. ముఖ్యంగా నాకు అర్థం కానిది ఒకటి. ఏదయినా బయట జరిగిన సంఘటనపై ఇక్కడ చర్చకు రాగానే హోం మినిష్టరు గారు సంబంధితులు, నేరస్తులు ఎవరైనా సరే వారిని మేము కఠినంగా శిక్షిస్తాం అంటారు. అక్కడ వారు(ప్రతిపక్షం వైపు చూస్తూ) శిక్షించాలి అంటారు. వీరు శిక్షిస్తాం అంటారు. వారు శిక్షించమంటారు. ఇది ఎక్కడయినా జరుగుతుందా సార్. మీరు చెప్పండి. కఠినంగా శిక్షిస్తాం అంటారు. ఆ అమ్మాయిని ఎవరో పిల్లాడు హత్యచేశాడు అని ఒకరు చెపితే , అందరూ ఆ విషయంపై ఇక్కడ చర్చించిన తర్వాత ఆ పిల్లాడిని కఠినంగా శిక్షిస్తాం ,శిక్షిస్తామని మీరు చెప్పారు. శిక్షించమని వారు చెప్పారు. కానీ ఇప్పుడు ఎవరు ఏమి చేయగలరు? ఏమి చేయగలిగారు. ఆ చచ్చిపోయిన వారి కుటుంబానికి ఒక లక్ష రూపాయలు Ex-Gratia ఇవ్వండని చెబితే ఎవరూ కూడా మాట్లాడలేదు. ఆ కేసు ఎటు పోయిందో, ఇదెటుపోయిందో ఎవరికీ తెలియదు. దేనిపైన అయితే ఇన్వెస్టిగేషన్ నడుస్తున్నదో దానిపై లా టేక్స్ ఇట్స్ ఓన్ కోర్సు. సిబిఐ చేస్తున్న ఇన్వెస్టిగేషన్‌ను చేయనీయండి. ముఖ్యమంత్రి గారు సంతాప తీర్మానం పెట్టారు. ఆ హత్యను అందరూ కూడా ఖండించారు.

( అంతరాయం )

( తెలుగు దేశం పార్టీ సభ్యుల నుద్దేశించి )

మీరు చెప్పండి. సిబిఐ వారికి ఇన్వెస్టిగేషన్‌లో చెప్పండి . సిబిఐ ఆఫీసర్లు ఉన్నారు వారికి చెప్పండి. ఇక్కడ మాట్లాడే విధానం ఎలా ఉందంటే ఆయన చంపాడు, ఈయన చంపాడు అని ఒకరిపై ఒకరు చెప్పుకుంటున్నారు. వేలెత్తి చూపు కుంటున్నారు. సిబిఐ ఇన్వెస్టిగేషన్ జరుగుతున్నది. మనం సిబిఐ అధికారులకు ఇన్వెస్టిగేషన్ జరిపేందుకు అవకాశం ఇవ్వాలి.

మనం అందరం, ఇక్కడ ఉన్న 294 మందిమీ కూడా ఈ శాసన సభకు ఎన్నిక అయ్యాము. ఇందులో ఒకళ్లిద్దరు చచ్చిపోయి ఉండవచ్చు. ఇక ఈ టర్మ్ అయిపోయే వరకూ ఎవరూ చచ్చిపోవద్దు అని ( సభలో నవ్వులు ) ఆ . అరవింద్ రావు గారికి చెప్పాలా? ఎవరికి చెప్పాలి? ఎవరూ చచ్చి పోవద్దని అంటున్నాను. నేను ఈ విషయంలో ఐ విల్ ప్రే గాడ్ .

ఛైర్మన్ : ఈ టర్మ్ అయిపోయే దాకా నాకు ఏమీ కాకూడదని నా పేరు కూడా చెప్పండి.

శ్రీ కొమరెడ్డి రాములు : అధ్యక్షా, ఈ టర్మ్ అయిపోయేదాకా ఎవ్వరూ చచ్చిపోవద్దని. (అంతరాయం ) అదే ఎవ్వరినీ చంపవద్దని తర్వాత, ఈ ఇష్యూను ఇంతటితో, ఇక్కడనే ఆపేయాలని let us close the issue here అని, ఎంతయితే ప్రొటెస్ట్ చేయాలో అంత చేయడం జరిగింది. ఎంతయితే జరగాలో అంత జరిగి పోయింది కనుక దీనిని ఇక ఇక్కడితో క్లోజ్ చేయాలి. దీనిపై ఎంత డిస్కషన్ అయినా, ఇంకా మూడు నెలల పాటు మాట్లాడినా కానీ ఏదయితే ఇన్వెస్టిగేషన్ Agencies చెబుతాయో అదే సత్యం అవుతుంది. మీరు ఇక్కడికి తీసుకు వచ్చి ఎవరినైనా ఉరి తీయమన్నా అది తీసేది కాదు. కఠినంగా శిక్షించమన్నా, శిక్షిస్తామని హోం మంత్రి గారు చెప్పినా అది జరిగేది కాదు. దయచేసి అన్నీ లా ప్రకారం జరగాలి. కోర్టులున్నాయి, ఎవిడెన్సు ఉంది. డిస్కషన్ ఇక్కడకు క్లోజ్ చేయండి. అందరి పాయింట్స్‌నూ మీరు విన్నారు. ఇన్ని దినాల నుంచి కంటిన్యూస్‌గా ఈ విషయంలో చర్చ జరుగుతూ ఉంది. వయలెన్సు అయిందని వీరు చెప్పడం, వారు చెప్పడం , వారు చంపారు అనడం వీరు

చంపారనడం అని  కాకుండా ఈ విషయాన్ని ఇక్కడితో క్లోజ్ చేసి ఇక్కడ నుంచి సభను కంటిన్యూస్‌గా నడిపిద్దామండీ.  వేరే ఇష్యూస్ మీద  ఫోకస్ చేద్దామని చెబుతున్నాను.   అయాం నాట్ డిఫెండింగ్ ది మర్డర్ .    నేను తప్పకుండా  హత్యలను ఖండిస్తున్నాను.  ఇక్కడితో ఈ ఇష్యూలను క్లోజ్ చేద్దామని మనవి చేస్తూ, వేరే విషయాలపై పోదామని సభకు అప్పీల్ చేస్తూ  సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డిః అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వండి.

ఛైర్మన్ : కిషన్ రెడ్డి గారూ మీరు మాట్లాడతామన్నప్పుడు మీకు అనుమతి ఇవ్వాలి.  మీకు ఇష్టం వచ్చినట్లు వ్యవహరించాలంటే కొంచెం కష్టం అవుతుంది.  ఛైర్ చెప్పిన దానిని కూడా మీరు వినడం నేర్చుకోండి  దయచేసి  .  ఇందాక నేను మాట్లాడమంటే  మీరు మాట్లాడలేదు.  అప్పుడు మాట్లాడమంటే మాట్లాడక పోవటం మీది తప్పుకదా? సభలో  ఛైర్ చెప్పిన విధంగా చేయడం మీరు నేర్చుకోండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, నేను మొదటి సారిగా ఈ శాసన సభలో ఎన్నిక కావడం జరిగింది. జరిగినటువంటి మొదటి శాసన సభ సమావేశాలలోనే ఈ రాయలసీమ హత్యల విషయంలో , ఫ్యాక్షన్ రాజకీయాల విషయంలో గతంలో జరిగినటువంటి బడ్జెట్ సమావేశాల్లో రెండు సార్లు చర్చ జరిగింది. ఆ రెండు సార్లూ కూడా మీకు, గౌరవ శాసన సభ్యులు ఎవరయితే హత్య కావించబడ్డారో వారే, ఆనాడు  ఇక్కడ  తమకు విన్నవించుకున్నారు.  పరిటాల రవి గారు  వారు మీకు విన్నవించడం జరిగింది. ఏమనంటే ఆయన ,  ‘  నాకు   రక్షణ కావాలి, నన్ను చంపడానికి కొంత మంది ప్రయత్నం చేస్తున్నారు, నా ప్రాణానికి ముప్పు ఉంది. నేను  సభా సమావేశాలకు కూడా రాలేక పోతున్నానని  ’  ఇక్కడనే చెప్పడం జరిగింది. మనం  ఈ విషయంలో, మీ సమక్షంలో  ఫ్లోర్ లీడర్స్ సమావేశం ఏర్పాటు చేసి కూడా  ఏ రకంగా  వారికి రక్షణ కల్పించాలనే విషయమై   మీ సమక్షంలో చర్చించడం జరిగిందనే విషయాన్ని మరొక సారి   గుర్తు చేస్తున్నాను.  పరిస్థితి ఆ విధంగా ఉంటే , ఈ రాష్ట్రంలో జరిగింది ఏమిటంటే  ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత   ఈ రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి ఎలా ఉందంటే, ‘  కొండనాలుకకు మందు వేస్తే , ఉన్న నాలుక పోయిందట ’ .  ఆ విధంగా ఈ రోజు ఈ రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి ఉన్నది.  ఈ విషయాన్ని అందరూ అంగీకరించాలి.  ఈ రోజు శాంతి భద్రతల పరిస్థితులు  ఎందుకు క్షీణిస్తున్నాయి?  రాజకీయ హత్యలు, ఫ్యాక్షన్  రాజకీయాలు ఎందుకు పేట్రేగి పోతున్నాయి  అని  అందరూ కూడా ఒకసారి ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఈ రోజు రాయలసీమలో  కిరాణా కొట్లలో బాంబులు ఉల్లిపాయలు దొరికినట్లు   దొరుకుతున్నాయి.  ఇది ఎవరి పొరపాటూ కాదు.  మీది కూడా కాదు. ఈ యొక్క వ్యవస్థది.  వ్యవస్థలో ఉన్నటువంటి లోటును మనందరం అంగీకరించవలసిన అవసరం ఉంది.  ఈ శాసన సభలో ఉన్న వ్యక్తులకు అందరికీ ఈ  యొక్క ప్రజాస్వామ్య వ్యవస్థ మీద   నమ్మకం ఉంటే దయచేసి   అందరం  కూడా  మనస్ఫూర్తిగా ఆలోచించి, ఈ ముఠా రాజకీయాలను , కక్ష రాజకీయాలను వెలివేయవలసిన అవసరం ఎంతైనా  ఉంది. అందుకుగాను  మన అందరి శక్తులను ఏకం చేయాలి.  కానీ మనం ఆ విధంగా చేయడం లేదు.  ఎన్నికలు రాగానే మనం అందరికీ టికెట్లు ఇస్తున్నాం, గెలిచిన తర్వాత ఎవరెవరు మనకు వ్యతిరేకంగా చేశారు, ఎవరెవరు ఏ వర్గం వాళ్లు మనకు  వ్యతిరేకంగా చేసింది గుర్తుపెట్టుకుని ,  వాళ్లను ఏ రకంగా  అణచివేయాలన్న రకం మనస్తత్వంతో ఈ రోజు ఈ రాజకీయాలు  జరుగుతున్నాయి.  కాబట్టి,  ఈ రోజు దీనిని మనం అంతా  గమనించవలసిన అవసరం ఉంది.  ప్రధానంగా   రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీ అయిన తెలుగుదేశం పార్టీమీద  హత్యాకాండ కొనసాగుతున్నది , దానిని అరికట్టాలని అనేక సార్లు చర్చించడం జరిగింది.  ఈ శాసన సభలో గతంలో  రెండు మూడు రోజులు చర్చలు చేయడం జరిగింది.  అంతేకాదు , తెలుగు దేశం పార్టీ పరిటాల రవి విషయంలో గానీ,  హత్యల విషయంలోగానీ, రాయలసీమలో జరుగుతున్న  హత్యల విషయంలో , అలాగే  రాష్ట్రంలోని 14 జిల్లాలలో జరుగుతున్న హత్యాకాండ విషయంలో రాష్ట్రపతి గారికి, ఉప రాష్ట్రపతి గారికి, గౌ. ప్రధాన మంత్రి గారికి, కేంద్ర హోం మంత్రి గారికి, జాతీయ మానవ వనరుల సంస్థ ఛైర్మన్ గారికి , ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ గారికి, వాజ్‌పేయ్ గారికీ అందరికీ విన్నవించడం జరిగింది. ముఖ్య మంత్రి గారికి,  గౌరవ స్పీకరు

గారికి, మీకు కూడా విన్నవించడం జరిగిందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. చివరికి ఏమైంది అధ్యక్షా, చివరికి కోర్టుకు వెళ్లి , కోర్టు నుంచి డైరెక్షన్ తీసుకోవలసిన పరిస్థితి వచ్చింది. ఈ రోజు పట్టపగలు ఒక రాజకీయ పార్టీ కార్యాలయంలో ఈ రాజకీయ పార్టీ సమావేశాలు చర్చించుకుని అందరి మధ్య జరుగుతున్నటువంటి ఒక సమావేశంలో మధ్యాహ్నం నిజంగా ఒక హత్య జరగడం అన్నదానిని నేనయితే ఎక్కడా చూడలేదు.

మ.2.20

అధ్యక్షా, ఇంత బహిరంగంగా వందలమంది పోలీసులు మధ్య హత్య జరగడం ఇది మనకు సవాలు, ఈ వ్యవస్థకే సవాలు, మీ ప్రభుత్వానికి సవాలు, మీ అసమర్ధతకి ఒక సవాలు చెప్పి కోరుతున్నాను. ఇది ఈ ప్రభుత్వంయొక్క అసమర్ధత కాదా అని వాళ్లు అంటున్నారు. ఈ ప్రభుత్వంయొక్క అసమర్ధతకు సవాలు కాదా అని నేను అడుగుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: అధ్యక్షా, ఇదే హౌస్‌లో అప్పుడు సోదరుడు వంగవీటి మోహన్‌రంగాగారు, నాకు తెలుగుదేశంలో ఉన్నటువంటి కొంతమంది నాయకుల వల్ల, హోం మంత్రిగారివల్ల ప్రాణభయం వుంది నన్ను చంపుతారు, వెంటాడుతున్నారు, ప్రభుత్వం పోలీసులతోటని చెప్పి ప్రధాన మంత్రిగారికి, హోమ్ మంత్రిగారికి ,కోర్టుని ఇంతమందిని ఆశ్రయించినా, ఈ హౌస్‌లో ఆయన, మేము, వీధిలో బయట పోరాటం నడిపినా కూడా కావాలని గన్‌మెన్ విత్‌డ్రా చేయించి గాంధేయ పద్ధతిలో నడిబజారులో కూర్చొన్నటువంటి వాళ్లను కాపాలా పెట్టించి చంపినారు ఆ రోజున. ఎఫ్ఐఆర్‌లో పేర్లుపెడితే పేర్లు కూడా తీసివేయించి సపరేట్‌గా ఎఫ్ఐఆర్ రాయించిన వీళ్లు. ఈ రోజు తెలుగుదేశం ఆఫీసులో తెలుగుదేశం కార్యకర్తలచేత ఈ హత్య జరగబడింది. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా ఈ మొద్దుశ్రీను అనే అతను గుంటూరు జిల్లాలో 8 మంది కాంగ్రేస్ కార్యకర్తలను చంపారు.

(అంతరాయం)

నేను అడుగుతున్నాను తెలుగుదేశం పార్టీ ఆఫీసులో పరిటాల రవికి ఉండేటటువంటి ప్రయివేటు సైన్యం ఏ మాత్రం అన్‌నోన్ పర్శన్ ఆ ప్రాంతంలో కనపడ్డా కూడా వాళ్లు గుర్తు పడతారు. ఆ రోజు ఎందుకు గుర్తు పట్టలేదు. మీ ఆఫీసులో మీ కార్యకర్త అని చెబుతున్నటువంటి ఆయన గుంటూరు జిల్లాలో 8 మంది కాంగ్రేస్ కార్యకర్తలను చంపారు. ఎట్లా చెబుతారు వీళ్లు .

శ్రీ జి.కిషన్‌రెడ్డి:అధ్యక్షా, నేను ముందే చెప్పాను. ఈ యొక్క రాజకీయాల నుంచి ఫ్యాక్షనిస్టులు, ముఠా నాయకులను వెలివేస్తారా?నేను ఈ రోజు అసెంబ్లీలో కోరుతున్నాను. ఈ శాసన సభలో శాసన సభ్యుల మీద ఎవరెవరి మీద ఎన్ని కేసులు, ఏ రకమైన నేరస్థులు ఉన్నారో ప్రజలకు తెలియవలసిన అవసరం వున్నది. దీనికి సిద్ధంగా ఉన్నారా అని నేను అడుగుతున్నాను. ఆ రోజు పట్టపగలు బహిరంగ ప్రదేశంలో ఒక ప్రజాప్రతినిధి మీద దాడి జరిగితే ఈ యొక్క శాసన సభలో మనం అందరం ముక్తకంఠంతో ఖండించవలసిన అవసరం వున్నది. వాళ్లు ఏ రాజకీయ పార్టీ అయినా సంబంధం లేదు. పరిటాల రవిగారు రక్షణ కల్పించమని కోరారు. ఆయనకు రక్షణ కల్పించవలసిన పోలీసులు పరిటాలరవిగారిని అడుగు అడుగునా వేటాడారు. తప్పుడు కేసులు పెట్టారు, ఇంటిలో సోదాచేశారు. అడుగుతీసి అడుగువేయాలంటే అడ్డుకున్నటువంటి విషయాలు పత్రికల్లో మీరు అందరు చూశారు. హత్య జరిగిన ప్రదేశంలో అనేకమంది సాయుధులైన పోలీసులు ఉన్నారు. ఇంతమంది పోలీసుల మధ్య హత్య జరగడం చాలా విచారకరమైన విషయం . శాంతి భద్రతలు పరిస్థితి దిగజారితే పెట్టుబడులు ఈ రాష్ట్రంలో ఏ రకంగా వస్తాయి. మన రాష్ట్రం ఇప్పుడిప్పుడే అభివృద్ధి జరుగుతావున్నది. మన రాష్ట్రం ఇంకా అభివృద్ధి జరగాల్సిన అవసరం వున్నది. ఈరకమైన ఫ్యాక్షన్ రాజకీయాలు పోవలసిన అవసరం వున్నది. ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికి ఈ రాష్ట్రంలో అభివృద్ధి జరగాలని చెప్పి కోరుతున్నాను. ఇప్పుడిప్పుడే మనకి మంచి పేరు వస్తుంది. ఇతర దేశాలలో ఆంధ్రప్రదేశ్ గురించి మంచి పేరు ఉన్నది. కాని ఈ రకంగా జరిగితే ఏ పారిశ్రామికవేత్త ముందుకు వస్తాడా అని ప్రశ్నిస్తున్నాను. ఈ రోజు ప్రజాస్వామ్య వ్యవస్థకి ఇది చాలా

ప్రధానంగా గొడ్డలి పెట్టులాంటిది. ఈ రోజు రైట్ టు లీవ్ అనే ప్రాథమిక హక్కు వున్నది రాయలసీమలోనే కాదు అన్ని ప్రాంతాలలో కల్పించవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉన్నది. ప్రాథమికంగా ప్రజలలో, ఎవరైనా సరే రైట్ టు లీవు ఇక్కడ బ్రతకడానికి వీలులేని పరిస్థితి వున్నది. ఈ సిద్దాంతం ఈ గ్రూపుకు సంబంధించిన వాడవు నిన్ను చంపివేస్తాను అంటే ఈ రాష్ట్రంలో రక్షణ లేకుండా పోతున్నది ఆలోచన చేయవలసిన అవసరం వున్నదని చెప్పి కోరుతున్నాను. ఈ రోజు రాజకీయలు, మాఫీయాలను, ఫ్యాక్షనిస్టులను పెట్టి పోషిస్తున్నారు. ఎవరు కూడా జన్మతా ఫ్యాక్షన్ కార్యకర్త కాదు, జన్మతా ఎవరు కూడా మాఫియాలతో సంబంధం లేదు. ఈ రోజు రాజకీయ పార్టీలు మాఫియాలను పెంచిపోషిస్తున్నాయి గత అనేక సంవత్సరాలుగా రాయలసీమ చరిత్ర చూడండి. ఈ రోజు రాయలసీమలో ఎంతమంది తల్లిదండ్రులను కోల్పోయిన పసిపిల్లలు అనాథలుగా బ్రతుకుతున్నారో ఎప్పుడైనా ఆలోచన చేశామా? భర్తలను కోల్పోయిన ఆడపడ్చులు అనాథలుగా బ్రతుకుతున్నారు ఎవరినైనా మనం చూశామా? జన్మ ఇచ్చిన బిడ్డలను కోల్పోయిన వృధ్ధాప్యంలో ఉన్నటువంటి తల్లిదండ్రులను చూసే పరిస్థితి లేదు. నేను చిన్నప్పటి నుంచి చూస్తున్నాను రాయలసీమలో హత్యలు మామూలు అయిపోయాయి నేను ఏమి చేయలేను అనే విధంగా ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఇది చాలా విచారకరం . ఈ ఫ్యాక్షన్ కక్షలు కారణంగా ఎన్ని వందల ప్రాణాలు అన్యాయంగా బలితీసుకున్నారు. మనందరం కూడా అన్ని రాజకీయ పార్టీలు కూడా ఆలోచన చేయవలసిన అవసరం వున్నది. అనేక మంది నుదట కుంకుమ కోల్పోయి విధవులుగా ఎంతో దుర్భరమైన జీవనం కొనసాగిస్తున్నారు. అందుకే భారతీయ జనతా పార్టీ రాయలసీమలో శాంతి యాత్ర చేశాము. రాయలసీమలో రాజకీయాలకు అతీతంగా ఫ్యాక్షన్ రాజకీయాలను అణిచివేయాల్సిన అవసరం వుందని చెప్పడం జరిగింది. రాయలసీమను ఒక నాడు రత్నాల సీమ అనుకున్నాము. ఈ రోజు రాయలసీమ రక్తపుసీమగా మారిపోతుంది. ఈ రాయలసీమ రక్తపుసీమగా మారిపోకుండా మనం అడ్డుకట్ట వేయవలసిన అవసరం వుందని చెప్పి ఈ సందర్భంగా అందరిని కోరుతున్నాను. ఈ యొక్క ఫ్యాక్షన్ రాజకీయాలు ఒక క్యాన్సర్ వ్యాధిలాగా పెరుగుతున్నాయి దీనిని అరకట్టవలసిన అవసరం వున్నది. ఇది రాయలసీమకే పరిమితం కాలేదు. హైద్రాబాదులో ల్యాండ్ సెటిల్‌మెంటు చేస్తే రాయలసీమ ముఠా వచ్చిందని చెబుతారు. హైద్రాబాదులో మాఫియా గ్యాంగి తిరిగితే రాయలసీమ నుంచి ముఠా వచ్చిందని చెబుతారు. రాయలసీమ ఫ్యాక్షన్ను హైద్రాబాదు వచ్చి శాసన సభ్యులను వేటాడివేటాడే చంపే పరిస్థితి వస్తా వుంటే దీనిని మనందరం కూడా ఆలోచన చేయవలసిన అవసరం వున్నదని కోరుతున్నాను. ఈ రోజు పోలీసు అధికారిపై ఆరోపణలు వచ్చాయి. ఇదే సభలో పరిటాల రవి హత్య కాక ముందు ఈ వ్యక్తి ఇక్కడ ఉండకూడదు ఇతని మీద మాకు అనుమానాలు ఉన్నాయి చెప్పి ప్రధాన ప్రతిపక్షం కోరింది. చాలా అన్యాయం ఈ చర్చ జరుగుతున్నప్పుడు మాకు ఏం మాట్లాడలో అర్థం కావడం లేదు. ప్రధాన ప్రతిపక్ష పార్టీ కోరింది, ఆ వ్యక్తి మాకు రాయలసీమ ఐ.జి.గా వచ్చేటట్టు ఉన్నది. కాబట్టి దయచేసి అతని మీద ఏ రకమైన ఆరోపణలు ఉన్నాయి అనేది నేను చెప్పదల్చుకోలేదు. కాని ఒక ప్రధానప్రతిపక్ష పార్టీ కొన్ని రకాలుగా ఏమైనా అనుమానాలు వ్యక్తం చేసినప్పుడు ఈ యొక్క ప్రజాస్వామ్య వ్యవస్థలో వాటిని గుర్తించవలసిన బాధ్యత ఏ ప్రభుత్వం అయినా సరే వ్యక్తులకైనా ఉంటుంది. అది ఆలోచన చేయవలసిన అవసరం వున్నది. ఆ రోజు మీరు మొండిగా వేశారు. ఆ రోజు ఆరోపణలు అనుమానాలు ఈ రోజు మారాయి.

మ.2.30

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి: మీరు ఏ ఐ.జి.గురించి మాట్లాడుతున్నారో ఆ ఐ.జి.గురించి పరిటాల రవిగారు టి.వి.-9 ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆయన చాలా మంచి ఆఫీసర్, ఆయన వస్తే రాయలసీమలో ఫ్యాక్షన్ తగ్గుతుందని స్టేట్‌మెంట్ ఇవ్వటం జరిగింది. టి.వి.-9 నుండి సమాచారం తెప్పించుకోండి.

శ్రీ జి. కిషన్‌రెడ్డి : అధ్యక్షా, దయచేసి ఆఫీసర్స్ ఎవరైతే ఉన్నారో వారిగురించి అసెంబ్లీలో ఎక్కువ చర్చకాకుండా ఉంటే బాగుంటుంది. కాని దురదృష్టవశాత్తు ఆనాడు ప్రధాన ప్రతిపక్షపార్టీ మాకు అనుమానం ఉన్నది, ఈ వ్యక్తి వచ్చేట్లయితే అక్కడ న్యాయం జరగదని చెప్పటం జరిగింది. ప్రధాన ప్రతిపక్షం చెప్పినప్పుడు పాజిటివ్‌గా ఆలోచనచేయాల్సి ఉన్నప్పటికీ చేయలేకపోయారు. పరిటాల రవిగారి హత్యకు గంటముందు వారు మాతో మాట్లాడారు. జిల్లాపరిషత్ ఎలక్షన్స్‌గురించి

మాట్లాడారు. మాట్లాడిన గంట తరువాత వారు చనిపోయారు. జీవితం చివరివరకు రాజకీయ కార్యక్రమాలకొరకు పనిచేసిన ఒక కార్యకర్త వారు. ఒక శాసనసభ్యుడు, మన మధ్య ఉన్న ఒక శాసనసభ్యుడు అవకాశం ఉన్న ప్రతి స్థానానికి వెళ్లి తనకు రక్షణ కావాలని కోరినప్పటికీ రక్షణ కల్పించలేకపోవటం చాలా విచారకరం. ఈ విషయంలో మనందరం పునరాలోచనచేయాలి. రక్షణ కల్పించనటువంటి సంబంధిత వ్యక్తులు ఎవరైతే ఉన్నారో వారిమీద కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఆ విషయం ఆలోచనచేయాలి. రాజకీయపరమైన ఆరోపణలమీద సమగ్రమైన, ఉన్నతస్థాయి దర్యాప్తు జరపాలని భారతీయ జనతాపార్టీ తరపున డిమాండ్‌చేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, 2.30 అయినది. ఇంకా ప్రతిపక్ష నాయకులు మాట్లాడాలి. ఇంకా జనార్దనరెడ్డిగారు మాట్లాడాలని అంటున్నారు. ఇటువైపునుండి కూడా మాట్లాడటానికి ఆసక్తి చూపిస్తున్నారు. ఇందాక మీరు సజెస్ట్ చేసినట్లు డిస్కషన్ రేపు కంటిన్యూ చేద్దాము. రేపు ఉదయం క్వశ్చన్ అవర్ అయిన తరువాత ఈ డిస్కషన్‌ను టేకప్ చేద్దాము. ముఖ్యమంత్రిగారు కూడా ఉంటారు. సమగ్రంగా ఎవరెవరు మాట్లాడదలచుకున్నారో వారు మాట్లాడతారు.

CHAIRMAN: The House is adjourned to meet again at 8.30am tomorrow i.e., on Thursday, 24th February, 2005.

(Then the House is adjourned at 2.33 afternoon to meet again at 8.30am tomorrow i.e., on Thursday, 24th February, 2005)